Pubilshed from Eluru
PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 116 Issue No : 116 | ఆదివారం Sunday | మార్చి 29, 2026 29 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ప్రపంచంలోని ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది

**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**

**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచంలోని ప్రతి దేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రతి దేశం తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందని అన్నారు.

ఈ యుద్ధం కారణంగా ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడిందని అన్నారు. ప్రపంచమంతా ఎదుర్కొంటున్న ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్ని స్తోందని అన్నారు.


- మిగతా 2లో..

- ఓటర్లు వద్దూ అనుకోలేదు
- ముఖ్యమంత్రి కోసం మౌనం వహించారు
- ఐదు సంవత్సరాలు గడిచాయి
- అక్కడి ప్రజలు ఆయనే కావాలని పిలుపునిచ్చారు
- అందుకే పోటీకి సిద్ధమయ్యారు
- ప్రజానాడి పసిగట్టారు... పార్టీ విజయం పై పట్టు సాధిస్తున్నారు..
- పక్కా వ్యూహ రచనతో ప్రణాళికలు తయారు చేస్తున్నారు
- ప్రజా తీర్పు కోసం ప్రత్యేకంగా ఆలోచన చేస్తున్నారు
- ఎన్డీఏ కూటమిలో విజయం తనదే కావాలని అనుకుంటూనే
- పార్టీ పెద్దల అండ ఉంది ప్రజల ఆశీస్సుల కోసం పాటు పడుతూ
- ప్రజాక్షేత్రంలో ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇస్తూ...
- అల్లడిస్తున్నారు మల్లాడి..

# ఆయన ఓటమి చెందలేదు..

(రామమోహన్ రెడ్డి)

గతం ఎంతో మంచిది అయిన వర్తమానం ఎంతో ముఖ్యమైన భవిష్యత్తు ఎంతో కీలకమైనదని తెలిసినా ఇచ్చిన మాట,అధినేత ఆశ,అభిలాష మేరకు ఆ విజయం తనదేనని తెలిసినా ఐదు పర్యాయాలు అసెంబ్లీ లో అధ్యక్ష్యా అంటూ అనేక మంత్రి పదవులు అనుభవం ఉన్నా ఆ అధినేత ఆసీటు నాకివ్వాలని ఆనాడు అంటే అట్లే అయ్యా గారు అంటూ అప్పగించారు ఆపై ఆ అధినేత ఓటమి చెందిన ఆ తరువాత జరిగిన పార్లమెంట్ అభ్యర్థి ఎన్నికల్లో ఆ ప్రాంతం నుంచి అనుకున్న మెజార్టీ అందించడానికి అన్ని శక్తి యుక్తులను ఉపయోగించి అటు ప్రజలకు ఇటు పార్టీ కి విధేయులు గా ఉండటం అనేది ఈ నాటి నేతలకు అంత సులువైనది కాదనేది యాదార్థం. కానీ అందుకు ఆదర్శంగా నిలిచి ఆయన్ను నమ్ముకున్న ప్రజానీకానికి అండ దండ గా ఉండి ఇప్పుడు అదే ప్రజల కోసం మళ్లీ తన అదృష్టాన్ని ఆరవ సారి పరీక్షునేందుకు సిద్ధమయ్యాడు అతనే... అతనే యానాం ప్రజల ఆశాజ్యోతి మల్లాడి కృష్ణారావు.



రాజకీయాలనేవి గతంతో పోలిస్తే చాలా భిన్నమైనవని చెప్పాలి.నిత్యం ప్రజాసేవలో ఉన్నా పరాజయం పాలవ్వడం సర్వ సాధారణం.కానీ అలనాటి రాజకీయ నేపథ్యం ఉన్న నేతల్లో ఒకరైన మల్లాడి యానాం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.తన సామాజిక వర్గం తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని సామాజిక వర్గంలో కూడా అభిమానం ఏమాత్రం తగ్గకుండా తన రాజకీయ భవితవ్యం పై చక్కటి ప్రణాళికలు రచించుకున్నారన్నది అతిశయోక్తి కాదని చెప్పాలి.

2 లో

# ఆంధ్రుల ఆత్మ అమరావతే..

**జగన్‌ది ఊసరవెల్లి రాజకీయం**

- రాష్ట్ర కోసం భూములిచ్చిన రైతులకు పాదాభివందనం
- దేశం గర్వించేలా భవిష్యత్ నగరంగా రాజధాని నిర్మాణం
- అమరావతికి చట్టబద్దత కోరుతూ శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన శాసన సభ



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

అమరావతే ఆంధ్రప్రదేశ్ ఆత్మ అని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అమరావతి అజేయం.. అద్భుతం.. అజరామరం అని, అమరా వతితోనే తెలుగు వైభవమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శాశ్వత రాజధానిగా అమరావతికి చట్ట భద్దత కల్పిం చాలని కేంద్రాన్ని కోరుతూ శాసన సభలో ముఖ్య మంత్రి చంద్రబాబు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి మద్దతు పలికిన శాసన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియచేశారు. రాజధానిని ఎవరూ టచ్ చేయలేరని, ఇంచ్ కూడా కదిలించలేరని అన్నారు.

2 పేజీలో..



## వెనిజులా, ఇరాన్ తర్వాత క్యూబానే

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్**

న్యూయార్క్ :

వెనిజులా, ఇరాన్ తర్వాత క్యూబాపైనే అమెరికా సైన్యం దాడులు జరపను న్నట్లు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. మయామిలో జరిగిన ఒక పెట్టుబడి సదస్సులో ట్రంప్ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. వెనిజులా, ఇరాన్‌పై అమెరికా సైన్యాలు విజయం సాధించాయని ట్రంప్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికా సైన్యపు విజయాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. ఈ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం ఇటీవలి వారాల్లో క్యూబా నాయకత్వం లోని కొన్ని వర్గాలతో చర్చలు ప్రారంభించాం..

- మిగతా 2లో..

# రాజధానిగా అమరావతి సాధన తెలుగు జాతి ఆత్మగౌరవం

**త్యాగాల నుంచి విజయం వరకు...అమరావతి కోసం పోరాటానికి ఫలితం**

- అమరావతి మీద నమ్మకం గెలిచింది...అపోహలు కూలిపోయాయి
- తెలుగు జాతి గర్వం నిలబెట్టిన సీఎం చంద్రబాబు
- ఏపీ అసెంబ్లీలో అమరావతి చట్టబద్దత తీర్మానంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : అమరావతిని రాజధానిగా స్థాపించడం తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఏపీ అసెంబ్లీలో అమరావతి చట్టబద్ద తీర్మానం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నో మార్పులు జరిగినప్పటికీ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా స్థిరమైన రాజధాని నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. విభజన అనంతరం ఏర్పడిన సవాళ్లను ఎదుర్కొంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాల్లో అమరావతి కీలకమని, ఇది అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పించే కేంద్రంగా మారుతుందని తెలిపారు.


2 లో

గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళాన్ని తట్టుకుని, ప్రజల ఆకాంక్షలను నిలబెట్టే దిశగా ముందుకు సాగుతున్నామని, అమరావతి ద్వారా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు లాంటి నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాయకత్వం వహించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టంగా మంత్రి అభివర్ణించారు.

# చదలవాడ ఉమేష్ చంద్ర...

**మృతి అందరిదీ స్మృతి కొందరిదే**

- తెనాలిలో నేడు 60వ జయంతి కార్యక్రమం
- వెబ్ సైట్, యాప్, పుస్తకావిష్కరణలు
- నక్సలైట్ల చేతిలో వీరమరణం పొందిన ఐపీఎస్ అధికారి



**తెనాలి, ప్రజా భూమి ప్రతినిధి :** మాజీ ఐపీఎస్ అధికారి చదలవాడ ఉమేష్ చంద్ర 60వ జయంతి కార్యక్రమం ఆదివారం తెనాలిలో నిర్వహించ నున్నారు. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, అభిమానులు పాల్గొననున్నారు. కార్యక్రమంలో భాగంగా ఉమేష్ చంద్ర గురించి ప్రముఖులు రాసిన వ్యాసాల సంపుటితో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించ నున్నారు. ఆయన జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన వెబ్ సైట్, యువత, విద్యార్థులకు ఉపకరించేలా ఉమేష్

వివరాలు 2 లో

# కాలుష్య కోరల్లో కొత్త కండ్రిగ..



**పుష్పిత్ కర్మాగారంలి నిర్లక్ష్యం పై గ్రామస్తుల ఆగ్రహం**

- మేము గాలి పీలుస్తున్నామా... లేక లివిషాన్ని పీలుస్తున్నామా ?
- ఇంటి తలుపులు మూసుకున్నా కాలుష్యం లిమాత్రం ఆగడం లేదు
- మాలిపిల్లల భవిష్యత్తు కర్మాగారంలిపొగలో కలిసిపోతోంది
- అధికారులు చూస్తున్నారూ... కానీ స్పందించడంలిలేదు
- లాభాల కోసం ప్రజల ప్రాణాలు పణంగా పెడుతున్నారా ?
- ప్రజల ఆరోగ్యం ముఖ్యం... కర్మాగారం లాభాలు కాదు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు :

ఏర్పేడు మండలం మేర్లపాక పంచాయతీ పరిధిలోని కొత్త కండ్రిగ గ్రామం ప్రస్తుతం కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గ్రామానికి ఆనుకుని ఉన్న పుష్పిత్ కర్మాగారం నుంచి నిరంతరం వెలువడుతున్న దుమ్ము, నల్ల పొగ గ్రామాన్ని పూర్తిగా కమ్మేస్తోంది."మేము గాలి పీలుస్తున్నామా... లేక విషాన్ని పీలుస్తున్నామా?" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న ఈ కాలుష్యం నేరుగా గ్రామంలోని ఇళ్లలోకి చేరుతూ, ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఇళ్లపై, తాగునీటిపై దుమ్ము పేరుకుపోయి జీవన ప్రమాణాలు పడిపోయాయి. "ఇంటి తలుపులు మూసుకున్నా... కాలుష్యం మాత్రం ఆగడం లేదు" అని మహిళలు వాపోతున్నారు.

2 పేజీలో..



# 164 స్థానాల్లో డీఎంకే పోటీ

చెన్నై : త్వరలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం డీఎంకె తొలి జాబితా విడుదల చేసింది. మొత్తం 234 స్థానాలకు గాను 164 స్థానాల్లో డీఎంకె పోటీ చేయనున్నది. మిగతా 70 స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించింది. ఈ మేరకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ ప్రకటించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో 164 స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌కు 28 సీట్లు, డీఎండీకేకు 10, వీసీకేకు 8 స్థానాలు, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెరో 5 సీట్లు, ఎండీఎంకేకు 4, మిగతా సీట్లను చిన్న పార్టీలకు కేటాయించినట్లు ఆయన వివరించారు.

# సంపాదకీయం

## ట్రంప్‌ను నిలువరించేదెవరు?

పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలు ఆరేలా లేవు. పరస్పర దాడులతో మరింత ఉద్రిక్తంగా మారుతోంది. దీంతో ప్రపంచ దేశాలు ఏమీ చేయలేని దుస్థితిలో ఉండిపోయాయి. అమెరికాను నిలువరించే పరిస్థితి ఏ దేశానికి లేకుండా పోయింది. సుంకాలు విధించినా చైనా, భారత్ లాంటి దేశాలు సైతం కిమ్మనకుండా మిన్నకుండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు చమురు సంక్షోభం నేపథ్యంలోనూ అమెరికాను కట్టడిచేయగల శక్తి ఎవరికీ లేకుండా పోయింది. ట్రంప్ కూడా ఆయుధ బలంతో రెచ్చిపోతున్నాడు. ఇది ప్రపంచ వినాశనానికి కంకణం కట్టుకున్నట్‌ఉగా ఉంది. ఇంతటితోనే ఇది ఆగుతుందనుకోవడానికి లేదు. ఇక భూతలదాడులు జరిగితే నష్టం మరింత తీవ్రంగా ఉంటుంది. ఇరాన్‌లో భూతల దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వస్తున్న వార్తలు ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఈ దాడులను అడ్డుకొనేందుకు ఇరాన్ కూడా సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అందులోభాగంగా 10 లక్షల మందికి పైగా సైన్యాన్ని సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సైనికాధికారులను ఉటంకిస్తూ ఆ దేశ మీడియా ఈ విషయాన్ని ఇప్పటికే వెల్లడించింది. ఓ వైపు చర్చలు కొనసాగుతున్నాయంటూనే.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియాలో తన సైనిక ఉనికిని విస్తరిస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో తీవ్ర సంక్షోభం నెలకొన్నా పట్టించు కోవడం లేదు. ఆర్థికంగా దెబ్బతింటున్న పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే బసిజ్ ఫోర్స్, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తో సహా అనేక విభాగాలు తక్షణమే కదనరంగంలోకి వచ్చేవిధంగా దళాలను బలోపేతం చేస్తున్నట్లు ఇరాన్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. ఇరాన్ నేలపై అమెరికా సైన్యం అడుగుపెడితే.. వారికి నరకం చూపించేందుకు తమ యోధులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించాయి. స్వచ్ఛందంగా సైన్యంలో చేరతామని బసిజ్ ఫోర్స్, ఐఆర్‌జీసీలకు యువకుల నుంచి పెద్దఎత్తున అభ్యర్థన లు వస్తున్నట్లు వెల్లడించాయి. ఇదిలాఉండగా.. ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యుద్ధంలో పాల్గొనేందుకు అర్హత వయసును కూడా ఇరాన్ తగ్గించినట్లు తెలుస్తోంది. 12 ఏళ్ల పిల్లలను సైతం యుద్ధంలో పాల్గొనేందుకు అనుమతివ్వాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీనికి 'ఫర్ ఇరాన్' అని పేరు పెట్టినట్లు వెల్లడించాయి. పెట్రోలింగ్, చెక్ పాయింట్ల దగ్గర వీరిని ఉంచనున్నారు. ఇదిలాఉండగా.. ఇరాన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ సైనిక కొరతను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అవసరమైన దానికంటే 12వేల మంది తగ్గినట్లు సైనికాధికారులు ప్రభుత్వానికి వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ కొరత కారణంగా ఐడీఎఫ్ కూలిపోయే ప్రమాదం ఉందని.. ఆ సంస్థ చీఫ్ ఆఫ్ స్టాఫ్, లెఫ్టినెంట్ జనరల్ ఐయాల్ జమీర్ ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సహా ఇతర ఉన్నతాధికారులకు కూడా ఆయన లేఖ రాశారు. ఇకపోతే హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ సాగిస్తున్న దిగ్బంధనంతో నౌకాయానం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభానికి ఇది కారణమైంది. ఇప్పుడు మరో జలసంధికి ముప్పు ముంచుకొచ్చింది. తమ ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బాబ్ అల్ మాండెబ్ జలసంధిని అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించడమే ఇందుకు కారణం. ఆ నౌకామార్గమూ మూసుకుపోతే ప్రపంచానికి మరిన్ని కష్టాలు తప్పవంటున్నారు. అరేబియా ద్వీపకల్పానికి పశ్చిమాన మరో జలమార్గమే బాబ్ అల్ మాండెబ్ జలసంధి. అరబిక్ భాషలో బాబ్ అల్ మాండెబ్ అంటే 'కన్నీటి ద్వారం' లేదా 'విషాద ద్వారం' అని అర్థం. అక్కడ ప్రతికూల పరిస్థితుల కారణంగా అనేక నౌకలు ప్రమాదానికి లోనయ్యాయి. అందువల్లే ఈ మార్గానికి ఆ పేరు వచ్చింది. 1869లో సూయజ్ కాలువను తెరిచాక మాండెబ్ జలసంధికి ప్రాముఖ్యత పెరిగింది. ఇది మధ్యధరా సముద్రం, హిందుమహాసముద్రానికి మధ్య కీలక లంకెగా మారింది. మాండెబ్ జలసంధికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఇది యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయెజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక నడవాగా మారింది. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌కు మధ్య ద్వారంలా వ్యవహరిస్తోంది. దీని వెడల్పు 30 మీటర్లు మాత్రమే.ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకల మధ్య మాండెబ్ జలసంధి ఒక గేట్‌వేలా పనిచేస్తోంది. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెళ్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యం లో 10-12 శాతం దీని గుండానే పయనిస్తోంది. ప్రధానమైన మార్కెట్ల మధ్య ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ), తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు మాండెబ్ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు అంచనా. తన అజమాయిషీ లో పనిచేసే హూతీలను ఇప్పటికే మాండెబ్ మార్గంలో ఇరాన్ మోహరించింది. యెమెన్‌లోని ఈ ముఠా.. ఎర్ర సముద్ర తీరంలోని కొన్ని భాగాలను నియంత్రిస్తోంది. సముద్రంలోని లక్ష్యాలపై దాడి చేసే సామర్థ్యం ఈ ముఠాకు ఉంది. 2023 అక్టోబరు 7న గాజా యుద్ధం చెలరేగాక.. పాలస్తీనావాసులకు సంఘీభావంగా హూతీలు రంగంలోకి దిగారు. ఇరాన్, చైనాలు అందించిన డ్రోన్లు, నౌకా విధ్వంసక క్షిపణులు, విస్ఫోటక బోట్లతో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయి. దీంతో ప్రధాన నౌకాయాన కంపెనీలు వేరే మార్గంలో పయనించాల్సి వచ్చింది. 2 నెలల కాలంలో 134 నౌకలపై దాడి చేశారు. ఫలితంగా ఎర్ర సముద్ర వర్తక నడవాలో అంతర్జాతీయ వాణిజ్యం 60 శాతానికిపైగా తగ్గింది. ఇందులో చాలావరకూ పశ్చిమ దేశాలతో ముడిపడినవే. నాలుగు నౌకలు మునిగిపోయాయి. మాండెబ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధిస్తే సరకు రవాణా నౌకలు ఆఫ్రికాలోని దక్షిణ భాగం నుంచి పయనించాల్సి వస్తుంది. దీనివల్ల ప్రయాణ సమయంతోపాటు ఖర్చులూ పెరుగుతాయి. ఇది అంతిమంగా చమురు ధరల పెరుగుదలకు, ఇంధన మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీయవచ్చు. అయితే ఈ జలసంధి దిగ్బంధనానికి ప్రయత్నిస్తే అమెరికా గట్టిగా ప్రతిఘటించవచ్చు. మాండెబ్ జలసంధిలో జిబౌటి వైపున అగ్రరాజ్యానికి భారీ సైనిక స్థావరం ఉంది.

### రాజధానిగా అమరావతి సాధన తెలుగు

## జాతి ఆత్మగౌరవం

**ఏపీ చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచే రోజు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానం ఒక కీలక మలుపు అని, ఇది తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే నిర్ణయం అని మంత్రి పేర్కొన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నుంచి ప్రారంభమైన ప్రయాణంలో కర్నూలు, అనంతరం హైదరాబాద్ రాజధానులుగా మారిన చరిత్రను ఆయన గుర్తుచేశారు. 2014లో జరిగిన విభజనతో రాష్ట్రం తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నప్పటికీ, సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్రానికి ఆశాకిరణంగా మారిందని అన్నారు. ప్రజలు వివేకంతో తీసుకున్న నిర్ణయంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే అవకాశం కలిగిందని, రాజధాని ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని జిల్లాలకు వనరుగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నారని వివరించారు.

**హైదరాబాద్ వదిలి వచ్చిన సాహసం...ప్రజల కోసం తీసుకున్న నిర్ణయం**

హైదరాబాద్‌ను వదిలి స్వంత రాష్ట్రంలోనే పరిపాలన కొనసాగించడం ఒక ధైర్య నిర్ణయమని, అది భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేయడానికేనని పేర్కొన్నారు. ఈ క్రమంలో 2014 లో పవన్ కళ్యాణ్ మద్దతును ప్రస్తావిస్తూ, రాష్ట్ర అభ్యున్నతికి కలిసికట్టుగా పని చేసిన విషయాన్ని చెప్పారు. అయితే 2019 తర్వాత ఏర్పడిన పరిస్థితుల్లో ప్రజల ఆశయాలు దెబ్బతిన్నాయని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని గందరగోళానికి గురిచేశాయని విమర్శించారు. వైఎస్ జగన్ ప్రాంతాలు, కులాలు , మతాల మధ్య చిచ్చు పెట్టటం, శాసనసభకు రాకుండా, బయట బ్రోకర్లతో మాట్లాడిస్తాడు, ప్రజలు కూడా వైసీపీ లాంటి రాజకీయ పార్టీ అవసరమా అనేది ఆలోచించాలని అన్నారు. రాజధాని అంశాన్ని వివాదాస్పదంగా మార్చడం, ప్రజల మధ్య విభేదాలు పెంచడం వంటి చర్యలు రాష్ట్ర పురోగతిని దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఆటంకాలను ఎదుర్కొంటూ అమరావతిపై నమ్మకాన్ని నిలబెట్టిన నాయకత్వం ఇప్పుడు చట్టబద్ధత తీసుకువచ్చిందని, ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటే చారిత్రాత్మక అడుగు అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

ఏపీకి ఒక్కటే రాజధాని అని, అది అమరావతి మాత్రమేని పునరుద్ఘాటించారు.

**అవే కుట్రలు..కుతంత్రాలు :** రాజధానిపై వైసీపీ బుద్ధి ఇంకా మారలేదని, గతంలో చేసిన కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతూనే ఉందని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. దీనిపై సీఎం మాట్లాడుతూ...'రాజ్యాంగంలో రాజధాని అనే పేరే లేదంటారు. వీళ్లకు ఏమైనా ప్రత్యేకమైన రాజ్యాంగం ఉందా? రాజారెడ్డి రాజ్యాంగాన్ని వీళ్లు అనుసరిస్తారు. దేశం అనుసరించేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే. విభజన అనంతరం రాష్ట్రానికి రాజధాని విజయవాడ–గుంటూరు మధ్య ఏర్పాటు చేయాలని 46 శాతం మంది కోరుకున్నట్టు శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పింది. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ వివిధ జాతీయ స్థాయి సంస్థలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేశాం. ప్రతిపక్షంలో ఉన్న వ్యక్తి బేషరతుగా రాజధానిగా అమరావతికి మద్దతు ఇస్తున్నామని గతంలో చెప్పాడు. కానీ ఇప్పుడు రోజుకో మాటతో ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నాడు. టెక్నాలజీ అందుబాటులో ఉన్న రోజుల్లోనూ రాజకీయ విన్యాసాలు చేస్తున్నాడు. వంద ఎకరాలు తీసుకుని భవనాలు కట్టేసి రాజధాని అని చెప్పేయవచ్చు. కానీ రాష్ట్రానికి ఆర్థిక వనరులు సమకూరేలా ఓ ప్రాంతం ఉండాలని ఆలోచించాను. ఈ ప్రాంతంలోని రైతులను సంప్రదించడంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలను రైతులు త్యాగం చేశారు. రాష్ట్రం కోసం రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. రాజధాని పట్ల కుట్రలు చేసిన కొందరు వ్యక్తులు తోటలకు నిప్పు పెట్టారు. రుణాలను అడ్డుకునేందుకు ప్రపంచ బ్యాంకుకు ఈ మెయిళ్లు పంపించారు. కానీ పవిత్రమైన మట్టి, నీరుతో ఈ ప్రాంతాన్ని పునీతం చేశాం. అందుకే ఇది శాశ్వతంగా నిలుస్తుంది. అమరావతి నిర్మాణ బాధ్యతను పార్లమెంటు తీసుకుంటుందని ప్రధాని కూడా భరోసా ఇచ్చారు. రైతులు ఇచ్చింది కేవలం భూములు మాత్రమే కాదు రాష్ట్రానికి భవిష్యత్తు ఇచ్చారు. సెల్ఫ్ సస్టైయినబుల్ ప్రాజెక్టుగా అమరావతి నిర్మితం అవుతుందని చెప్పాం.. అదే జరిగి తీరుతుంది' అని సీఎం

## ఆంధ్రుల ఆత్మ అమరావతే...

చంద్రబాబు స్పష్టం చేశారు.

**బ్లూ, గ్రీన్ నగరంగా నిర్మితం :** 'రాజధాని ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధాని వచ్చిన సమయంలో ఓమారు, ఆ తర్వాత మరోమారు, రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదాలు జరిగాయి. ఇలాంటి ఘటనలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరిస్తున్నాను. హైదరాబాద్, అమరావతి రెండు నగరాలు అభివృద్ధికి చిరునామాలుగా మారాలి. భవిష్యత్ నగరంగా అమరావతి బ్లూ, గ్రీన్ సిటీగా నిర్మితం అవుతుంది. దేశం గర్వించేలా అమరావతిని నిర్మించి తీరుతాం. రాజధాని ఒకటే..కానీ అభివృద్ధి మాత్రం అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తాం. మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లు విస్తృతంగా అభివృద్ధి అవుతాయి' అని సీఎం అన్నారు.

**రాజధానులు కోల్పోతూ వచ్చాం**

'కృష్ణా– గోదావరి నదుల మధ్య ప్రాంతాన్ని అమరావతిని రాజధానిగా చేసుకుని శాతవాహన రాజులు పరిపాలించారు. బ్రిటిష్ మ్యూజియంలోనూ అమరావతి గ్యాలరీ ఆనాటి చరిత్రను స్పష్టంగా చెప్తోంది. అంతటి ప్రాచీన, ఘన చరిత్ర మన తెలుగు జాతిది. సంస్కృతీ సంప్రదాయాలతో విలసిల్లిన తెలుగునేల ఇది. బ్రిటిష్ వారు వచ్చాక పరిస్థితులు మారాయి. 200 ఏళ్ల పాటు మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రాభవం కోల్పోయాం. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాకే మద్రాసీల నుంచి ఆంధ్రులుగా మనకు వచ్చింది. పొట్టిశ్రీరాములు ప్రాణ త్యాగంతో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏపీ అవతరించింది. మొదట కర్నూలుకు, ఆ తర్వాత హైదరాబాద్‌కు రాజధాని మారింది. ఇప్పుడు అమరావతికి మార్చుకున్నాం. రాజధానులు కోల్పోవటంతో పాటు విమర్శలు, వివక్ష, అవమానాలు భరిస్తూనే వచ్చాం. 1953లో ఆంధ్రరాష్ట్రం, 1956లో ఆంధ్రప్రదేశ్, 2014లో మరోమారు మన రాష్ట్ర అవతరణ తేదీలు మారాయి. మన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఏది చేసుకోవాలో తెలీని గందరగోళం నెలకొంది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేసిన రోజును స్మృతీ దినంగా జరుపుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మోస్ట్ లివబుల్ సిటీగా అమరావతి**

'1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణల్ని అందిపుచ్చుకున్నాం. 2020 విజన్ డాక్యుమెంట్ తయారు చేసుకున్నాం. ఐటీ రివల్యూషన్‌ను ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్‌గా అందిపుచ్చుకున్నాం. అప్పుడు చేసిన విజన్ కారణంగా రూ.1.05 లక్షల కోట్లు రెవెన్యూ హైదరాబాద్ నుంచి వస్తోంది. సైబరాబాద్‌ను ఇటుకా ఇటుకా పేర్చి నిర్మాణం చేశాం. ఫలితాలు వచ్చాయి. అందుకే మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ నిలిచింది. ఇప్పుడు అమరావతిని కూడా మోస్ట్ లివబుల్ సిటీగా నిర్మాణం చేస్తున్నాం. 2014 విభజన సమయంలో రెండు రాష్ట్రాలకు సమన్యాయం చేయాలని కోరాను. ఇప్పటి వైసీపీ నాయకుడు నాడు పార్లమెంటులో కెమెరాలు నుంచి తప్పించుకు తిరిగాడు. 10 ఏళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అయినప్పటికీ ఏపీకి సొంత రాజధాని నిర్మాణం చేయాలని ఇక్కడికి వచ్చాం. 9 నెలల్లో ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ, సచివాలయ ప్రాంగణాలను నిర్మించుకున్నాం. సింగపూర్ సహకారంతో ప్రపంచ స్థాయిలో రాజధాని నిర్మాణం కోసం ప్రణాళికలు ఇవ్వాలని కోరాం. ముందు దేశం బాగుండాలి, అలా ఉండాలంటే మన జాతి బాగుండాలి. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి. తెలుగు వాళ్లకు చెందిన హైదరాబాద్, అమరావతి తొలి రెండు స్థానాల్లో ఉండాలన్నదే నా సంకల్పం' అని సీఎం చంద్రబుబ స్పష్టం చేశారు

**ఐదేళ్లు కీచకపర్వం సాగించారు**

'రాజధాని వల్ల ఏం జరుగుతుందనే వ్యక్తులు హైదరాబాద్ నుంచి ఏడాదికి 1.05 లక్ష కోట్ల మేర వస్తున్న ఆదాయం చూడాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రాంతంగా అమరావతి ఉంటుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి. 2019లో ఒక్కఛాన్స్‌తో అధికారంలోకి వచ్చి ప్రజావేదిక కూల్చి విధ్వంస పాలన మొదలు పెట్టారు. రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కు నెట్టారు. రైతులపై ఉక్కు పాదం మోపారు. కేసులు పెట్టి, బూట్లతో తన్నారు, లాఠీలతో కొట్టారు. అడ్డగోలుగా కేసులు పెట్టి కీచకపర్వం సాగించారు. శాసన మండలిలో సెలెక్ట్ కమిటీతో బిల్లు పాస్ చేయాలని చూశారు. అయినా హైకోర్టు న్యాయస్థానం కాపాడింది. ఈ తరహా పాలన తుగ్లక్ నిర్ణయం అని, పెట్టుబడులు రావని మీడియా పెద్ద ఎత్తున రాసింది. గత పాలనలో నేను, పవన్ కల్యాణ్ సహా అంతా బాధితులమే. కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. మన ప్రభుత్వం ఏర్పడ్డాక అమరావతి నిర్మాణానికి కేంద్రం రూ.15వేల కోట్లు తక్షణ సాయం అందించింది. అమరావతి పనులు రీస్టార్ట్ చేశాం. 2028కి పనులు అన్నీ పూర్తి చేసి అమరావతికి ఒక రూపు తీసుకువస్తాం. 2027 నాటికి ట్రంక్ రోడ్లు, లేఅవుట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు పూర్తి అవుతాయి. రూ.56 వేల కోట్ల విలువైన 91 పనులు వేగంగా జరుగుతున్నాయి' అని సీఎం వివరించారు.

**ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదం**

అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏపీ శాసనసభ ఏకగ్రీవంగా అమోదించింది. విభజన చట్టం సెక్షన్–5(2)ను సవరించాలని కోరుతూ 'ఎట్ అమరావతి' అనే పదాన్ని చట్టంలో చేర్చేలా అసెంబ్లీ తీర్మానించింది. సీఆర్డీఏ చట్టం ప్రకారం నోటిఫై చేసిన ప్రాంతాలకు కూడా రాజధాని పరిధి వర్తింప చేసేలా చట్ట సవరణ కోరుతూ తీర్మానాన్ని ఆమోదించింది. శాసన సభ ఆమోదం పొందిన ఈ తీర్మానాన్ని స్పీకర్ అయ్యన్న పాత్రుడు రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌కు పంపించారు. అలాగే కేంద్ర హోంమంత్రికి ఆమోదం పొందిన తీర్మానం ప్రతిని స్పీకర్ పంపారు. తీర్మానం కాపీలను అటు కేంద్ర హోం కార్యదర్శి, ఏపీ సీఎస్‌కు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ పంపించారు.

## చదలవాడ ఉమేష్ చంద్ర...



చంద్ర ట్రస్ట్ నుండి ప్రత్యేక యాప్ అందుబాటు లోకి తీసుకు రానున్నారు. జయంతి కార్యక్రమంలో భాగంగా ముందుగా తెనాలి పోలీస్ బొమ్మ సెంటర్‌లో ఉన్న ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారు.

అనంతరం హోటల్ గౌతమ్ గ్రాండ్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఉమేష్ చంద్ర క్రమశిక్షణతో, నిష్పక్షపాతంగా వ్యవహరించే ధైర్యవంతుడైన పోలీసు అధికారిగా గుర్తింపు పొందారు. ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక స్థానాల్లో పనిచేసి, చట్టం–పరిరక్షణలో కఠిన నిర్ణయాలు తీసుకుంటూ నేరాల నియంత్రణలో తనదైన పాత్ర పోషించారు. నేరస్థులపై రాజీ పడని వైఖరి, కర్తవ్యనిరతితో ఆయన ప్రజల్లోనూ, పోలీసు విభాగంలోనూ మంచి పేరు సంపాదించారు. 1999లో విధుల్లో ఉండగానే హైదరాబాద్ ఎస్ ఆర్ నగర్ సెంటర్ లో నక్సలైట్ల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటన రాష్ట్రాన్ని కలచివేసింది. ఆయన సేవలు, త్యాగం ఇప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయి. జయంతి కార్యక్రమానికి ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణం రాజు ముఖ్య అతిథిగా హాజరవుతారు. హోం మంత్రి వంగలపూడి అనిత, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యే నక్క ఆనంద బాబు, ఐజీపీ ఏకే రవి కృష్ణ, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఘట్టమనేని శ్రీనివాస్, పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి తదితరులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని చదలవాడ వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

## ఆయన ఓటమి చెందలేదు...



అనుభవం అయితే కానీ తత్వం భోద పడదన్న రీతిన ఒక్క తప్పిదం ఎన్నో గుణపాఠాలు నేర్పిందన్న అనుభవం పార్టీ పెద్దలు కూడా రావడం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి కూడా ఇక్కడ జత కట్టడం తో యానాం సీటు మల్లాడి హస్తగతం అవ్వడం ఖాయమనే సంకేతాలు స్పష్టం గా కనిపిస్తోందని రాజకేయ విశ్లేషకులు భావిస్తున్నారు.

బలమైన ప్రత్యర్థులు ఉన్నారని అనుకుంటున్నా జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల సమీకరణాల నేపథ్యంలో అటు ఆంధ్రా లో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా యానాంతో అనుసంధానం గా కాకినాడ, అమలాపురం, రామచంద్రాపురం ప్రాంతాల్లో ఉన్న రాజకీయ నేపద్యం ఉన్న నాయకులు కూడా మల్లాడి గెలుపు కోసం గట్టిగానే కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ మరో ట్విస్ట్ ఏమిటంటే ఆంధ్రా లో బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్న వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా మల్లాడిని బలపర్చే అవకాశాలు మెండుగా ఉండటంతో యానాం నుంచి మల్లాడి కృష్ణారావు మళ్లీ అధ్యక్ష అన్న పదం వినిపించడం ఖాయమని అందరూ భావిస్తున్నారు.

### వెనిజులా, ఇరాన్

## తర్వాత క్యూబానే



అమెరికా సైన్యం క్యూబాపై ప్రత్యక్ష సైనిక చర్యకు పాల్పడవచ్చని ' అని కూడా ఈ సందర్భంగా ట్రంప్ చెప్పారు.

కాగా, ఈ సదస్సులో ట్రంప్ 'నేను ఈ గొప్ప సైన్యాన్ని నిర్మించాను. 'మీరు దీన్ని ఎప్పటికి ఉపయోగించాల్సిన అవసరం రాదు' అని నేను చెప్పాను. కానీ కొన్నిసార్లు దాన్ని ఉపయోగించాల్సి వస్తుంది. అన్నట్టు తర్వాతి వంతు క్యూబాదే' అని అన్నారు. ఈ మాటలు అన్నతర్వాత ట్రంప్ మరలా.. నేను అలా అనలేదని అనుకోండి అని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో జరగబోయే సైనిక ఘర్షణను నివారించే ప్రయత్నంలో తమ దేశం అమెరికాతో చర్చలు జరుపుతోందని క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్ కానెల్ అంగీకరించారు. ఇప్పటికే అమెరికా ఆంక్షల వల్ల క్యూబాకు సరఫరా అయ్యే చమురు దిగుమతులు తగ్గాయి. దీంతో విద్యుత్ ప్లాంట్లు, రవాణాను నడపడానికి ఆధారపడే చమురు లేక క్యూబా ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది.

ఈ ఏడాది జనవరిలో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోని ఆయన భార్యని పట్టుకోవడానికి అమెరికా చేపట్టిన ఆపరేషన్‌కు ముందు.. క్యూబాకు అవసరమైన చమురులో అధిక భాగం వెనిజులా సరఫరా చేసింది. కానీ ఆ తర్వాత వాషింగ్టన్ ఒత్తిడితో కారకాస్‌లోని కొత్త ప్రభుత్వం క్యూబాకు చమురు సరఫరాలను నిలిపివేసింది.

## కాలుష్య కోరల్లో కొత్త కండ్రిగ...

ఈ కాలుష్యం కారణంగా గ్రామంలో శ్వాసకోశ వ్యాధులు, దగ్గు, కంటి సమస్యలు, చర్మ వ్యాధులు పెరుగుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు."మా పిల్లల భవిష్యత్తు కర్మాగారం పొగలో కలిసిపోతోంది" అంటూ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థుల ప్రకారం, పుష్పిత్ కర్మాగారం కాలుష్య నియంత్రణ నిబంధనలను పూర్తిగా విస్మరిస్తోంది. ఫిల్టర్లు సరిగా పనిచేయకపోవడం లేదా ఉద్దేశపూర్వకంగా అమలు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "అధికారులు చూస్తున్నారు... కానీ స్పందించడం లేదు" అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం మాత్రం గ్రామ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో ప్రజలు ఆందోళనకు దిగేందుకు సిద్ధమవుతున్నారు. "లాభాల కోసం ప్రజల ప్రాణాలు పణంగా పెడుతున్నారా?" అనే ప్రశ్న ఇప్పుడు గ్రామంలో మార్మోగుతోంది.

ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి పుష్పిత్ కర్మాగారంపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించే వరకు కర్మాగారాన్ని నిలిపివేయాలని కూడా వారు కోరుతున్నారు.

"ప్రజల ఆరోగ్యం ముఖ్యం... కర్మాగారం లాభాలు కాదు" అని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు.

## ప్రపంచంలోని ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది


ఇలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి మన దేశాన్ని రక్షించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులు, ప్రజలపై ఈ యుద్ధం భారం పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంతటి సంక్షోభ సమయంలో మన దేశంలో అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందరూ ఐక్యంగా ఉండాలని, ప్రశాంతతను పాటించాలని ప్రధాని మోదీ కోరారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విపక్షాలు ప్రజలను గందరగోళానికి గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయని అన్నారు. నోయిడాలోని జేవార్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్టు మొదటి దశను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. రూ.11,200 కోట్లతో దీనిని నిర్మిస్తున్నారు. ఆధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సహాయంతో 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయం రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు.

### బాల్యవివాహాలు, బాలలపై లైంగిక వేధింపుల నివారణకు

# గ్రామ స్థాయి కమిటీలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)
జిల్లాలో బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ, బాలలపై లైంగిక వేధింపుల నివారణకు గ్రామ/వార్డు స్థాయి కమిటీలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడుతో కలిసి గ్రామ/వార్డు స్థాయి బాలల సంక్షేమ పరిరక్షణ కమిటీ సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ/వార్డు స్థాయి బాలల సంక్షేమ పరిరక్షణ కమిటీలో గ్రామ సర్పంచ్ చైర్‌పర్సన్‌గా, మహిళా పోలీస్ మెంబర్ కన్వీనర్‌గా, పంచాయతీ/వార్డు సెక్రటరీ, వీఆర్వో, స్థానిక ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్త, ఏఎన్ఎమ్, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు సభ్యులుగా ఉంటారని తెలిపారు.ఈ కమిటీలు ప్రధానంగా జిల్లాలో బాలల సంక్షేమం,



సంరక్షణ, బాల్యవివాహాల నివారణ, పిల్లలపై లైంగిక వేధింపుల అరికట్టడంలో మరింత చురుకుగా పనిచేయాలన్నారు. ఈ విషయంలో మహిళా పోలీస్ సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.జిల్లాలో కొన్నిచోట్ల బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇది సమన్వయ లోపం కారణంగా జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇకముందు ఒక్క బాల్యవివాహం కూడా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అలాగే జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీ కేసులు కూడా నమోదవుతున్నాయని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యమైన పరిణామం కాదని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే దుష్ప్రభావాలు, ఆరోగ్య సమస్యలు, విద్యాభ్యాసం మధ్యలో నిలిచిపోవడం వంటి ప్రతికూల ఫలితాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపుల నివారణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లలకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తున్నామని, అలాగే ఎర్లీ ప్రెగ్నెన్సీ వల్ల కలిగే అనర్థాలు గురించి వివరిస్తున్నామని చెప్పారు.అదేవిధంగా పిల్లల సంరక్షణకు సంబంధించిన పోక్సో చట్టం, జువెనైల్ జస్టిస్ యాక్ట్ వంటి చట్టాలపై కూడా చైతన్యం అనే కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే కళాశాలల్లో ర్యాగింగ్ నివారణపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని ప్రతి గ్రామం, వార్డులో బాలల రక్షణ, సంక్షేమం, భద్రత కోసం సంబంధిత కమిటీలు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, జెడ్పి సీఈవో కే కన్నమనాయుడు, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, విద్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సచివాలయాల మహిళా పోలీసులు, వీఆర్వోలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# విద్య సేవతోనే సమాజ వికాసం

లంకిశెట్టి బాలాజీ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు
మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)

సాటి మనిషికి సేవ చేయడం ద్వారా సమాజం మరింతగా వికసిస్తుందని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. సాయన వీరభద్రయ్య - వీర రాఘవమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నంలోని జగన్నాధపురం లో గల లంకిశెట్టి బాలాజీ కార్యాలయంలో ఇరువురు ప్రతిభ గల విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు .రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సాయన సుశీలరావు తన తల్లిదండ్రుల మీద సేవా సమితి ఏర్పాటు చేసి ప్రతినెల ఇరువురు విద్యార్థులకు నగదు ప్రోత్సహితులు అందిస్తున్న విషయం తెలిసిందే.దానిలో భాగంగా శనివారం సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న మంత్రి మోక్షిత, నిర్మలా స్కూల్లో ఆరో తరగతి చదివే బడుగు డింపుల్ బడుగు వర్షిత్ లకు పదివేల రూపాయల నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. అలాగే ఈ విద్యార్థులకు లంకిశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సాటి మనిషికి సేవ చేసే గుణం ఎంతో గొప్పదన్నారు. అలాంటి విధానాన్ని పాటిస్తున్న రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ సాయన సుశీలరావు జీవితం అందరికీ ఆదర్శప్రాయం కావాలన్నారు. ప్రతిభగల పేద విద్యార్థుల కోసం తన తల్లిదండ్రుల పేరిట సేవాసమితి ఏర్పాటు చేసి ప్రతి నెలా ఇరువురు విద్యార్థులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్న సుశీలరావును సమాజం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అమెరికాలో ఉన్న వీరి కుమార్తె సాయన సంధ్య ఈ సహాయ సహకారాల్లో తనవంతు పాత్ర పోషించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతిభగల విద్యార్థులందరిని ప్రభుత్వం ఆదుకో లేదు కాబట్టి సాయన సుశీల రావు లాంటి గొప్ప వ్యక్తులు ముందుకు వచ్చి ప్రతిభ గల విద్యా ర్థులను ప్రోత్సహించాలన్నారు. తద్వారా సమాజం వికసిస్తుందని, ఇలాంటి విద్యార్థులు చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు . రిటైర్డ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సాయన సుశీల రావు మాట్లాడుతూ చదువు చక్కని సంస్కారాన్ని నేర్పుతుందన్నారు. జీవనోపాధికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి చదువు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాంటి చదువు ఆర్థిక కారణాల రీత్యా మధ్యలో ఆగిపోకూడదన్నారు. అలాంటి తలంపుతోనే తమ తల్లిదండ్రులు ఉండేవారన్నారు. వారి ఆశయ సాధన కోసమే వారి పేరిట సేవాసమితి ఏర్పాటు చేశామన్నారు. చదువు కోసం తాము చేస్తున్న సహాయానికి అమెరికాలో ఉన్న తన కుమార్తె సాయన సంధ్య మంచి తోడ్పాటును అందిస్తుందన్నారు. ఫలితంగానే ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించగలుగుతున్నామన్నారు. ఇలాంటి ప్రోత్సాహకాలు అందుకున్న ప్రతిభ గల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.తదుపరి వారంతా సేవా దృక్పథాన్ని అలవర్చుకునే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. ఈ సేవా కార్యక్రమంలో మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం గోపు సత్యనారాయణ

**ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం గోపు సత్యనారాయణ**
**కానూరు హైస్కూల్‌లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం**
**పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి**
మచిలీపట్నం (ప్రజాభూమి) రూరల్





పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మచిలీపట్నం నార్త్ మండలం కానూరు పంచాయతీ పరిధిలోని వన్నారు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా పాఠశాల ఆవరణను పరిశుభ్రం చేశారు. తడి చెత్త, పొడి చెత్తను సేకరించి వాటిని వేర్వేరు గుంతల్లో వేసి శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్లాస్టిక్‌ను దూరం పెట్టాలని కోరారు.పర్యావరణానికి పొంచి ఉన్న ముప్పు:ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవక నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని, తద్వారా పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ బాటిల్స్‌లో నీరు తాగడం వల్ల దీర్ఘకాలంలో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. ప్రజలందరూ సమన్వయంతో పనిచేసి గ్రామాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వి.ఆర్.ఓ సుబ్బయ్య దాస్, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, పీత రాము, బోలిశెట్టి నాని, చీటికీనేటి సీతారామయ్య, గణపబత్తుల నాగ పాము, స్వర్ణ గ్రామ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బుక్ కీపర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, గోకపై విజయకుమార్ మరియు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# అమాయకులపై పోలీసులు అక్రమ కేసులు తగదు

## మాజీ మంత్రి పేర్ని నాని

పామర్రు ప్రజా భూమి ప్రతినిధి:
పామర్రు పోలీసులు అమాయకులపై కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. మండల పరిధిలోని పసుమర్రు గ్రామానికి చెందిన నర్సింగ్ విద్యార్థిని జుజ్జువరపు సుప్రియ అనే విద్యార్థిని అన్యాయంగా చేసిన అరెస్టుపై నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పామర్రు నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్న పోలీసులు కనబడదా అని ప్రశ్నించారు.తప్పులన్నీ వైసీపీ వాళ్ళే చేస్తున్నట్లు కొందరు పోలీసులు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.జుజ్జువరపు సుప్రియ అనే విద్యార్థిని పోలీస్ అధికారులను దుర్భసలాడి,కోటేశ్వరమ్మ అనే హోంగార్డుపై దాడి చేసినట్లు ఈ నెల 21న అక్రమ కేసులు నమోదు చేశారని నాని ఆరోపణ చేశారు.ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులతో కలిసి జైలుకు వెళ్లి సుప్రియ తో మాట్లాడి వాస్తవాలు తెలుసుకున్నానన్నారు.సుప్రియ కుటుంబ సభ్యుల ఆవేదన పై తాను మీడియాతో మాట్లాడితే,జిల్లా పోలీసుల పేరుతో ఆకాశరామన్న లాంటి లేఖను విడుదల చేశారని దుయ్యబట్టారు. అందులో పోలీసులు చెప్పిన అంశాలు చూస్తుంటే ఆశ్చర్య వేస్తుందన్నారు.సమాజంలో చెడిపోయిన వాళ్ళు ఉన్నట్లేపోలీసులలో కూడా కొందరు చెడిపోయిన వాళ్ళు ఉన్నారన్నారు. పామర్రు సీఐ వి సుభాకరరావు ఎస్సై విజయభాస్కర్ల తీరు చాలా దారుణంగా ఉందని ఆక్షేపించారు. కులాలు, మతాలు మధ్య చిచ్చు పెడుతున్నానంటూ నాపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.తప్పులన్నీ వైసీపీ వాళ్లే చేస్తున్నట్టు మాట్లాడుతున్నారన్నారు.ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజ్ విడుదల చెయ్యాలనీ డిమాండ్ చేశారు.నిజంగా హోంగార్డుపై దాడి జరిగినట్లు చూపిస్తే, తాను .పోలీసులందరికీ క్షమాపణ చెబుతానన్నారు. దానితో పాటే తను చేసినవ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటానన్నారు.న్యాయబద్ధంగా పనిచేసే పోలీసులను తాను ఎప్పుడు గౌరవిస్తానన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఐదు రోజులు సబ్ జైలుకు వెళ్ళానని, ప్రజలకు న్యాయం జరగడం కోసం రేపు రాజమండ్రి జైలుకు వెళ్ళటం కోసం సిద్ధమేనని నాకు భయమేంటిన్నారు. అన్యాయం జరిగే వారి తరఫున మాత్రమే నేను మాట్లాడుతున్నాన్నారు.అమాయకులపై కేసులు పెట్టే పామర్రు పోలీసులు నియోజకవర్గంలో అసాంఘిక కార్యాలపాలపై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు.పామర్రు మాజీ ఎమ్మెల్యే,కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ,పామర్రు చరిత్రలో ఎన్నడూ జరగని ఘటనలు ఇప్పుడు జరుగుతున్నాయన్నారు.వర్ల కుమార్ రాజా ఎమ్మెల్యే అవ్వగానే గోళ్ళేపల్లిలో ఓ వ్యక్తిపై పోలీసులతో దాడి చేయించారని ఆరోపించారు. అధికార పార్టీకి కొమ్ముకాస్తూ వారికి అడుగులు ముక్కుతూ ఎవరినైనా కొడితేనే డబ్బులొస్తాయనుకునే ధోరణిని పామర్రు పోలీసులు మానుకోవాలన్నారు.పేకాట శిబిరాలు పెట్టి ఎలా దోచుకుంటున్నారో పోలీసులకు గురించి అందరికీ తెలిసిన విషయమేనన్నారు.ప్రజలను దోచుకునేలా పేకాట శిబిరాలు పెట్టేవారిని పోలీసులు ప్రోత్సహించడమేంటని అనిల్ ప్రశ్నించారు. ఎమ్మార్వో కార్యాలయానికి వెళితే మేం డబ్బులిచ్చి వచ్చామని అధికారులు చెబుతున్నారని,వర్ల కుమార్ రాజా తన తండ్రి వర్ల రామయ్యను మించి పోయాడని విమర్శించారు. నేను కులమతాల మధ్య చిచ్చు పెడుతున్నాడని ప్రచారం చేస్తున్నాడని, వాటిని నిరూపించాలని సవాల్ చేశారు.అంబేద్కర్,పూలే జయంతి లకుగ్రామాల్లో 144 సెక్షన్ పెట్టడమేంటన్నారు. అక్రమ బియ్యం వ్యాపారం చేసే గొట్టపు రమేష్ ను పిడి యాక్ట్ పెట్టి ఎందుకు అరెస్ట్ చేశారన్నారు. గొట్టపు రమేష్ ఎన్నికల్లో మీ వెనుక తిరిగిన వాడు కాదాఅవునా ప్రజలకు వివరించాలని కోరారు.వర్ల కుమార్ రాజాను అందరూ అరకోటి ఎమ్మెల్యే అంటున్నారన్నారు.పామర్రు ఎమ్మెల్యే గా నియోజకవర్గం లో మూడు ఇసుక క్వారీలను నడిపిస్తున్నది నిజం కాదా అన్నారు.పామర్రు బస్టాండ్ ను బాగుచేయించడం కోసం కష్టపడింది వైసిపి ప్రభుత్వం అని అందరికీ తెలిసిన విషయమేనన్నారు. జగన్ మోహన్ రెడ్డి సహకారంతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను తీసుకొచ్చానది తానే నన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాముస చేసిన పనులను తన ఖాతాలో వేసుకుని డబ్బా కొట్టుకోవడం కుమార్ రాజాకు సరికాదన్నారు. పామర్రుకు ఎమ్మెల్యేగా నువ్వేం చేశావ్ కుమార్ రాజా వివరించాలని డిమాండ్ చేశారు. ఫంక్షన్లు,పండుగలకు వెళితే అదే అభివృద్ధి అనుకుంటే ఎలాన్నారు. ఎమ్మెల్యే కుమార్ రాజాకుదమ్ముంటే పామర్రును అభివృద్ధి చేసి చూపించాలని సూచించారు.వర్ల కుమార్ రాజాను పామర్రు జనం బట్టలిప్పి రోడ్డు పై నిలబెట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు.సుప్రియను జైలులో చూసి కళ్లవెంట నీరు తిరిగిందని,తన తండ్రిని కొడుతూ ఉంటే ఏ కుమార్తె చూస్తూ ఊరుకోదనే విషయాన్ని గమనించాలన్నారు. నర్సింగ్ కోర్స్ చదువుతున్న సుప్రియకు జరిగిన అన్యాయం పై నా పోరాటం కొనసాగుతుందన్నారు.దుర్మార్గంగా వ్యవహరించిన పోలీసులను విడిచిపెట్టేది లేదని అనిల్ కుమార్ స్పష్టం చేశారు.సుప్రియ పై అక్రమ కేసులు పెట్టిన వారి పై చర్యలు తీసుకోవాల్సిందేనని,లేనిపక్షంలో వారం రోజుల్లో సుప్రియ తల్లిదండ్రులను తీసుకుని ఢిల్లీలో నేషనల్ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.ఎస్సీలను ఓట్లకు వినియోగించుకుని ఇప్పుడు అదే ఎస్సీల పై అక్రమ కేసులు పెట్టడం తగునా అనిఅన్నారు. తన పట్ల వర్ల కుమార్ రాజా చేసిన ప్రతీ విమర్శకు కచ్చితంగా సమాధానం చెబుతానన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కుమార్రాజా చేస్తున్న అరాచకాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, రాజా తండ్రి వర్ల రామయ్య కు ప్రత్యేకలేఖలు రాస్తానాన్నరు. ఈ సమావేశంలో పామర్రు వైసీపీ నాయకులు జడ్పిటిసిలు ఎంపీపీలు పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాభూమి పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)





కృష్ణా జిల్లాలోని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మరియు ప్రజల్లో చైతన్యం నింపడంలో ప్రజా భూమి పత్రిక విశేష కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ కొనియాడారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సమీపంలో గల రహదారులు భవనాలు కార్యాలయం కాంపౌండ్ లో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం అనంతరం, ప్రజా భూమి ప్రతినిధి అనంత సురేష్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పత్రికను అందజేశారు. పత్రికా సేవలు అభినందనీయంఈ సందర్భంగా పత్రికను పరిశీలించిన కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ.. జిల్లాలోని మారు మూల ప్రాంతాల సమస్యలను, ముఖ్యంగా ప్రజా హితానికి సంబంధించిన అంశాలను నిష్పక్షపాతంగా ప్రచురించడం అభినందనీయమని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలోనూ, క్షేత్రస్థాయి సమస్యలను మా దృష్టికి తీసుకురావడంలోనూ ప్రజా భూమి ఒక వారధిలా (ప్రజాబంధులా) పనిచేస్తోంది అని ఆయన ప్రశంసించారు.అధికారుల ప్రశంసల జల్లుఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఉన్నతాధికారులు సైతం పత్రికా విలువలపై సానుకూలంగా స్పందించారుడి.ఆర్.ఓ. కె. చంద్రశేఖర రావు పత్రిక వార్తా కథనాలు వాస్తవానికి దగ్గరగా ఉంటున్నాయని పేర్కొన్నారు.మున్సిపల్ కమిషనర్ బాపిరాజు & జడ్పీ సీఈఓ కన్నమ నాయుడు పారిశుధ్యం మరియు అభివృద్ధి పనులపై పత్రిక అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు.ఆర్ అండ్ బి ఈ.ఈ. లోకేష్, వ్యవసాయ శాఖ అధికారి పద్మ, కలెక్టరేట్ ఏ.ఓ. తదితరులు పత్రికను పరిశీలించి, అనంత సురేష్ చేస్తున్న జర్నలిజం వృత్తి పట్ల అభినందనలు తెలిపారు.ప్రజా పక్షాన మా ప్రయాణంజిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల నుంచి లభించిన ఈ గుర్తింపు తమ బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా కృష్ణా జిల్లా అభివృద్ధి కోసం, ప్రజల గొంతుకగా ప్రజా భూమి నిరంతరం శ్రమిస్తుందని ప్రతినిధి అనంత సురేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మచిలీపట్నం ఆర్డీఓ సాంబశివరావుకు ప్రజాభూమి పత్రిక అందజేత

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)



కృష్ణాజిల్లా మచిలీపట్నం బందరు రెవెన్యూ డివిజన్ ఆర్డీఓ సాంబశివరావు ని ఈరోజు వారి కార్యాల యంలో ప్రజాభూమి ప్రతినిధి అనంత సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజా భూమి పత్రికను అందజేయడం జరిగింది.అనంతరం ఆర్డీఓ ప్రజా భూమి ప్రతినిధి అనంత సురేష్‌తో మాట్లాడుతూ పత్రికా రంగం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. రెవెన్యూ సమస్యలు మరియు వివిధ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో పత్రికలు ఎంతో తోడ్పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా రూరల్ ప్రాంతాల్లో జరుగుతున్న మడ అడవుల నరికివేత, ఇసుక దందా వంటి అక్రమాలపై నిరంతరం నిఘా ఉంచి, ఎప్పటికప్పుడు సమాచారాన్ని అధికారులకు చేరవేయాలని ఆయన కోరారు. సమాజ హితం కోరే ఇటువంటి వార్తలకు ప్రజా భూమి వేదిక కావాలని ఆకాంక్షిస్తూ, పత్రిక పనితీరును ఆయన కొనియాడారు.

## ప్రముఖ వైద్యులు డా. రాళ్లపల్లి వినీషా, రాంప్రసాద్‌లకు ప్రజాభూమి పత్రిక అందజేత





మచిలీపట్నం, (ప్రజా భూమి ప్రతినిధి)
కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ప్రముఖ వైద్యులు, గైనకాలజిస్ట్ డాక్టర్ రాళ్లపల్లి వినీషా ని (ప్రజా భూమి ప్రతినిధి)మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆమెకు పత్రికా ప్రతిని అందజేయడం జరిగింది. పత్రికలోని అంశాలను పరిశీలించిన డాక్టర్ రాళ్ళపల్లి వినీషా మాట్లాడు తూ.. సమాజంలో ఆరోగ్య స్పృహ పెంచడంలో పత్రికల పాత్ర కీలకమని కొనియా డారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రెగ్నెన్సీ సమయంలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పిస్తూ ప్రజా భూమి ప్రచురిస్తున్న కథనాలు అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. సామాన్యులకు ఉపయోగపడే ఇటు వంటి ఆరోగ్య సంబంధిత సమాచారాన్ని నిరంతరం అందిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ రాళ్లపల్లి రాంప్రసాద్ ని కూడా కలిసి ప్రజా భూమి పత్రికను అందజేశారు. పత్రికా విలువలని కాపాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రికా యాజమాన్యాన్ని మరియు సిబ్బందిని వారు ఈ సందర్భంగా అభినందించారు.

## జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కు ప్రజాభూమి పత్రిక అందజేత

ప్రజాభూమి అంచలంచెలుగా ఎదగాలి – జేసీ ఎం. నవీన్ ఆకాంక్ష

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి )



కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ ని శనివారం మచిలీపట్నంలోని వారి కార్యాలయంలో 'ప్రజా భూమి' పత్రిక ప్రతినిధి అనంత సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పత్రిక తాజా ప్రతిని వారికి అందజేశారు.పత్రికలోని అంశాలను, వార్తా శైలిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ గారు, ప్రజా భూమి పత్రిక అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజలకు చేరువ కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణా జిల్లాలోని రెవెన్యూ సంబంధిత సమస్యలను, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ముఖ్యంగా సామాన్యుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, బాధితులకు న్యాయం జరిగేలా పత్రికా నిబద్ధతను చాటుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పత్రికా ప్రతినిధి అనంత సురేష్ మాట్లాడుతూ.. ప్రజల గొంతుకగా ప్రజా భూమి నిరంతరం పనిచేస్తుందని, అధికారులకు, ప్రజలకు మధ్య ఒక వారధిగా ఉంటూ జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యమవుతామని తెలిపారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 29, మార్చి 2026

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రతో పరిశుభ్ర ఏలూరు లక్ష్యం

## ఎమ్మెల్యే బడేటి చంటి




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

స్వచ్ఛతే ఆరోగ్య ప్రదాయినీ అని, పరిసరాల పరిశుభ్రత అనేది నిరంతర ప్రక్రియ అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇందుకు ప్రతీఒక్కరూ తమవంతుగా సహకారం అందించాలని ఆయన సూచించారు. ఏ కార్యక్రమం అయినా బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తేనే అనుకున్న ఫలితాలు సాధించగలుగుతామని స్పష్టం చేశారు. కొత్త ఆర్థిక సంవత్సరంలో 10 కోట్ల రూపాయల ప్రత్యేక గ్రాంట్ తో నగరంలోని పలు రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఏలూరు 21వ డివిజన్ శాంతినగర్ 13వ రోడ్డు వినాయకుని గుడి వద్ద శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలూరు ఎమ్మెల్యే, జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభకు హాజరైన వారందరితో కార్పొరేషన్ కమిషనర్ భానుప్రతాప్ స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఎవరికి వారు తమ ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటారో,,, అదేవిధంగా పరిసరాలను కూడా ఉంచాలన్న స్ఫూర్తితో ముందడుగు వేస్తే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తే ప్రయోజనం ఉండదని, ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి పెట్టి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 21 డివిజన్ లో మూడవ రోడ్డు వెయ్యాలని స్థానిక ప్రజలు ఎప్పటినుంచో కోరుతున్నారని, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఈ రోడ్డును చేపడుతున్నట్లు ప్రజల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. అలాగే ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో రోడ్ల పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా 10 కోట్ల రూపాయలు స్పెషల్ ఫండ్గా ఇవ్వాలని కోరిన వెంటనే ఆయన మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. కొత్త ఏడాది ఈ నిధులతో పనులు చేపట్టి మరిన్ని రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఎక్కువ కాలం మన్నే సీసీ రోడ్లకు ఏలూరు నగరంలో ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

అలాగే నగరంలోని డ్రైన్‌లను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో చర్యలు తీసుకుంటున్నామని, వచ్చే డిసెంబర్ నాటికి ఈ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. అనంతరం పారిశుద్ధ్య నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వర్తించిన ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే బడేటి చంటి తన సొంత నిధులతో సమకూర్చిన బహుమతులను అందజేశారు. తొలుత డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే బడేటి చంటి మొక్కలు నాటారు. అనంతరం వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, డిప్యూటీ మేయర్ కర్రీ శ్రీనివాసరావు,కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేటర్ అన్నపనేని రవికుమార్, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎస్ఆర్ నాగేశ్వరరావు, క్లస్టర్ కో ఇంచార్జ్ ఆర్ఎస్ఆర్ రాజేశ్వరరావు, డివిజన్ ఇంచార్జిలు కొండే రాణి నిర్మల కుమారి, అట్లూరి రామకృష్ణ, డివిజన్ కో ఇన్చార్జిలు మద్దు ప్రసాద్, కేతినిడి కిషోర్, బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ బోర్డ్ డైరెక్టర్ లంకపల్లి మాణిక్యాలరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పూజారి నిరంజన్, ముళ్ళపూడి అశోక్, వేల్పుల అరుణ, సతీష్, చందు, బిజెపి నాయకులు నడ పన భాస్కరరావు మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు

## పరీక్షలు ప్రశాంతంగా జరగాలి - విద్యార్థులు ధైర్యంగా రాయాలి : వినూత్న



**ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు**

పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించబడుతున్నాయని, విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు లోనుకాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సబ్ కలెక్టర్ వినూత్న సూచించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న సిబ్బంది ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని ఆమె ఆదేశించారు.నూజివీడు పట్టణంలోని బాయ్స్ హై స్కూల్, సెయింట్ థామస్ హై స్కూల్ మరియు సెయింట్ అన్స్ హై స్కూల్‌లలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను శనివారం సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పరీక్షల నిర్వహణ విధానం, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

## ఏలూరులో ట్రాఫిక్ నియంత్రణకు కీలక చర్యలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

నగరపాలక సంస్థ పరిధిలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు కీలక చర్యలు చేపట్టబడుతున్నాయి.ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాల మేరకు ఈ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో స్థానిక సత్యనారాయణ థియేటర్ రోడ్డులో ట్రాఫిక్ సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో సెంటర్ డివైడర్ ను తొలగించడం, లైటింగ్ పోల్స్‌ను మార్పులు చేయడం, అలాగే నూతన రహదారి నిర్మాణం చేపట్టడం జరుగుతోంది.ఈ అభివృద్ధి పనులను నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్. పెదబాబు ప్రత్యక్షంగా పరిశీలించారు. పనులు నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ చర్యలతో రాబోయే రోజుల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయి.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఏలూరులో టీమ్ రామ్ చరణ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వద్ద స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది మెగా అభిమానులు రక్తదానం చేశారు. 38వ సారి రక్తదానం చేసిన జనసేన రవిని ప్రత్యేకంగా అభినందించారు. మెగా అభిమానులు మాట్లాడుతూ రక్తదానం అవసరమైన వారికి ప్రాణదానంతో సమానమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈ శిబిరంలో మెగా అభిమానులు, జనసైనికులు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## కాకినాడ ఆదిత్య విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలి

### -ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**



కాకినాడలోని ఆదిత్య విద్యాసంస్థ పేద విద్యార్థులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. శివ కుమార్ ఆరోపించారు. యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజుల కంటే రెట్టింపు వసూలు చేయడమే కాకుండా, కాండేషన్, ల్యాబ్, రికార్డు, ఫైన్ పేర్లతో అదనపు భారం మోపుతున్నారని తెలిపారు. విద్యార్థులకు సరైన రసీదులు ఇవ్వకుం డా డబ్బులు తీసుకోవడం, ఉద్యోగాల పేరుతో ప్రచారం చేసి చివరకు తక్కువ అవకాశాలు మాత్రమే కల్పించడం జరుగుతోందని విమర్శించారు. ఈ వ్యవహారంపై ఉన్నత విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి సమగ్ర దర్యాప్తు చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులను ఐక్యం చేసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## నాణ్యమైన సేవలే ప్రభుత్వ లక్ష్యం: సబ్ కలెక్టర్ వినూత్న

**ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు**



ప్రజలకు నాణ్యమైన, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న తెలిపారు. ఈ నేపథ్యంలో నూజివీడు పీడీఎస్ డీటీ బాబ్జి తో కలిసి పట్టణంలోని లక్ష్మి గ్యాస్ ఏజెన్సీ మరియు వైష్ణవి గ్యాస్ ఏజెన్సీలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా విధానం, వినియోగదారులకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశించారు. ఎలాంటి అనియమాలు గమనించిన పక్షంలో సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పి ఎం పి ఆర్ ఎం పి అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పి ఎం పి ఆర్ ఎం పి అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం జరిగింది, సంఘ ఆర్గనైజర్ డాక్టర్ వి. శివ మాట్లాడుతూ పిఎంపిఆర్ఎంపీలు సంఘటితంగా పనిచేసే గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు, గౌరవ అధ్యక్షులు బిటి రాజు మాట్లాడుతూ ఎన్నో ఒడిదుడుకులు మధ్య ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్లు వైద్య సేవలు అందిస్తున్నారని వారికి ప్రభుత్వం గతంలో ఏరియా హాస్పిటల్ నందు శిక్షణ ఇచ్చారని సర్టిఫికెట్స్ అంద చేయలేదని కూటమి ప్రభుత్వం గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేయాలన్నారు, అధ్యక్షులు ఎం అప్పలరాజు మాట్లాడుతూ సంఘానికి సొంత భవనం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని అన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ విప్పర్తి జయరాజు వయసు ప్రెసిడెంట్ ఎస్వి సుబ్బారావు జి నాగ దుర్గాప్రసాద్ జాయింట్ సెక్రెటరీ ఆర్ డేవిడ్ రాజు ట్రెజరర్, ముఖ్య సలహాదారు సేలం సుబ్రహ్మణ్యం తదితరులు ప్రసంగించారు,

# క్షీరపురిలో కళా సాహితీ ప్రియులను అలరించిన "భువన విజయం"

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



శ్రీరామనవమి పర్వదినం మరియు ప్రపంచ నాటక రంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కార భారతి ప.గో.జిల్లాశాఖ ఆధ్వర్యంలో, పాలకొల్లుక్షత్రియ సంక్షేమపరిషత్, కాస్మో కల్చరల్,స్పోర్ట్స్ కాంప్లెక్స్ సంస్థల సౌజన్యంతో నిర్వహించిన" భువన విజయం" సాహిత్యరూపకప్రదర్శన కడు రసవత్తరంగ, మిక్కిలి ఉత్తేజకరంగ సాగింది. శ్రీరామ చంద్రునిపాలనాకాలంనుండి తరతరాలుగా పరిఢవిల్లుతూ వస్తున్న మన భారతీయ సంస్కృతి, హైందవధర్మపరిరక్షణ ప్రధానాంశంగా నడచిన ఈ రూపక ప్రదర్శన ఆద్యంతం సదస్యులను చక్కగా ఆకట్టుకొన్నది. సంస్కారభారతి ఆం.ప్ర.రాష్ట్రఅధ్యక్షులు డా.పి.వి.ఎన్.కృష్ణశ్రీకృష్ణదేవరాయలుగా,గురుసహస్రావధాని డా.కడిమిళ్ళ వరప్రసాద్ మహామంత్రి తిమ్మరుసు గా, సంస్కార భారతి జిల్లా అధ్యక్షులు చేగొండి వి వి సత్యనారాయణమూర్తి రామరాజ భూషణుడు గా,మిగిలిన అష్టదిగ్గజ కవులు వారివారిసమస్యాపూరణలతో,కావ్యగానాలతో శ్రోతలను చక్కగా అలరించారు.తొలుత శ్రీ చక్రావధానుల రెడ్డప్పధవేజీ కవులను వేదికపైకి స్వాగతించగా సంస్కార భారతి జిల్లా కోశాధికారియర్రంశెట్టి వేంకటరత్నంపండితసత్కారాలనునిర్వహించారు.ముఖ్యఅతిథిలుగా క్షత్రియ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు చేకూరిసూర్యనారాయణ రాజు, కాస్మో కల్చరల్ కాంప్లెక్స్ అధ్యక్షులు గొట్టిముక్కల గాంధీ భగవాన్ రాజు లు పాల్గొన్నారు. బాబు శ్రీ, నెక్కంటిసుబ్బారావు,పొన్నాడ సుబ్రహ్మణ్యం, గుండారామకృష్ణ, పి. తిరుపతి రాజు, గంటా నాయుడు వంగానరసింహారావు,రాయి సూరిబాబు,గంటా నాగరాజు సంస్కారభారతి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.రామ్జీ, రసధుని గౌ.అధ్యక్షులుశ్రీ పెద్దిభొట్లలక్ష్మీనారాయణ,కారుమూరిశ్రీరాములు, బి.ఎస్.ఎన్.ఎల్ రాజు, చల్లా అన్నపూర్ణేశ్వరరావు,పోకల వెంకటేశ్వరరావు పెన్షనర్స్ సంఘ ప్రధాన కార్యదర్శి పి.ఎస్ ప్రతాప్ రాజు, జి ఎస్ ఎన్ మూర్తి, పోలిశెట్టి శ్రీ శ్రీ,దిరిశాల వెంకటేశ్వర రావు, డా. కొలాటి పెద్దిరాజు మున్నగువారు పాల్గొన్నారు.

# గురుకులంలో శ్రీ పుట్టపర్తి నారాయణచార్యుల జయంతి వేడుకలు

**ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు**



శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు బహుభాషా పండితుడని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. వట్లూరులోని పిఎం శ్రీ డా.బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకులంలో శనివారం నిర్వహించిన శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి వేడుకలలో కలెక్టర్ పాల్గొని శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ "తెలుగు సాహితీ వనంలో పుట్టపర్తి నారాయణాచార్యులు గారు ఒక ధ్రువ తార అని,. 14 భాషల్లో ప్రావీణ్యం సంపాదించి, 'శివతాండవం' వంటి అద్భుత కావ్యాలను అందించిన మహనీయులన్నారు. తెలుగు సాహితీ కారుల్లో అగ్రగణ్యుడుగా నిలిచిన మహాకవి పద్మశ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు అని ఆయన సాహిత్యం మరియు జీవనశైలి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని,. అటువంటి గొప్ప వ్యక్తి జయంతిని జరుపుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆర్.వి. నాగ రాణి, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవనాలు శాఖాధికారి సాజా నాయక్, ఇంచార్జ్ డిసిఓ భారతి, తహసీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపిడిఓ ఏ.జమ, పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి, ప్రభృతులు పాల్గొన్నారు.

## శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు భారతీయ సాంప్రదాయ సాహిత్యాన్ని సంరక్షించి, అభివృద్ధి చేసిన గొప్ప మేధావి.

### జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**



జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శనివారం శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు చిత్రపటానికి జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ పూలమాలలు వేసి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు ప్రసిద్ధ తెలుగు పండితులు,కవి, సాహితీ వేత్త,సంస్కృతం, తెలుగు సాహిత్యంపై ఆయనకు లోతైన పరిజ్ఞానం ఉందని, ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఉపాధ్యాయుడిగా, రచయితగా, అనువాదకుడిగా పనిచేసి సమాజానికి మంచి సేవలు అందించారని అన్నారు. ఆయన రచనల్లో కవిత్వం, వ్యాసాలు, సంస్కృత గ్రంథాలు, అనువాదాలు ఉన్నాయని అవి ఎంతో ప్రాచుర్యం పొందాయని అన్నారు. తెలుగు, సంస్కృతం, కన్నడ, తమిళం, హిందీ, ఇంగ్లీషు ఆయన బహుభాషా పండితుడని అన్నారు. శాస్త్రీయ సాహిత్యంలో నిపుణుడని తెలుగు సంస్కృతి, సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా భారతీయ సాంప్రదాయ సాహిత్యాన్ని సంరక్షించి, అభివృద్ధి చేసిన శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు గొప్ప మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి రెవిన్యూ అధికారి కె.భాస్కర్, జిల్లా బిసి కార్పొరేషన్ ఇడి యన్.పుష్పలత, జిల్లా టూరిజం శాఖ మేనేజరు యస్.పట్టాభి రామన్న, ఏవో యన్.వి.నాంచారయ్య, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**






ఏలేశ్వరం పట్టణంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పైలా సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతులు కార్యక్రమం శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం తొలుత శుక్రవారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ కార్యాలయం లో చేరుకొని ఆ రాత్రి అక్కడే బస చేసి శనివారం ఉదయం తెల్లవారుజామునే లేచి యోగా ఆసనాలు వేసి, ఆ తదుపరి అల్పాహారం భుజించిన తర్వాత భారతీయ జనతా పార్టీ జిల్లా నుంచి వచ్చిన పెద్దలతో వివిధ కాలాంశముల గురించి మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ విశిష్టత గురించి సవివరంగా అందరికి అవగాహన అయ్యే విధంగా వివరించడం జరిగింది. తదనంతరం అందరూ భోజనాలు చేసి మరి కొంతసేపు తిరిగి కార్యక్రమం నిర్వహించుకుని అనంతరం ముగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏలేశ్వరం అర్బన్ మండలాధ్యక్షుడు పైల అయ్యప్ప, ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షుడు నీలి సురేష్, జిల్లా నుంచి వచ్చిన కుండల సాయికుమార్, సింగిలీదేవి సత్తిరాజు, ఉమ్మడి వెంకట్రావు, డి,వీఎస్ రాజు, గంగాధర్, లాతోపాటు చింతల పాండవులు, కర్రోదు గణేష్, పొన్నాడ సత్తిబాబు, రౌతు వెంకన్న బాబు, సామంతుల భక్తాంజనేయ, పొట్లూరి అప్పారావు, గండేటి వేణు, కూరాకుల రాజా, నీరుకొండ సత్యనారాయణ, తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సజావుగా బయాలజీ పరీక్షలు



**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన పదవ తరగతి బయాలజీ పబ్లిక్ పరీక్ష ఎటువంటి అంతరాయాలు లేకుండా ప్రశాంతంగా పూర్తయినట్లు మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ-1) శిలారపు హేబేలు తెలిపారు. గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ఎస్ఎఫ్ఎస్, ఎస్‌వి పబ్లిక్ స్కూల్ పరీక్షా కేంద్రాల్లో మొత్తం 601 మంది విద్యార్థులకు గాను 593 మంది హాజరుకాగా, 8 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు సందర్శించి పర్యవేక్షణ నిర్వహించారని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతో పరీక్షలు సజావుగా కొనసాగాయని తెలిపారు.అలాగే పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారని, దీంతో పరీక్షా ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు.

## జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

కోడిపందాలు, పేకాట వంటి జూద కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కె. శుభశేఖర్ హెచ్చరించారు. ఆగిరిపల్లి మండలం సింహాద్రి అప్పారావుపేట గ్రామ శివారులో జరుగుతున్న జూదాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.5,000 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నేటి బాలలే రేపటి పౌరులు - ఆత్మవికాసానికి ధ్యాన శిక్షణ






**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

శ్రీ గరికపాటి పిరమిడ్ ధ్యాన మందిరంలో ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పిల్లలకు నీతి కథలు, మంచి నడవడిక, ఆత్మ స్థైర్యం పెంపొందించే విధంగా ఈ కార్యక్రమం సాగుతోంది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల వారు 9642 545 499, 94402 18962 ఈ ఫోన్ నంబర్లను సంప్రదించి కార్యక్రమంలో పాల్గొనవచ్చని నిర్వాహకులు సూచించారు. ధ్యానం వల్ల పిల్లల్లో ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెరిగి చదువులో మెరుగైన ఫలితాలు సాధించగలరు. మంచి విలువలు అలవాటు అవడంతో బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి ఇది దోహదపడుతుంది.

## ఈతకోటలో త్రాగునీటి కష్టాలు తీవ్రం



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో త్రాగునీటి సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పంచాయతీ చేతి పైపులు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కమ్యూనిటీ హాల్, రామాలయం సమీపం, చిన్న చెరువు గట్టు వద్ద ఉన్న పైపులు పనికిరాకపోవడంతో మంచినీరు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. దీంతో మహిళలు, గ్రామస్థులు త్రాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. పలుమార్లు పంచాయతీ అధికారులకు తెలియజేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందించి పాడైన చేతి పైపులను మరమ్మతు చేసి గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## దివ్యాంగ పిల్లల త్వరిత గుర్తింపు అంగన్వాడీ కార్యకర్తల బాధ్యత

### పారా సిబిఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు




**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

దివ్యాంగ పిల్లలను చిన్న వయస్సులోనే గుర్తించడం ద్వారా వారి వికలాంగత్వ తీవ్రతను తగ్గించవచ్చని పారా సిబిఆర్ కోఆర్డినేటర్ బడుగు మహిమారావు అన్నారు. శనివారం రావులపాలెంలో ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్టార్‌కు చెందిన 25 మంది అంగన్వాడీ కార్యకర్తలకు దివ్యాంగ పిల్లల త్వరిత గుర్తింపు, సమన్వయం అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. మూడు సంవత్సరాల లోపు పిల్లలలో వికలాంగ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే, తగిన వైద్య, పునరావాస చర్యలు చేపట్టి సమస్య తీవ్రతను తగ్గించవచ్చని మహిమారావు వివరించారు. వివిధ రకాల వికలాంగత్వాల గురించి అవగాహన కల్పించి, వాటిని ఎలా గుర్తించాలో ప్రాయోగాత్మకంగా వివరించారు. రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న ల్యాంప్ అడ్వకేసి కోఆర్డినేటర్ బడుగు సుబ్బాయమ్మ దివ్యాంగులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, పెన్షన్లు, 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం గుర్తించిన 21 రకాల అంగవైకల్యాలపై వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సేవలను అందించాలని, పారా, ల్యాంప్ స్వచ్ఛంద సేవా సంస్థలతో అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పారా సంస్థ ప్రతినిధి డీబీటెక్ ప్రకాష్ మాట్లాడుతూ, సంస్థ ద్వారా డ్రోన్, సోలార్ కంప్యూటర్ శిక్షణలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 25 మంది అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు

## వేప చెట్టును పరిరక్షించడానికి పాలకొల్లు వాకర్స్ క్లబ్‌ల కృషి

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

మన భారతీయ సాంస్కృతిక వారసత్వంలో భాగంగా ఉన్న వేప చెట్టు ఇటీవల కాలం ఫంగస్ వ్యాధి బారిన పడి ఆకులు,కొమ్మలు ఎండిపోయి ఇప్పటికే కొన్ని వృక్షాలు పూర్తిగా క్షీణ దశకు చేరుకున్నాయి. ఈ విషయమై వృక్షశాస్త్ర నిపుణులను సంప్రదించగా డై బ్యాక్ అనే ఫంగస్ వ్యాధి సోకడం వల్ల చెట్లు క్షీణిస్తున్నాయని, పెద్ద చెట్లకు డ్రోన్ సాయంతో కాపర్ ఆక్సి క్లోరైడ్ ను స్ప్రే చేయాలని సూచించారు. దీనిలో భాగంగా తెలుగు తల్లి వాకర్స్ క్లబ్ మరియు వాకర్స్ క్లబ్ పాలకొల్లు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో



ఉన్న రెండు పెద్ద వృక్షాలు మొదలుకొని పట్టణం లోని 25 వేప వృక్షాలకు డ్రోన్ సాయంతో కాపర్ ఆక్సి క్లోరైడ్ పిచికారి చేయడం తో పాటు వృక్షాల వ్రేళ్ళకు వర్మీ కంపోస్ట్ తో కూడిన పోషకాలు కూడా ఇవ్వడం జరిగింది. మంత్రి రామానాయుడు సహకారంతో సబ్సిడీ పై డ్రోన్ ను పొందిన ఎన్ ఎల్ జి గ్రూప్ శివదేవుని చిక్కాల వారు డ్రోన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సహకరించిన మున్సిపల్ కమిషనర్, పట్టణ సి.ఐ, తహసీల్దార్ మరియు వ్యవసాయ శాఖ అధికారులకు తెలుగు తల్లి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పివి స్వామి మరియు వాకర్స్ క్లబ్,పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వాకర్స్ పూర్వ గవర్నర్ లు జి.వి. సుబ్బారావు, ఆకి రామకృష్ణ, క్లబ్ ల కార్యదర్శులు షేక్ పీర్ సాహెబ్,జేసుదాస్, మానెం బసవరాజు, రాజా చరణ్,కిషోర్ , పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, గుడాల హరి బాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. పలువురు సహకారం అందించడానికి ముందుకు వచ్చి కార్యక్రమం సంపూర్ణంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## వైభవంగా శ్రీ జగన్మోహినీ కేశవస్వామి దివ్య కళ్యాణ మహోత్సవం

### స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన రెడ్డి అనంత కుమారి.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ స్వయంభూ పుణ్యక్షేత్రం శ్రీ జగన్మోహినీ కేశవ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, కార్యనిర్వహణ అధికారి భాగవతుల వెంకట రమణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఏపీ బీసీ కో- ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి, అమ్మవారికి పట్టువస్త్రాలను భక్తిపూర్వకంగా సమర్పించారు. ఆలయ



అర్చకులు, అధికారులు ఆమెకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి గౌరవించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ దివ్య కళ్యాణ వేడుకలు భక్తులను ఆధ్యాత్మిక పరవశంలో ముంచెత్తాయి. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందిన అనంత కుమారి మాట్లాడుతూ, "లోకక్షేమం కోసం నిర్వహించే ఈ దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించే భాగ్యం కలగ



డం నా పూర్వజన్మ సుకృతం" అని భావోద్వేగంతో తెలిపారు. అనంతరం ఆలయ పండితులు ఆమెకు స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ వేడుకలకు వేల సంఖ్యలో స్థానిక ప్రజలు, భక్తులు భారీగా హాజరై స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించారు. అనంతరం భక్తులకు స్వామి వారి ఫోటోలుతో పాటు ప్రసాదం పంచిపెట్టారు.

## అల్లూరి విగ్రహాన్ని పునరుస్తాపితం చేసిన మాజీ ఎమ్మెల్యే వరుపుల

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం**

ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామం లోని నంది సెంటర్ లో అల్లూరి సీతా రామరాజు విగ్రహం పునర్ స్థాపితం శనివారం చేశారు. సీపీఐ (ఎం ఎల్) వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా పునర్నిర్మానం చేపట్టిన అనంతరం అల్లూరి సీతా రామరాజు విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు స్థానిక ప్రజల సమక్షంలో జెండా ఆవిష్కరణ చేశారు. జోహార్ అల్లూరి అంటూ నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమం లో మన్యంలో గొప్ప చరిత్ర సృష్టించిన మహనీయుడు అల్లూరి సీతా రామ రాజు అని అన్నారు. అతి చిన్న వయసులో అల్లూరి సీతారామరాజు రాజీలేని పోరాటం



చేసి మన్యం ప్రజలకు స్వేచ్ఛ హక్కుల కోసం ఉద్యమం చేసిన గొప్ప విప్లవ వీరుడని కొనియాడబడ్డాడు అన్నారు. అనంతరం కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు మన్యం అగ్గి పిడుగు అని వ్యాఖ్యనించారు. విప్లవ జ్యోతి అని మన్యంలో ఉద్యమం చేస్తున్న సమయంలో బ్రిటిష్ పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన గొప్ప మన్యం వీరుడన్నారు. అలాంటి ఉద్యమకారున్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో జై భీమ్రావు



భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గండేటి నాగమణి, సహాయ కార్యదర్శి కందులప్రసాద్, కందుల, క్రాంతి కుమార్ గిరిజన సంఘం నాయకులు సోమల కుశల. బేడుగు రాఘవ, నాగులపల్లి సంక్రు, మసిరపు రాజారావు,వల్లి కొండలరావు, మాడెం బాబురావు. కమిటీ నాయకులు. పితాని శ్రీను. ఆలమూరి సుబ్బారావు,గోళ్ల శ్రీనివాసరావు, పితాని బాబ్జి, కురువేళ్ల వెంకట పద్మరాజు, కర్రీ వీర రాఘవులు, నక్క రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురం మండలంలో ఘనంగా "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్" ప్రారంభం



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆత్రేయపురం మండలంలో "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్వచ్ఛ రథాన్ని ఘనంగా ప్రారంభించారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ సంయుక్తంగా స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తోందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం కీలకమని అన్నారు. స్వచ్ఛ రథానికి వ్యర్థాలను అందజేసే వారికి వాటి విలువకు సమానంగా నిత్యావసర వస్తువులు ప్రోత్సాహకంగా అందజేయడం ఈ పథకంలోని ప్రత్యేకత అని వివరించారు. ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ మాట్లాడుతూ, "స్వచ్ఛ రథం" రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమమని పేర్కొన్నారు. ఇంటింటి నుండి ప్లాస్టిక్, పాత కాగితం, ఈ-వ్యర్థాలను సేకరించి, వాటికి బదులుగా నిత్యావసర సరుకులు అందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. వ్యర్థాలను సక్రమంగా వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓలు పి.వి.ఆర్.కె. రాజు, కె. రమేష్ బాబు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి సందర్భంగా పోలీస్ కార్యాలయంలో ఘన నివాళి

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**



ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప శివ కిషోర్, ఆదేశాలపై ఎస్పీ (నాన్ క్యాడర్) ఎన్. సూర్య చంద్ర రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూర్య చంద్రరావు మాట్లాడుతూ నారాయణచార్యులు 1914 మార్చి 28న అనంతపురం జిల్లా చియ్యేడు గ్రామం లో జన్మించిన ఆయన గొప్ప పండితుడుగా అభివర్ణిం చారు. చిన్నప్పటి నుంచే సాహిత్యం, సంగీ తం, నాట్యంలో ప్రావీణ్యం సాధించారన్నారు. 14 భాషలు తెలిసిన బహుభాషావేత్తగా ప్రసిద్ధి పొందిన ఘనత సాధించినట్లు తెలిపారు. అనేక భారతీయ భాషల రచనలను తెలుగులోకి అనువ దించినట్లు వివరించారు. "శివతాండవం" రచనతో అపార ఖ్యాతి పొందారున్నారు. ఆయనకు పద్మశ్రీ పురస్కారం కూడా లభించిందని తెలిపారు. తెలుగు సాహిత్యంలో ఆయన చేసిన సేవలు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర లక్ష్యంతో ముందడుగు.

### -పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత.


**ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం**



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలోని శ్రీ కృత్తివెంటి వీర్రాజు పంతులు హార్టీకల్చరల్ , పాలిటెక్నిక్ కళాశాల బాలికల వసతి గృహం మెయిన్ రోడ్ వద్ద మునిసిపల్ కమిషనర్ కెవిఆర్ రాజు అధ్యక్షతన ప్రతినెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యం హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలను "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్"గా తీర్చిదిద్దడం అత్యవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, చెత్తను తడి, పొడి మరియు ప్రమాదకర వ్యర్థాలుగా వర్గీకరించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. తడి చెత్త నుండి ఆర్గానిక్ విధానంలో కంపోస్ట్ తయారు చేయడం, పొడి చెత్తను రీసైక్లింగ్ సెంటర్లకు పంపించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు ఆర్ పి లు, విద్యార్థులు మొక్కలను బహుమతిగా అందజేశారు. అలాగే ఆర్.పిలు, ఎస్ హెచ్ జి సభ్యులకు గృహ స్థాయిలో కంపోస్టింగ్ నిర్వహించేందుకు అవసరమైన బిన్లు, కొబ్బరిపట్టు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో యువత ముందుండాలని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రి శ్వంతరాయ్, సలాది నాయుడు, ఉండవెల్లి శివ, నారపురెడ్డి బలరాం, కంచుమర్తి బాబురావు , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, గడి గోవిందు, దంగేటి గౌరీ శంకర్, కూటమి పార్టీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**



అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ కు వార్డు సభ్యుల కు,మాజీ సర్పంచ్ లకు,మాజీ ఎం.పి.టి.సి లకు ఘనంగా సన్మానం జరిగింది. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలం గ్రామాభివృద్ధి కోసం పాటుపడ్డారని అన్నారు. జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో రెడ్డిపల్లి గ్రామానికి అవార్డులు రావడం గర్వకారణంగా గ్రామం కు నిలిచిందని అన్నారు. ఈ కార్యాలయంలో ఎ.డి.కెనడి,ఎ.ఓలు మనోహర్, కె. ప్రవీణ్, మాజీ సర్పంచ్ కరాటం సూర్య భాస్కరరావు, సొసైటీ డైరెక్టర్ కొలిశెట్టి జయప్రకాష్,ఎం.పి.టి.సి.సత్తి ఆది లక్ష్మి, సూరి బాబు, కార్యదర్శి గణపతి, వార్డు సభ్యులు ఆనెం సురిబాబు(చంద్రరావు) ,ఉప సర్పంచ్ రేలంగి శ్రీను,రేలంగి దుర్గా ప్రసాద్,రేలంగి సత్య దుర్గ,మాజీ సర్పంచ్ రేలంగి నారాయణరావు మాజి సర్పంచ్ తవిటిక పుణ్యవతి శ్రీను ఎం.పి.టి.సి.రాంబాబు నల్లా సతీష్ ,రాజుల పూడి మహేష్,గుత్తుల పార్థు,కాంట్రాక్టర్ బాబీ,రాయపురెడ్డి శ్రీనివాసరావు,తవిటికి.రాజు,నూకల.ఆది వెంకట లక్ష్మి,గుర్రం ధర్మరాజు,డాక్టర్ ఆర్. ప్రకాష్,దొరబాబు, అమీర్, శివ, జ్యోతి, గాయత్రి ,కరాటం నాని, శివ రామ్‌కుమార్ కరాటం వెంకటేశ్వర రావు పంచాయతీ ఉద్యోగులు,సచివాలయ సిబ్బంది తాధితరులను ఘనముగా సన్మానించారు.

## కాజులూరు,తాళ్ళరేవు మండలాల్లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకస్మిక తనిఖీలు

- **చేదువాడలలో అంగన్వాడీ,కాజులూరులో సచివాలయం ,మెనో,రికార్డులు తనిఖీ.**
- **కోరంగిలో బిసి హాస్టల్ తనిఖీ, మరుగుదొడ్లు పరిశీలన.**

**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు**

కాజులూరు మండలం చేదువాడలో అంగన్వాడి కేంద్రం, కాజులూరులో సచివాలయం,తాళ్ళరేవు మండలం కోరింగ బీసీ బాలుర వసతి గృహాలను కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈమేరకు శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం కాజులూరు, తాళ్లరేవు మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కాజులూరు మండలం చేదువాడ అంగన్వాడి కేంద్రం, కాజులూరు సచివాలయం, తాళ్ళరేవు మండలం కోరింగ బీసీ బాలుర వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ కాజులూరు మండలం చేదువాడ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని వసతులు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్ల నాణ్యత, తాగు నీరు, పరిసరాల శుభ్రత వంటి అంశాలను పరిశీలించి, చిన్నారుల హాజరు, ఆరోగ్యం, పౌష్టికాహార పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముచ్చటించి వారి అభ్యసించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ,తాగునీరు సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.

**కాజులూరు సచివాలయం తనిఖీ**

అనంతరం మండల కేంద్రమైన కాజులూరులో సచివాలయాన్ని కలెక్టర్ అకాస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. ఈసందర్భంగా హాజరు, మూమెంట్



రిజిస్టర్లును తనిఖీ చేశారు. రీ సర్వే, సచివాలయం ద్వారా గ్రామస్తులకు అందిస్తున్న సేవలు వివరాలను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. సచివాలయం సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

**కోరంగి బిసి హాస్టల్ తనిఖీ చేసిన కలెక్టర్**

అనంతరం తాళ్ళరేవు మండలం కోరింగ బీసీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహం లోని మరుగుదొడ్లలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండంపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వసతి గృహంలోని ఉన్న విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలోని సదుపాయాలని, భోజనం, వసతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడానాకి గల కారణాలను విద్యార్థులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వసతి గృహం లోని గదులు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

# పన్నుల వసూళ్లు సాధ్యమేనా...!!

- ప్రభుత్వ కార్యాలయాల నుంచే అధిక బకాయిలు
- ఉమ్మడి జిల్లాలో తీవ్ర ఆర్థిక ఒత్తిడి
- లక్ష్యాలు, వాస్తవాల నడుమ భారీ అంతరం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉమ్మడి జిల్లాలోని అనంతపురం కార్పొరేషన్ తో పాటు 11 పురపాలక సంఘాలలో మొత్తం రూ.208.24 కోట్లు పన్నులు వసూలు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు కేవలం రూ.98.64 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం 3 రోజులు మాత్రమే మిగిలి ఉండగా ఇంకా రూ.94.20 కోట్లు వసూలు చేయాల్సి ఉండటం అధికార యంత్రాంగానికి పెద్ద సవాల్ గా మారింది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి కేవలం మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పురపాలక సంస్థల పన్నుల వసూళ్లు ఆందోళన కలిగిస్తున్నాయి. భారీ లక్ష్యాలతో ముందుకు వెళ్లినప్పటికీ వాస్తవ వసూళ్లు అంచనాలకు దూరంగా ఉండటం వల్ల చివరి నిమిషంలో లక్ష్యం సాధ్యమా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ సత్య సాయి జిల్లాలోని ఆరు పురపాలక సంఘాలలో రూ.72.27 కోట్లు డిమాండ్ ఉండగా రూ.33.52 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ముఖ్యంగా హిందూపురంలో రూ.28.54 కోట్లు డిమాండ్ ఉంటే ఇప్పటి వరకు రూ.11.39 కోట్లు వసూలయ్యాయి. ఇక ధర్మవరంలో రూ.16.81 కోట్లకు గాను రూ.9.17 కోట్లు, కదిరిలో రూ.11.43 కోట్లకు గాను రూ.6.84 కోట్లు, పుట్టపర్తిలో రూ.8.63 కోట్లకు గాను రూ.3.05 కోట్లు, మడకశిర లో రూ.3.58 కోట్లకు గాను రూ.1.13 కోట్లు, పెనుకొండలో రూ.3.28 కోట్లకు గాను రూ.1.94 కోట్లు పన్నులు వసూలయ్యాయి. అన్ని పురపాలక సంఘాల నుంచి ఇంకా రూ.32.51 కోట్లు పన్నులు వసూళ్లు కావాల్సి ఉంది. అనంతపురం జిల్లాలో అనంతపురం కార్పోరేషన్ సహా ఐదు పురపాలక సంఘాలలో భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. అనంతపురం కార్పొరేషన్ రూ.81.10 కోట్లకు గాను రూ.38 .08 కోట్లు, గుంతకల్లులో రూ.19.61 కోట్లకు గాను రూ.8.67 కోట్లు, తాడిపత్రిలో రూ.12.35 కోట్లకు గాను రూ.8.02 కోట్లు, రాయదుర్గం లో రూ.7.80 కోట్లకు గాను రూ.3.87 కోట్లు, గుత్తిలో రూ.6.76 కోట్లకు గాను రూ.3.55 కోట్లు, కళ్యాణదుర్గం లో రూ.8.36 కోట్లకు గాను రూ.2.93 కోట్లు మాత్రమే వసూలయ్యాయి.ఇంకా రూ.61.20 కోట్లు పన్నులు వసూళ్లు కావాల్సి ఉంది.

**ప్రభుత్వ కార్యాలయాలే ప్రధాన బకాయిదారులు :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పురపాలక సంస్థల పన్నుల వసూళ్లలో వెనుకబాటు పరిస్థితికి ప్రధాన కారణంగా ప్రభుత్వ కార్యా లయాలే నిలుస్తున్నాయి. సాధారణ ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడంలో అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల నుంచి భారీగా బకాయిలు పేరుకుపోవడం అందోళన కలిగిస్తోంది. నగర పాలక సంస్థల లెక్కల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల నుంచే కోట్ల రూపాయల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయి. అయితే ఇప్పటివరకు వసూలైన మొత్తం చాలా స్వల్పం, ఈ ఫలితంగా పురపాలక సంస్థల ఆదాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 570 రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ.5.33 కోట్లకు గాను రూ.51 లక్షలు మాత్రమే వసూలు చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1091 రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ.9.77 కోట్లకు గాను రూ.60 లక్షలు మాత్రమే వసూలు చేశారు. శ్రీ సత్య సాయి జిల్లాలో 77 కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ.1.57 కోట్లకు గాను రూ.3 లక్షలు వసూలు చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 417 కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల భవనాల నుంచి రూ.34 లక్షలకు గాను రూ.4లక్షలు మాత్రమే వసూలు చేశారు. ప్రభుత్వ శాఖలే పన్నులు చెల్లించకపోవడం వల్ల ఇతర పన్ను చెల్లింపుదారుల్లో కూడా నిర్లక్ష్య ధోరణి పెరుగుతోందని అధికారులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో చెల్లించకపోతే మేమెందుకు అనే ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది. ఇక పన్నుల లక్ష్యాలను సాధించాలంటే ముందుగా ప్రభుత్వ కార్యాలయాల బకాయిల వసూళ్లపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. లేకపోతే ప్రతి సంవత్సరం లక్ష్యాలు కేవలం కాగితాలపైనే మిగిలే పరిస్థితి నెలకొంటుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. పన్ను వసూళ్లలో పారదర్శకత, సమానత్వం పాటించాలంటే ప్రభుత్వ విభాగాల నుంచే వసూళ్లు ప్రారంభించాలని స్థానిక ప్రజలు, నిపుణులు సూచిస్తున్నారు..

**జి.ఐ.ఎస్ సర్వే ప్రభావం :**ఉమ్మడి అనంతపురం జిల్లాలో పన్నుల వసూళ్ల మందగమనానికి జి.ఐ.ఎస్ సర్వే కూడా ఒక ప్రధాన కారణంగా మారింది. జి. ఐ.ఎస్ సర్వే ద్వారా ఇళ్ల విస్తీర్ణం, వినియోగం, నిర్మాణ మార్పులు వంటి వివరాలను ఆధారంగా తీసుకుని పన్నులను తిరిగి లెక్కించారు. ఈ క్రమంలో గతంలో తక్కువగా చెల్లించిన పన్నులను కూడా కలిపి ఒకేసారి డిమాండ్ చేయడంతో చాలా మందికి భారీ బిల్లులు వచ్చాయి. ఒక్కసారిగా వేల రూపాయల నుంచి లక్షల వరకు బకాయిలు చూపించడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి, చిన్న వ్యాపారులు ఈ భారాన్ని భరించలేక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి నేరుగా పన్నుల వసూళ్లపై ప్రభావం చూపుతోంది. భారీ మొత్తాలు చెల్లించాల్సి రావడంతో చాలామంది చెల్లింపులను వాయిదా వేస్తున్నారు. ఫలితంగా లక్ష్యాలు చేరుకోవడంలో పురపాలక సంస్థలు వెనుకబడుతున్నాయి. గురువారం హిందూపురం పురపాలక సంఘంలో అధికారులు పన్నుల వసూళ్లలో కఠినంగా వ్యవహరించడంతో ప్రజలు తిరగబడ్డారు. అదే విధంగానే పలు పురపాలక సంఘాల్లో అధికారులు, ప్రజల మధ్య వాగ్వాదాలు, ఉద్రిక్తతలు నమోదవుతున్నాయి.

**లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు -మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్**

పన్నుల లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే పన్నులు చెల్లించాలని ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ రాయితీపై కూడా అవగాహన కల్పించాం. పట్టణ ప్రజలు పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో వ్యర్థాల ఉత్పత్తి తగ్గాలి
## డా.మల్లీశ్వరి




ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అంతిమ వ్యర్థాల ఉత్పత్తి తగ్గించేలా చూడడమే జీరో టు వేస్ట్ లక్ష్యమని సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మల్లీశ్వరి తెలిపారు. శనివారం స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర మార్చి నెల కార్యక్రమం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ జీరో వేస్ట్ యొక్క ప్రధాన సూత్రాలైన, చెత్తకు కారణం అయ్యేవాటిని నిరాకరించడం, (రిఫ్యూజ్) వ్యర్థాల ఉత్పత్తిని మూలంలోనే తగ్గించడం (రెడ్యూస్) వస్తువులను మళ్లీ మళ్లీ ఉపయోగించడం (రీయూస్), పునర్వినియోగపరచగల వ్యర్థాలను (రీసైక్లింగ్), వ్యర్థాల నుంచి ఇతర ఉపయోగాలు పొందడం లేదా కొత్త ఉత్పత్తులుగా పునరుద్ధరించడం(రీకవర్), సేంద్రీయ వ్యర్థాలను రాట్ కంపోస్ట్‌గా మార్చి ఎరువుగా ఉపయోగించడం వంటి 6 ఆర్ ల అమలుకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో శుభ్రత అభియాన్, వ్యర్థాల సేకరణ, అవగాహన బ్యానర్లు, పోస్టర్లు ప్రదర్శన పాల్గొన్నవారందరికీ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డి, ఆర్ ఎం ఓ డా. హేమలత, నర్సింగ్ సూపరింటెండెంట్ నిర్మలా బాయి, శానిటేషన్ సెక్యూరిటీ నోడల్ ఆఫీసర్ డా. నారాయణ స్వామి, డైటిషియన్ బాలనరసింహులు, హెడ్ సిస్టర్స్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ సిస్టర్స్, మినిస్టీరియల్ సిబ్బంది, ట్రైనింగ్ నర్సింగ్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





ప్రజా భూమి ఎన్ పి కుంట

మండలంలోని 14 గ్రామపంచాయతీలలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది గ్రామాలలో ర్యాలీ నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ మరియు మానవ హారం నిర్వహించడం జరిగింది గ్రామాలలో చెత్త నిల్వ ఉన్న ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికుల చేత క్లీన్ చేయించి ఇంటింటా చెత్త సేకరణ ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ఇవ్వడంపై అవగాహన కల్పించడం జరిగింది గ్రామాలలో చాలాచోట్ల చెత్త ఉన్న ప్రదేశాలు క్లీన్ చేయించడం జరిగింది. ధనియాన్ చెరువు మరియు ఎన్ పి కుంట గ్రామపంచాయతీ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంలో పాల్గొని క్లీనింగ్ యాక్టివిటీ ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అన్ని గ్రామ పంచాయతీలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది. గ్రామాలలో వేసవికాలం సమీపిస్తున్నందున తాగునీటి సమస్య రాకుండా పంచాయతీ అభివృద్ధి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ఇంటింటా చెత్త సేకరణ ఐ వి ఆర్ ఎస్ కాల్స్ నేపథ్యంలో అవగాహన కల్పించడం జరిగింది. ధనియాని చెరువు మరియు ఎన్పీ కుంట గ్రామపంచాయతీలలో స్వచ్ఛరథం ద్వారా డ్రై వేస్ట్ కొనుగోలు నిర్వహించడం జరిగింది స్వచ్ఛరథం ప్రతి గ్రామాన్ని సందర్శించి డ్రై వేస్ట్ కొనుగోలు చేయాలని స్వచ్ఛరతం నిర్వాహకునికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి మాధవరెడ్డి పంచాయతీ కార్యదర్శులు , పారిశుద్ధ్య కార్మికులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## అనంతపురం పోలీస్ ఏఐ హ్యాకథాన్ 2026 గ్రాండ్ ఫినాలే

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్**


**-యువత ఆలోచనలు రేపటి దేశ భద్రతలో భాగం కావాలని ఎస్పీ పిలుపు**




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

టెక్నాలజీ అనేది ఒక శక్తివంతమైన ఆయుధం. దానిని ప్రజల రక్షణ/ భద్రత కోసం మరియు వ్యవస్థల బలోపేతం కోసం వాడినప్పుడే దానికి సార్థకత లభిస్తుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో అనంతపురం పోలీస్ ఏఐ హ్యాకథాన్ 2026 గ్రాండ్ ఫినాలే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి పాల్గొన్న ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) రంగంలో విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించడం, కొత్త ఆలోచనలను వెలికి తీసుకోవడమే ఉద్దేశ్యంగా రాష్ట్రంలో మొదటిసారిగా అనంతపురం జిల్లాలో పోలీసుశాఖ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ హ్యాకథాన్ లో సుమారు 1000 మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఉద్యోగాల కోసం కాకుండా కొత్త ఆవిష్కరణలు ఇన్నోవేషన్ చేసే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మీ ఆలోచనలు రేపు దేశ భద్రతలో భాగం కావాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విన్ మణిదీప్, ప్రతినిధులు యశ్వంత్ , కీర్తిరాజు, సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం



ప్రజాభూమి, ఎన్.పి కుంట

ఎన్.పి కుంట మండలశీ మర్రికొమ్మదిన్నె గ్రామపంచాయతీలోని జోకుల ప్రాథమికోన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు మరియు జోకుల యూత్ ఆధ్వర్యం లో ఒక లక్ష ఇరవై వేల రూపాయలతో ఒక డైనింగ్ హాలు రెండు తరగతి గదులకు రేకులు అమర్చారు అనంతరం జరిగిన సరస్వతీ పూజలో వాటిని ప్రారంభోత్సవం చేసి పూర్వ విద్యార్థులు తమ గురువైనటువంటి విశ్రాంత ఉపాధ్యాయుడు కుళ్లాయప్పను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువుకున్న పాఠశాలను, ఉన్న ఊరిని ఎంత పెద్ద పదవిని అలంకరించినప్పటికీ మరిచిపోకుండా మనం చదువుకున్న పాఠశాలకు అభివృద్ధి అయ్యేవిధంగా చూడాలని పూర్వ విద్యార్థులకు సూచించారు ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ మారుమూల గ్రామమైనప్పటికీ పూర్వ విద్యార్థులు చక్కగా చదివి మంచి ఉద్యోగాలు సంపాదించడం ఊరికి ఎంతో గర్వకారణమని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి ఉపాధ్యాయులు వేమయ్య, రామాంజులు, మోహన్, కుమార్ ఉపాధ్యాయులు రేణుకమ్మ, కమలమ్మ మరియు అరుణమ్మా పాల్గొన్నారు

# పప్పూరి సేవలు చిరస్మనీయం: జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

స్వాతంత్ర ఉద్యమంలో సరస్వతి పుత్రుడైన డా.పద్మశ్రీ పుట్టపర్తి పప్పూరు నారాయణాచార్యులు చేసిన సేవలు చరిత్రలో చిరస్మనీయంగా నిలుస్తాయని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కీ "శే" నారాయణ చార్యులు జయంతి వేడుకలుయువజన సంక్షేమం, ఆన్ సెట్, టూరిజం శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణచార్యులు బహుభాషా కోవిదుడని, వీరు జాతికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. ఆనాడు భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహానుభావులు పాల్గొనడం జరిగిందని అందులో పుట్టపర్తి నారాయణాచార్యులు కూడా తనదైన శైలిలోదేశస్వాతంత్రం కోసం తన వంతుగా సేవలందించి కీలక పాత్ర వహించారన్నారు. 1914 సంవత్సరం మార్చి 28న మన అనంతపురం జిల్లా అనంతపురం మండలంలోని చియ్యేడు గ్రామంలో తండ్రి శ్రీనివాసాచార్యులు తల్లి కొండమ్మ అనే ఆదర్శ దంపతులకు జన్మించడం జరిగిందన్నారు. తల్లి గొప్ప సంస్కృత ఆంధ్ర పండితురాలు అయిన నేపథ్యంలో పప్పూరి సాహిత్యం పట్ల ఆకర్షితులై అనేక రచనలు రచించారన్నారు. శ్రీకృష్ణదేవరాయల రాజ గురువు కాగా తిరుమల తాతాచార్యుల వంశం వారిద న్నారు. అంతేగాక తాతాచార్యులు గొప్ప శాస్త్ర పండితుడని ఆ వంశస్థులు పుట్టపర్తి లోని చిత్రావతి తీరంలో ఉండడంవల్ల ఇంటిపేరు పుట్టపర్తి అయినట్లు చరిత్ర ద్వారా తెలియవచ్చిందన్నారు. నారాయణ చార్యులు చిన్న వయసులోనే భారతం, భాగవతం, పురాణాలతో పాటు సంగీతం కూడా నేర్చుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వదరుబోతు రచనలతో స్వాతంత్ర ఉద్యమంలో సాహితీ రంగానికి రామాచార్యులు చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. మునిసిపల్ చైర్మన్, ఎమ్మెల్యేగా, సింహాచలం దేవస్థానం బోర్డు నెంబర్ గా సేవలందించారని డాక్టర్ నీలం సంజీవరెడ్డి, కల్లూరు సుబ్బారావు బళ్లారి రాఘవ లాంటి ప్రముఖులతో ఉన్న అనుబంధాన్ని జాయింట్ కలెక్టర్ గుర్తు చేశారు. 1990 సెప్టెంబర్ 1న పప్పూరి నారాయణ చార్యులు స్వర్గస్తులయ్యారన్నారు. జాతికి ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు ఆయన జయంతిని నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ.మాలోల డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి శైలజ, జిల్లా టూరిజం అధికారి జయకుమార్, ఆన్ సెట్ ఇంచార్జి మేనేజర్ సి.శ్రీనివాసులు, యువజన సంక్షేమ శాఖ సూపరిటండెంట్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**-ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం -ఉత్సాహంగా, ఉల్లాసంగా స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర సైకిల్ ర్యాలీ -పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**





ప్రజాభూమి, హిందూపురం టౌన్

రోజురోజుకు అంతరించిపోతున్న పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ తోనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందన్నారు. శనివారం స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు క్రీడా మైదానంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర సైకిల్ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల కోసం కొనుగోలు చేసిన బూట్లు తదితర వస్తు సామాగ్రి నాణ్యతను పరిశీలించారు. అనంతరం సంబంధిత పిపిఈ కిట్లను కార్మికులకు పంపిణీ చేశారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన గార్బేజ్ ఈ-ఆటోలను ప్రారంభించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన బట్ట సంచులు, పేపర్ బ్యాగులను పరిశీలించి, వీటిని వాణిజ్య సముదాయాల్లో విరివిగా వాడేలా చూడాలని అధికారులను ఆదేశించారు. హోమ్ కంపోస్టింగ్ కిట్లను పరిశీలించి, సేంద్రియ ఎరువుతో కూరగాయల మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. శ్రీకంతాపురం పరిసరాల్లో పర్యటించి, ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వ్యాపారులపై జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను ఆదేశించారు. స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థను పరిశీలించి, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.అనంతరం శ్రీకంతాపురం చెరువును తనిఖీ చేశారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన కరాటే శిక్షణను కలెక్టర్ ప్రారంభించి శిక్షణ పొందుతున్న అభ్యర్థులను అభినందించారు. దీనికి తోడు కలెక్టర్ క్రీడామైదానంలో కొంతసేపు వాలీబాల్ ఆడారు. కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తదితరులు సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీ ఎంజీఎం క్రీడా మైదానం నుండి శ్రీకంఠపురం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాను ప్లాస్టిక్ రహితంగా మార్చాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. సైక్లింగ్ వల్ల అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఎంపిక చేసిన ప్రాంతాల్లో మాత్రమే వేయాలని, చెత్త సేకరణ కోసం వచ్చి మున్సిపల్ కార్మికులకు ఇళ్ల నుండి ఉత్పత్తి అయిన తడి, పొడి చెత్తను వేరువేరుగా అందించాలన్నారు. స్వచ్ఛమైన, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ తహశీల్దార్ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టపర్తి నారాయణచార్యులకు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో శనివారం పద్మశ్రీ పుట్టపర్తి నారాయణ చార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పుట్టపర్తి నారాయణాచార్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతీయ సాహిత్యంలో ఆయన చేసిన కృషిని, జీవిత విశేషాలను ఈ సందర్భంగా అధికారులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తహశీల్దార్ జి. వెంకటేష్, డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అమరేంద్ర, గ్రామ రెవిన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడమే లక్ష్యం

**-పీఎన్జీ గ్యాస్ కనెక్షన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాల్సిన అవసరం ప్రతి ప్రభుత్వ శాఖ అధికారులపై ఉంటుందని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సూచించారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శనివారం హిందూపురం పట్టణంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివసిస్తున్న పైపుడ్ నేచురల్ గ్యాస్ లబ్ధిదారురాలు పి. సరస్వతి ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల కష్టాలను తగ్గించేందుకు పైపుల ద్వారా సరఫరా అయ్యే గ్యాస్ ఎంతో సురక్షితమైనదని, పొదుపుతో కూడుకున్నదని తెలిపారు. ఇంటి వద్ద గ్యాస్ వినియోగాన్ని పరిశీలించి, సిలిండర్లతో పోలిస్తే పిఎన్జీ వాడకం ఎలా ఉందని ఆరా తీశారు. గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికీ ఆధునిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, మిగిలిన అర్హులందరికీ త్వరతగతిన కనెక్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, తహశీల్దార్ జి. వెంకటేష్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ హారతి, సంబంధిత గ్యాస్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు 'జీరో వేస్ట్' కేంద్రాలుగా మారాలి" --జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## అన్నమయ్య జిల్లాను వ్యర్థ రహితంగా రూపొందించాలి

ప్రజా భూమి మదనపల్లి,

జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు వ్యర్థ రహిత కేంద్రాలుగా మారాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు అందరూ కలిసి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. శనివారం మదనపల్లి పట్టణంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా శుభ్రమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని తెలిపారు. ఈ నెలకు "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్" అనే అంశాన్ని ప్రభుత్వం నిర్ణయించిందని, దానికి అనుగుణంగా విద్యాసంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో వ్యర్థాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని, వాటిని సరైన విధంగా వేరు చేసి నిర్వహించకపోతే పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్, హానికర వ్యర్థాలను వేర్వేరు చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కాలేజీలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ బాటిల్స్,




క్యాంటీన్ వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని, ప్రతి సంస్థ తమకు సంబంధించిన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛ రథాల ద్వారా ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి, వాటికి బదులుగా నగదు లేదా వస్తువులు అందించే విధానం అమల్లో ఉందని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. పర్యాటక ప్రదేశాలు, అడవుల్లో చెత్త పారవేయడం వల్ల కాలుష్యం పెరుగుతోందని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా శుభ్రతను పాటించాలని సూచించారు. శుభ్రత ఒక రోజు కార్యక్రమం కాకుండా రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. విద్యార్థులు ఈ శుభ్రత సందేశాన్ని తమ కుటుంబాలకు, సమాజానికి తీసుకెళ్లి ప్రతి ఇంటిని కూడా జీరో వేస్ట్ కేంద్రంగా మార్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అధికారులు అందరూ కలిసి స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, డీఎల్‌డీఓ అమర్నాథ్ రెడ్డి, ఎంపీడీవో తాజ్ మసూద్, డిప్యూటీ ఎంపీడీవో భారతి, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండేళ్లవుతున్నా ఉద్యోగుల సమస్యలపై స్పందించరా?

## కేవలం ఒక్క డిఏ తోనే సరి పెడతారా? ఏఐఎఫ్ఇటిఓ జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి,రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ కేవలం ఒక్క డిఏ మినహా మిగిలిన ఏ సమస్యలను పరిష్కరించలేదని ఏఐఎఫ్ఇటిఓ(ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్) జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం రమణారెడ్డి కలసపాడులో మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఒకలా,ఎన్నికల తరువాత మరోలా వ్యవహరించి ఉద్యోగులను మోసం చేస్తున్న పాలకుల వైఖరి మారాలన్నారు. ప్రజా ప్రతినిధుల జీతాలు, అలవెన్సులు,విలాసాల విషయంలో అడ్డురాని ఆర్థిక పరిస్థితి,అహర్నిశలు పనిచేస్తున్న ఉద్యోగుల విషయానికి వచ్చేసరికి మాత్రం గుర్తుకు రావడం సమంజసం కాదన్నారు. మేనిఫెస్టోలోని మిగిలిన అంశాల అమలులో గుర్తుకురాని ఆర్థిక పరిస్థితి,అదే మేనిఫెస్టోలోని కేవలం ఉద్యోగుల సమస్యలు ప్రస్తావనకు వచ్చినప్పుడు మాత్రమే గుర్తుకు రావడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ కు ఆమోదయోగ్యమైన ప్రత్యామ్నాయం చూపుతామన్న హామీ ఏమైందో చెప్పాలన్నారు. వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలన్నారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో నెంబర్ 57ను వర్తింపజేసి వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి ఇంకెన్నాళ్లు పడుతుందో చెప్పాలన్నారు. టెట్ నిబంధన విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కానీ,స్పందించాల్సిన కేంద్ర ప్రభుత్వం కానీ పట్టీ పట్టనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. 12వ పిఆర్సీ ఏర్పాటు,30 శాతం మధ్యంతర భృతి ప్రకటన, పెండింగ్ డీఏ ల మంజూరు, వేలకోట్ల బకాయిల చెల్లింపులు, పెన్షనర్ల ఆర్థిక ప్రయోజనాల చెల్లింపులు,కారుణ్య నియామకాలు,కేజీబీవీలు, సమగ్ర శిక్ష, ఇతర విద్యారంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ తదితర దీర్ఘకాల పెండింగ్ సమస్యలపై రెండు మూడు నెలలుగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు,ధర్నాలు చేపడుతుంటే స్పందించాల్సిన పాలకుల నుండి కనీస స్పందన కరువైందన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి, ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో వీలైన వాటిని వెంటనే పరిష్కరించి, మిగిలిన వాటి పరిష్కారంలో స్పష్టమైన రూట్ మ్యాప్ ప్రకటించి, చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు. లేనియెడల ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు ఏకతాటి పైకి వచ్చి భారీ ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుట్టక తప్పదన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు

## పాఠశాలలు, కళాశాలల సమీపంలో డ్రగ్స్ విక్రయాలపై కట్టుదిట్టమైన నిఘా - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి,



జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, విద్యాసంస్థల సమీపంలో మాదకద్రవ్యాల ఉత్పత్తుల వినియోగం, అమ్మకాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాల నిర్వహణ కమిటీలు ఈ విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పాఠశాల సమయాల్లో మాత్రమే కాకుండా, స్కూల్ అవర్స్ ముగిసిన తరువాత కూడా విద్యార్థుల ప్రవర్తనపై ఉపాధ్యాయులు బాధ్యతతో పర్యవేక్షణ కొనసాగించాలి. యూనిఫార్మ్‌లో ఉన్న విద్యార్థులు మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు గమనించినట్లయితే, వారిని కౌన్సిలింగ్ చేయడంతో పాటు వారి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలి. తరగతి బోధనతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, మంచి అలవాట్ల పెంపుదలపై కూడా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ..ఈ సంవత్సరం జనవరి 01 నుండి మార్చి 28 వరకు జిల్లా మొత్తంలో 03 గంజాయి కేసులు పెట్టడం జరిగిందని 190 కేజీలు సీజ్ చేయడం జరిగిందని, 16 మంది నిందితులను గుర్తించి వారిలో 10 మంది అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం"ఆపరేషన్ వజ్ర ప్రహార్" పేరుతో 30 రోజుల పాటు నిరంతర మాదకద్రవ్యాల నిరోధక కార్యక్రమాన్ని ప్రారంభమైన తర్వాత జిల్లాలో సింథటిక్ డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడం, చిల్లర విక్రయ నెట్ వర్కులను నిర్మూలించడం, వాణిజ్య మరియు సరఫరాల గొలుసులను అంతరాయం కలిగించడం తదితర కార్యక్రమాలను ప్రత్యేక దాడులు మరియు గస్తీ చర్యలను మరింత వేగవంతం చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికను ఉపయోగించుకుని డ్రోన్ల ద్వారా మారుమూల ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను గుర్తించి వాటిని అరికట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈగల్ క్లబ్స్ ద్వారా జిల్లా లో ప్రతినెల స్కూల్లో, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలను విద్యాశాఖ, పోలీస్ శాఖ వారు సమన్వయం చేసుకొని అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా మరిన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం డ్రగ్స్ గంజాయి నేరం, డ్రగ్స్ వద్దు స్కిల్స్ ముద్దు, డ్రగ్స్ వద్దు బ్రో, వివిధ రకాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్,జిల్లా రవాణా శాఖ అధికారి, డీఈవో,జిల్లా అటవీ శాఖ అధికారి, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు , డి.ఎస్.పి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల ప్రయోజనాలకోసమే పెట్రోల్ , డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




ఇరాన్ - ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం పెట్రోల్ - డీజిల్ ధరల మీద పడకుండా ప్రధాని నరేంద్ర మోడీ జీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించింది...ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంశోభం కొనసాగుతున్నవేళ , భారత దేశ ప్రజల పై ఎటువంటి భారం పడకుండా నిరంతరం దేశ ప్రయోజనాలే అజెండా గా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూరదృష్టి నాయకత్వ పటిమ దేశ ప్రజలకు , రైతాంగానికి శ్రీ రామ రక్ష అని ఆమె తెలిపారు . యావత్ దేశం మొత్తం నరేంద్ర మోడీ ఆద్వర్యం లోని ఎన్డీఏ ప్రభుత్వం కి బాసట గా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

# కులవృత్తుల, చేతివృత్తుల కులాల అభివృద్ధికి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి?

## కె.జీవానందం, మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్

ప్రజాభూమిబ్యూరో అన్నమయ్య



ఆధునిక సమాజంలో కూడా ప్రభుత్వాలు కులవృత్తులు చేతివృత్తుల కులాల అభివృద్ధికి తోడ్పాటును, చేయూతనిచ్చి ఆదుకోవాలనే ధ్యేయంతో పనిచేయడం లేదని ఎ.పి వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవా నందం ఆవేదన వ్యక్తం చేశా రు.మచ్చుకు ఒక వడ్డెర కుటుంబాన్ని పరిశీలిస్తే మట్టి పని చేస్తూ,రాళ్ళుకొట్టుకుని భవననిర్మాణ కూలీపనులు చేసుకుంటూ జీవిస్తారు. వారి పూర్వీకులు కూడా అదేపని చేసుకుంటూ జీవిస్తున్నారు. వారి భవిష్యత్తు తరాలు కూడా భవన నిర్మాణ కార్మి కులుగానో రోజువారీ కూలీలు గానో మిగిలిపోయి తరతరా లుగా కూలీలుగానే జీవిస్తుంటే వారి కుటుంబాలు ఏవిధంగా అభివృద్ధి చెందినట్లు ప్రభు త్వం ఏవిధంగా వారి అభివృ ద్ధికి తోడ్పాటును,చేయూత నిచ్చినట్లని ఆయన వాపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో కులవృత్తులు చేతివృత్తులపై ఆధారనడి జీవిస్తున్న కుటుం బాలలో వెలుగులు చూడ డానికి ఎన్ని దశాబ్దాలు పడు తుంది? చేతివృత్తి దారులకు పనిముట్లు, కులవృత్తులకు ధోబీఘాట్ లు కల్పిస్తే ఎలా అభివృద్ధి చెందుతారు? వారికి మెరుగైన ఉన్నత విద్య, ఉన్న తోద్యోగాలు,ఉపాధి అవకాశా లు,రాజ్యాధికారం అవసరం లేదా?వారికి చట్టసభలలో ప్రవేశం వద్దా? వారి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయిం పు, నిధుల సమకూర్పు,రా జ్యాధికారంలో భాగస్వామ్యం అవసరం లేదా? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలు కులవృత్తులు చేతివృత్తుల కులాల అభివృ ద్ధికి తోడ్పాటును, చేయూత నిచ్చి ఆదుకోవాలనే ధ్యేయం తో పనిచేయడం లేదని అర్థ మౌతోందని. వృత్తి దారులకు పనిముట్లు, కులవృత్తుల వారికి ధోబీఘాట్ లు,ఐరన్ బాక్స్ లతో సరిపెడితే సరిపో దని హితవు పలికారు. ప్రభు త్వాలు వారికి రాజ్యాధికా రంలో భాగస్వాములనుచేసి, చట్టసభలలో ప్రవేశం కల్పించి, వారి జనాభా ప్రాతిపదికన బడ్జెట్టు కేటాయించి, ఆర్థిక చేయూతనందించి,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఓటుబ్యాం కుగానే చూడకుండా ఇవన్నీ చిత్తశుద్ధితో జరగాలని,ఓటు బ్యాంకుగా కాకుండా చిత్త శుద్ధితో వారి అభ్యు న్నతికి తోడ్పడాలని ఆయన ప్రభు త్వాన్ని కోరారు.

# ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల వేళ హైవే క్లీన్..

## భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు



ప్రజాభూమి, సిద్దవటం: ఒంటిమిట్ట కోదండ రామయ్య స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని హైవే రహదారిపై పేరుకుపోయిన చెత్తను, ముళ్ల పొదలను తొలగిస్తున్నట్లు సిద్ధవటం మండలం, శివుని పల్లె పంచాయతీ కార్యదర్శి సుధీర్ తెలిపారు. శివునిపల్లె వద్ద ఆయన మాట్లాడుతూ.. జేఎంజే కళాశాల నుండి మిట్టపల్లి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, పిచ్చి మొక్కలను క్లీన్ చేస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# మద్దిరేవుల సచివాలయం వద్ద చలివేంద్రం ఏర్పాటు

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల సచివాలయం నిత్యం అటు బూడిదగుంట పల్లె, కాకులవరం గ్రామ ప్రజలు సచివాలయం వస్తుంటారు. వేసవి కారణంగా దాహార్థి తీర్చే క్రమంలో మద్దిరేవుల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ , గ్రామ సచివాలయ సిబ్బంది సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మద్దిరేవుల గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి రజనీష్ రెడ్డి తెలిపారు. అంతేకాక గ్రామంలో ఉన్న పశువుల త్రాగు నీటి తొట్లను శుభ్రం చేసి నీటితో నింపారు. వేసవి తాపానికి పక్షులు కూడా ఇబ్బంది పడకూడదని మట్టి పాత్రల్లో నీరు పోసి భవనాలపై ఉంచారు. అనంతరం మద్దిరేవుల గ్రామంలోని రెడ్డివారిపల్లె నందు త్రాగునీటి బోర్లలో భూగర్భ జలాలు తగ్గిందన్న విషయం తెలుసుకొని అక్కడ త్రాగునీటి బోర్లను పరిశీలించారు దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. దీనితో గ్రామంలోని ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బూడిదగుంటపల్లె, కాకులవరం పంచాయతీ అభివృద్ధి అధికారి వేణుగోపాల్, మరియు ఏ ఎన్ ఎం విజయ కుమారి డి. ఏ జిలన్ బాషా, వెల్ఫేర్ హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# ఐపీఎల్ బెట్టింగులపై ఎస్సై జి శోభ హెచ్చరిక

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య



ఐపీఎల్ ప్రారంభం నేపథ్యంలో మండల ఎస్సై జి శోభ యువతకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. క్రికెట్‌ను వినోదంగా మాత్రమే ఆస్వాదించాలే గానీ, బెట్టింగుల మోజులో పడకూడదని సూచించారు. ఇటీవల యువత బెట్టింగుల వల్ల ఆర్థికంగా, మానసికంగా నష్టపోతూ జీవితాలను కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. అలాంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఎవరైనా క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. లక్కిరెడ్డిపల్లి ప్రాంతంలో బెట్టింగులపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సరైన మార్గంలో నడవాలని ఎస్సై సూచించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య



మండల కేంద్రంలోని రెడ్డివారి పల్లి పంచాయతీ నందివాండ్లపల్లి లో శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.ఏం.డి. షఫీ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉచిత పశువైద్య శిబిరాన్ని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్, మార్కెట్ చైర్మన్ షఫినాయక్ ప్రారంభించారు. అనంతరం యనమల మోహన్ మాట్లాడుతూ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఉచిత పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కాబట్టి పశు వైద్య శిభిరాన్ని, ప్రభుత్వం పశువులకు ఉచితంగా అందించే మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్, మార్కెట్ చైర్మన్ షఫినాయక్, క్లస్టర్ కన్వీనర్ శంకారపు జయరాం, మద్దిరేవుల సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిన దేవానంద రెడ్డి, పశు వైద్య అధికారి బెనర్జీ, మార్కెట్ కమిటీ మెంబర్ కృష్ణయ్య, టిడిపి నాయకులు సిద్దక వెంకట్రాంరెడ్డి, బాలే పెద్ద రెడ్డెయ్య యాదవ్, బాబు, డీలర్ అన్వర్ భాష, మసూద్, అహ్మద్, అనిల్, నాగేశ్వర, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వేణుగాన అలంకారంలో కోదండరామయ్య దర్శనం!



ప్రజాభూమి, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం ఉదయం స్వామివారు వేణుగాన అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. త్రేతాయుగపు రాముడు, ద్వాపరయుగపు కృష్ణుడి రూపంలో పిల్లనగ్రోవి ధరించి మురళీధరునిగా కొలువుదీరడం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. మంగళవాయిద్యాలు, వేదమంత్రాల ఘోష నడుమ స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా సాగింది. ఈ వేడుకలో కేరళ వాయిద్య విన్యాసాలు, భజన బృందాల సంకీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏకశిలా నగరం 'గోవింద' నామస్మరణతో ప్రతిధ్వనించగా, భక్తులు తమ ఇళ్ల ముందు నీరాజనాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. రెండవ రోజు భక్తులతో కోదండ రామాలయం కిక్కిరిసింది.

# సిద్ధవటంలో 'స్వచ్ఛ రథం' ప్రారంభం

## పాత సామాన్లకు బదులుగా నిత్యవసర సరుకులు!



ప్రజాభూమి, సిద్ధవటం: ప్రజల వద్దకే వచ్చి పాత వస్తువులను కొనుగోలు చేసి, ప్రతిగా నిత్యవసర సరుకులను అందించే 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని వైఎస్ఆర్ జిల్లా సిద్ధవటంలో శనివారం టిడిపి నేతలు ప్రారంభించారు. సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, మండల అధ్యక్షులు రాజశేఖర్ ఈ నూతన రథాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని 18 గ్రామాల్లో ఈ రథం పర్యటిస్తుందని తెలిపారు. ఇళ్లలో ఉండే పాత ఇనుము, ప్లాస్టిక్, పుస్తకాలు, పాత ఎలక్ట్రానిక్ వస్తువులను సేకరించి, వాటికి బదులుగా సబ్బులు, ఉల్లిపాయలు, ఉప్పు, చక్కెర వంటి నిత్యవసర వస్తువులను అక్కడికక్కడే పంపిణీ చేస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఇలాంటి వినూత్న పథకాలను ప్రోత్సహిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సోమశేఖర్, డిప్యూటీ ఎంపీడీవోలు మెహతాబ్ యాస్మిన్, రవిచంద్ర, సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపదతో కుటుంబ ఆర్థిక అభిరుద్ధి ఉచిత పశు వైద్య శిబిరంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :




గ్రామాల్లోని పాడి పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, రైతులకు అండగా నిలిచేందుకు ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలి ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స చేయించుకోవాలని ఏఎంసీ చైర్మన్ సుప్రజ సూచించారు వ్యాధులను ముందే గుర్తిస్తే పశువుల ప్రాణాలను కాపాడటమే కాకుండా, పాల దిగుబడి పెరిగి రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుంది. శిబిరానికి వచ్చిన పశువులకు నిపుణులైన ఏడి చంద్ర శేఖర్ , వెంకటేశ్వరా రావు డాక్టర్లచే ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి ఉచిత వైద్య సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలి. పశుపోషణలో శాస్త్రీయ పద్ధతులను పాటించి లాభాలు గడించాలి... కార్యక్రమంలో ఏపీ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శెట్టెం ప్రతాప్ ,కలసపాడు మండల టీడీపీ నాయకులూ , బీజేపీ , జనసేన , మార్కెట్ కమిటీ సిబ్బంది , అధికారులు ,రైతులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 

ఆదివారం 29 మార్చి 2025

## సరస్వతీ పుత్ర పద్మశ్రీ డా. పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్



ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

తెలుగు సాహితీకారులలో అగ్రగణ్యుడు, బహుబాషా కోవిదుడు పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతిని, జిల్లా పోలీసు కార్యాలయం నందు శనివారం ఘనంగా నిర్వహించగా, జిల్లా ఎస్పీ హాజరై పుట్టపర్తి నారాయణాచార్యులు చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... పుట్టపర్తి నారాయణాచార్యులు తెలుగు భాషా అభివృద్ధికి చేసిన కృషి అమోఘమని, ఆయన రచనలు సాహిత్యానికి విలువైన సంపదగా నిలిచాయని అన్నారు. ఆధునిక మహాకావ్యంగా పలువురు పండితులు అభివర్ణించే శివతాండవ కావ్యం సృష్టికర్త, తెలుగు సాహితీకారులలో అగ్రగణ్యుడు, బహుబాషా కోవిదుడు పుట్టపర్తి నారాయణాచార్యులు అని కొనియాడుతూ, ఆయన పధ్నాలుగు సంవత్సరాల వయసులోనే 'పెనుగొండ లక్ష్మి' అనే పద్యకావ్యాన్ని రచించారని, ఈ కావ్యం విద్వాన్ పరీక్షకు సైతం ప్రభుత్వం వారిచే పాఠ్యగ్రంథంగా ఎన్నిక కాబడటం విశేషమన్నారు. ఒక వ్యక్తి 15 భాషలను నేర్చుకోవటమే కాకుండా వాటన్నిటిలో పాండిత్యాన్ని పొందటం చాలా అరుదైన, అసాధ్యమైన విషయం. అట్టి అసాధ్యమైన విషయాన్ని సుసాధ్యం చేసిన వ్యక్తి, మహామనీషి, బహుభాషాకోవిదుడు, 'సరస్వతీ పుత్రుడు' శ్రీ పుట్టపర్తి నారాయణా చార్యులు. ఈయన 140 పైగా గ్రంధాలు రచించారు. అందులో నవలలు, నాటకాలు, కావ్యాలు, సాహిత్య విమర్శనము, చారిత్రక రచనలు మొదలైనవి ఉన్నాయి. ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, డి.సి.ఆర్.బి. సిఐ మనోహర్, క్రైమ్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర రావు, పిజిఆర్ఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్, ఆర్.ఐ. లు వీరేశ్, చంద్రశేఖర్, పోలీసు కార్యాలయ ఏ.ఓ శ్రీమతి నాగ భుషనమ్మ, ఎస్సైలు, డిపిఓ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓం శాంతి ఆలయం అభివృద్ధి కోసం తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని కలసిన ప్రతినిధులు



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట పంచాయతీ పరిధిలోని ఓం శాంతి ఆలయం ప్రతినిధులు తుడా కార్యాలయంలో తుడా ఛైర్మన్, టీటీడీ ఎక్స్-ఆఫీషియో సభ్యుడు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి, ఆలయ అభివృద్ధి కోసం వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. వారికి స్పందించిన డాలర్స్ దివాకర్ రెడ్డి , మల్లం గుంట పంచాయతీతో పాటు చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓం శక్తి టెంపుల్ జిల్లా అధ్యక్షుడు గంగాధరం, వైస్ ప్రెసిడెంట్ ఉమాపతి ఎం. సుబ్రహ్మణ్యం మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీలమ్మ ఆధ్వర్యంలో మందులు ,మినరల్స్ ఫుడ్స్ పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలోని స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీలమ్మ, మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతోనే అరికట్టడానికి సాధ్యమవుతుందని చెప్పడం జరిగింది. హెచ్ ఐ వి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు




ఉపయోగించి రక్షించవచ్చు అని చెప్పడం జరిగింది. ఆర్ట్ మందులు ఎలా వాడలో చెప్పడం జరిగింది. అలానే 30 మంది వ్యాధి గ్రహస్తులకు మరియు గర్భిణీ స్త్రీలు పిల్లలు కు న్యూట్రిషన్ పౌడర్, విటమిన్ మందులు , మినరల్స్ ఫుడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్,డి ఆర్ ఎస్. సి కౌన్సిలర్ ఉష, ఆర్ట్ కౌన్సిలర్ రాధిక, మరియు స్టెప్స్ సంస్థ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి కొత్తపేట సీతాలమ్మ గుడి దగ్గర బియన్ కండ్రిగ తొట్టంబేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య చేతులమీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది




ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు

పట్టణంలో కొత్తపేట సీతాలమ్మ భక్త బృందం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించి పుచ్చకాయలు ప్రజలకు ఇవ్వటం జరిగింది సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య మాట్లాడుతూ ఎండాకాలం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వలన ప్రజలు జాగ్రత్తగా పాటించాలి పట్టణంలో చలివేంద్రాలు ఎక్కువగా ప్రారంభించాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో భక్తి బృందం సీతాలమ్మ గుడి ప్రెసిడెంట్ పాలమంగళం రవి ఆర్గనైజర్ అత్తించేరే నాదముని అశోకు ప్రకాష్ కత్తి రవి పోలీస్ హేమంత్ సాయన్న చంద్రారెడ్డి హరి వెంకటసుబ్బయ్య మహేష్ రావు వెంకటాద్రి నాయుడు పోలీస్ బాల గురవయ్య జాజాల మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## పులి మస్తాన్ పదో వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

పులి శ్రీకాంత్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో తన తండ్రిగారైన దళిత జాతి ముద్దుబిడ్డ పులి మస్తాన్ 10 వ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నందు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు శ్రీకాళహస్తీశ్వర పాలకమండలి మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనామల గురవయ్య, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య, అఖిల భారత విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మునిచందు, మరియు ప్రముఖులు ప్రభాకర్ రెడ్డి అడ్వకేట్, దారా పాండు, గణేష్ అడ్వకేట్, గుండాల బాబు, శంకర్ ఆర్ఎంపీ డాక్టర్, కొప్పల సుబ్రహ్మణ్యం అడ్వకేట్ అల్లం మణి, లాలు బాయ్, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

- "బెట్టింగ్ ఎప్పుడూ నష్టమే -- చివరికి జీవితాన్ని, కుటుంబాన్ని, భవిష్యత్తును కూల్చేస్తుంది!"
- బెట్టింగ్ కంటే జీవితాన్ని ప్రేమించండి -- మీ కుటుంబాన్ని కాపాడుకోండి! - జిల్లా ఎస్పీ తుషార్ డూడి



ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు

దేశంలో ఐపీఎల్ క్రికెట్ ప్రారంభమైన నేపథ్యంలో, బెట్టింగ్ కార్యకలాపాలు పెరిగే అవకాశముండటంతో బెట్టింగ్ కు పాల్పడే వారిపై మరియు బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ, చిత్తూరు జిల్లా ఎస్పీ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ముఖ్యమైన హెచ్చరికలు చేశారు. ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ... క్రికెట్ అనేది భారతదేశంలో ఒక ఆట కంటే ఎక్కువ, ఇది ఒక భావోద్వేగం, ఒక సంస్కృతి. కానీ ఈ ఆటను ఆస్వాదించడం ఒకటైతే, దానిపై బెట్టింగ్ చేయడం మరొకటి. బెట్టింగ్ అనేది ఒక వినోదం కాదు, అది ఒక వ్యసనం, ఒక విష చక్రం, ఇది జీవితాలను నాశనం చేస్తుంది. బెట్టింగ్ వల్ల అనేక మంది ఆర్థికంగా నష్టపోయి, అప్పుల ఊబిలో పడుతూ, కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. కొన్ని కేసుల్లో తీవ్ర ఒత్తిడితో బెట్టింగ్‌లో భారీగా నష్టపోయిన వారు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లా పోలీసులు క్రికెట్ బెట్టింగ్ నిర్వహించే గ్యాంగ్‌లపై ప్రత్యేక నిఘా పెట్టారని, అటువంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. బెట్టింగ్ నిర్వహణ, ప్రోత్సాహించడం లేదా పాల్గొనడం నేరం అని హెచ్చరిస్తూ, బెట్టింగ్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు- ప్రజలందరూ క్రికెట్‌ను కేవలం ఒక క్రీడగా ఆస్వాదించాలి, కానీ బెట్టింగ్ మాయలో పడకూడదని ఎస్పీ గారు సూచించారు. క్రికెట్ చూసే ప్రతి ఒక్కరూ ఆటను ఆస్వాదించాలి, కానీ కొందరు దీన్ని అవినీతిమయమైన డబ్బు ఆడించే ఆటగా మార్చుకున్నారు. మ్యాచ్‌లో ఏ జట్టు గెలుస్తుందో, ఏ ఆటగాడు ఎంత స్కోరు చేస్తాడో, ఏ బౌలర్ వికెట్లు తీయగలడో అంటూ చిన్న మొత్తాలతో ప్రారంభమైన బెట్టింగ్, చివరకు అన్నీ కోల్పోయే స్థాయికి తీసుకెళ్తుంది. ఆర్థిక నష్టాలతో కుటుంబ జీవితాన్ని నాశనం చేసుకోవడం కాకుండా, బాధ్యతాయుతంగా జీవించాలని కోరారు. అధిక మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మి బెట్టింగ్ మాఫియా వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, బెట్టింగ్ ముఠాల చేతిలో మోసపోయిన వారు ఫిర్యాదు చేస్తే నిందితులపై కేసు నమోదు చేస్తామన్నారు. బెట్టింగ్ సంబంధిత సమాచారం అందించిన వారి గోప్యతను కాపాడుతామని, నేరస్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న లేదా ప్రోత్సహిస్తున్న ఎవరి గురించి అయినా సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 లేదా చిత్తూరు పోలీస్ వాట్సాప్ నంబర్ 9440900005 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# అమర హాస్పిటల్‌లో గుండె వ్యాధులకు అత్యాధునిక సాంకేతిక పరికరాలతో కార్డియాలజీ సేవలు



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

గుండె వ్యాధులకు గుడ్‌బై... అమరా హాస్పిటల్‌లో అత్యాధునిక కార్డియాలజీ సేవలు, అందించనున్నారు. ప్రజా ఆరోగ్య సేవల విస్తరణలో భాగంగా అమరా హాస్పిటల్ గుండె సంబంధిత వైద్య సేవల్లో కీలక ముందడుగు వేసింది. అత్యాధునిక సాంకేతిక పరికరాలు, నిపుణుల వైద్య బృందంతో హృదయ రోగుల కోసం సమగ్ర చికిత్సలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు హాస్పిటల్ వర్గాలు వెల్లడించాయి. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శివ కృష్ణ మాట్లాడుతూ, తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో కార్డియాలజీ విభాగం మాజీ అధిపతి, మాజీ డీన్‌గా విశేష అనుభవం కలిగిన ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజశేఖర్ అమరా హాస్పిటల్‌లో వైద్య సేవలు అందించడం, అమరాకి,గర్వకారణమని తెలిపారు. అనుభవాగ్నులు అయిన డాక్టర్ల రాకతోహాస్పిటల్‌లో గుండె సంబంధిత వైద్య సేవలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. డాక్టర్ రాజశేఖర్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్‌గా బాధ్యతలు స్వీకరించడం ద్వారా, అత్యవసర గుండెపోటు చికిత్సలు, అంజియోగ్రామ్, అంజియోప్లాస్టీ వంటి కీలక సేవలు నిపుణుల పర్యవేక్షణలో అందుబాటులోకి వచ్చాయని వివరించారు. అధునాతన నిర్ధారణ పరికరాలు, సమయోచిత చికిత్స విధానాలతో రోగులకు మెరుగైన ఫలితాలు అందించడమే లక్ష్యమని చెప్పారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలితో గుండె జబ్బులు పెరుగుతున్న నేపథ్యంలో, తక్షణ చికిత్స అత్యంత అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో 24 గంటల అత్యవసర సేవలు, ప్రత్యేక హృదయ సంరక్షణ విభాగం, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో అమరా హాస్పిటల్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటివరకు గుండె సంబంధిత చికిత్సల కోసం హైదరాబాద్, చెన్నై వంటి పెద్ద నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా, ఇప్పుడు అదే స్థాయి సేవలు స్థానికంగా అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించనుంది. తక్కువ సమయంలో, సమీపంలోనే నాణ్యమైన వైద్యం పొందే అవకాశం కలగడం ఈ ప్రాంత ప్రజలకు ముఖ్యమైన పరిణామంగా భావిస్తున్నారు. హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో, నాణ్యమైన వైద్య సేవలను అందించడం తమ లక్ష్యమని, ముఖ్యంగా గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే విధంగా సేవలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ వెంకట శివ కృష్ణ, డాక్టర్ నౌషాద్, డాక్టర్ ఖ్వాజా ఉబేదుల్లా షేక్, సిబిఓ వేణుగోపాల్, విజయ్, పిఆర్ఓ మునినాదం తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం సీతారాముల కళ్యాణం...!

- హనుమంతీశ్వర ఆలయంలో కన్నుల పండువగా వేడుకలు
- సిద్ది రాజు కండ్రిగలో భక్తిశ్రద్ధలతో 'హరినామ సంకీర్తన'
- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి :పిచ్చాటూరు

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మండలంలోని సిద్దిరాజు కండ్రికలో శ్రీ లక్ష్మీ గణపతి హనుమంతీశ్వర ఆలయం లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఉదయం 10 గంటలకు సీతారామచంద్రమూర్తులకు విశేష అభిషేకాలు, నూతన వస్త్రాలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. అనంతరం 11 గంటలకు శాస్త్రోక్తంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మధ్యాహ్నం భజన కార్యక్రమాలతో భక్తి పారవశ్యం నెలకొనగా, మధ్యాహ్నం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. అనంతరం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అంతకుముందు ఉదయం నుండి హరినామ సంకీర్తన గురువులు లోకేష్ దాన్, శివకుమార్ దాన్ బృందం చేపట్టిన సంకీర్తనలు గ్రామస్తులను మైమరిపించాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త జ్యోతి రాజు స్వయంగా పర్యవేక్షించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపాకటాక్షాలు పొందారు.



## వైభవంగా ప్రాణయోగ ఆశ్రమంలో శ్రీరామనవమి వేడుకలు

**"ఓం నమో శ్రీరామ ఓం" శ్రీరామ జపంతో 1000 మంది భక్తులు**



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం మండలంలోని కొత్త కండ్రిగ సమీపం లో ఉన్న ప్రాణ యోగ ఆశ్రమంలో ఆశ్రమం వ్యవస్థాపకులు కైలాస్ గురూజీ ఆధ్వర్యంలో శ్రీరామనవమి పురస్కరించుకుని భక్తులు భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రాణ యోగ ఆశ్రమం లో 1000 మంది రామ భక్తులతో" ఓం నమో శ్రీ రామ ఓం" శ్రీరామ జపంతో ఏకధాటిగా చేతులు కలిపి కైలాస్ గురూజీ రామ జపం పట్టించారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు భక్తి శ్రద్ధలతో రామ జపం నిర్వహిస్తున్నట్టు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. శ్రీరామ భక్తులందరికీ నిత్య అన్నదాన వితరణ చేశారు.



## నియోజకవర్గ అభివృద్ధి కోసం సీనియర్ ఎమ్మెల్యేలతో చర్చించడం జరిగింది: ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

అమరావతిలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మన పార్టీ సీనియర్ నాయకులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రాజమండ్రి ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి , ఇతర సహచర ఎమ్మెల్యేలతో ఆత్మీయంగా భేటీ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ అంశాలు మరియు నియోజకవర్గాల అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై చర్చించుకున్నాము. వారి అనుభవం, అమూల్యమైన సూచనలు ప్రజా సేవలో మరింత సమర్థవంతంగా ముందుకు సాగేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయి. సీనియర్ నాయకులతో ఎమ్మెల్యేలతో నియోజవర్గ సమస్యలపై దీర్ఘంగా చర్చించడం జరిగింది.

## పిచ్చాటూరులో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటన

- ఉదయం 9 గంటలకు టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే
- శ్రీ కాళహస్తి కూడలిలో టీడీపీ జెండా ఆవిష్కరణ, అన్నదానం
- ఏఎంసీ మాజీ ఛైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి: పిచ్చాటూర్

పిచ్చాటూరులో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఏఎంసీ మాజీ ఛైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి వెల్లడించారు. ఉదయం 9.00 గంటలకు పిచ్చాటూరు లోని శ్రీ కాళహస్తి కూడలి వద్దకు ఎమ్మెల్యే చేరుకొని తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించనున్నారు. తదుపరి ప్రజలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇలంగోవన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమం లో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరడమైనది.

## శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానముకు సంబందించి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా దేవస్థానశీ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా వారిపై చర్యలు



ప్రజాభూమి ప్రతినిధి:శ్రీకాళహస్తిటౌన్

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయు లింగేశ్వర స్వామి అమ్మవారి దేవస్థానం లో ఆ విధముగా తేది. 26.03.2026 న గుర్తు తెలియని మహిళ సామాజిక మాధ్యమాలలో దేవస్థానము గురించి తప్పుడు సమాచారమును ప్రచారము చేస్తూ, దేవస్థాన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా ప్రవర్తించినందున సదరు మహిళ పై పోలీసు శాఖ వారి ద్వారా కేసులు నమోదు చేయడం జరిగినది. ముఖ్యముగా తెలియచేయునది ఏమనగా, శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానముకు సంబందించి సామాజిక మాధ్యమాల ద్వారా ఎటువంటి తప్పుడు సమాచారమును ప్రచారము చేసిన వారి పై భవిష్యత్తులో కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు గైకొనబడునని తెలియచేయడమైనది. మరియు భక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చు ఇటువంటి తప్పుడు సమాచారమును నమ్మవద్దని ప్రజలకు శివయ్య భక్తులకు ముఖ్యముగా కోరుతున్నాము.

# కార్మిక సమస్యలపై కళ్ళు మూసుకున్న స్విమ్స్ యాజమాన్యం

## 30వ రోజుకు చేరుకున్న కార్మికుల పోరాటం!

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి
స్విమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన నిరసన దీక్షలు నేటికి 30వ రోజుకు చేరుకున్నాయి. నెల రోజులుగా కార్మికులు ఎండనక, వాననక రోడ్డు పైనే ఉండి పోరాడుతున్నా, స్విమ్స్ యాజమాన్యం మాత్రం కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని మొండి వైఖరిని ప్రదర్శించడం అత్యంత విచారకరం. అధికారుల నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ శనివారం నాటి దీక్షా శిబిరంలో కార్మికులు వినూత్నంగా నిరసన తెలిపారు. "ఓ ఏడుకొండలవాడా వేంకటరమణా.. ఈ యాజమాన్యం మనసు మార్చి మా సమస్యలను తక్షణమే పరిష్కరించు" అంటూ స్వామివారికి మొరపెట్టుకోవడం వారి ఆవేదనకు అద్దం పడుతోంది. ఈ సందర్భంగా సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి మరియు



యూనియన్ నేత గోపి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ.. స్విమ్స్ మరియు టీటీడీ యాజమాన్యాలు కార్మికుల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. 30 రోజులుగా కార్మికులు రోడ్డున పడి ఆవేదన చెందుతుంటే, కనీసం పట్టించుకోకుండా చోద్యం చూడటం అధికారుల అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. యాజమాన్యం ఇప్పటికైనా తన మొండి పట్టుదలను వీడాలని, లేనిపక్షంలో వచ్చే నెల 1వ తేదీ నుండి కార్మికులందరూ సమ్మెలోకి వెళ్లాల్సి ఉంటుందని, ఆ పరిస్థితిని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. కార్మికులకు తక్షణమే వేతనాలు పెంచాలని, శానిటేషన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, వారిని వార్డుబాయ్‌లుగా గుర్తించాలని గట్టిగా డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన పోరాటం విజయవంతం అయ్యే వరకు సిఐటియు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని వారు స్పష్టం చేశారు. టీటీడీ మరియు స్విమ్స్ యాజమాన్యాలు కార్మికుల శ్రమను దోచుకుంటూ వారిని ఇబ్బందులకు గురిచేయడం తగదని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ సమస్యకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని, "ఐక్యంగా పోరాడి మా హక్కులను సాధించుకుంటాం" అని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూరి, మారి ముత్తు, పి. వెంకటేష్, బాలకృష్ణ, జయమ్మ, సుభాషిని, వానమ్మ, బి. వెంకటేష్, మునేంద్ర, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో వేగవంతంగా క్లెయిమ్ ల పరిష్కారం

### జిల్లాలో 15,78,617 మంది ఓటర్లు - బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలి-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
ఇప్పటి వరకు జిల్లాలో 15,78,617 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ కాన్ఫరెన్స్ హాలు నందుజిల్లాలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మరణించిన వారిని జాబితా నుండి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించ వచ్చునని తెలిపారు. జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్ ల పరిధిలో బి ఎల్ ఓ లకు ఈ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం దశలవారీగా నిర్వహించుచున్నామని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ బిఎల్ఏ ద్వారా పరిశీలించ వచ్చునని తెలిపారు. దీనితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మరణించిన వారి వివరాలను బిఎల్ఓ లకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. సంబంధిత బిఎల్వోలు 76% మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు ఈ తేదీ నాటికి జిల్లాలో 7 నియోజకవర్గంలో కలిపి 15,78,617 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 18 సం. ల వయసు పూర్తి చేసి నూతనంగా ఓటరు గా నమోదు చేసే ప్రక్రియ సంతృప్తికరంగా కొనసాగుతున్నదన్నారు. జిల్లాలో 7 రోజుల కంటే ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫార్ములు చాలా తక్కువగా ఉన్నాయని,



రోజూ6 వచ్చే కొత్త దరఖాస్తులను అదే రోజున ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లాగిన్‌కు పంపిస్తున్నట్లు వెల్లడించారు. నగరి: 35 ఫార్ములు పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త సిబ్బంది నియామకానికి అనుమతి కోరుతూ జజుూ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించారు. అనుమతి వచ్చిన వెంటనే పరిష్కరిస్తారు.చిత్తూరు: కేవలం 11 ఫార్ములు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.అధికారులు ప్రతిరోజూ పరిస్థితిని సమీక్షిస్తూ రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉన్నామని తెలిపారు. ఏప్రిల్ 15 తర్వాత ఈ ప్రక్రియ మరింత వేగవంతం కానుందని భావిస్తున్నారు. బూత్ లెవల్ ఆఫీసర్లు కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో దరఖాస్తుల పరిశీలన, పత్రాల ధృవీకరణ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఓటర్ల జాబితాలో అనవసర తొలగింపులు జరగకుండా చూడడం, మొత్తం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం ప్రధాన ఉద్దేశ్యంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులుగా టి.డి.పి -- సురేంద్ర కుమార్, బి.జె.పి -- అట్లూరి శ్రీనివాసులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ -- ఉదయం కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ -- పరదేశి, సి.పి.యం -- గంగరాజు, జనసేన -- యశ్వంత్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజేంద్ర, అలాగే ఎన్నికల విభాగ సిబ్బంది మనోజ్ కుమార్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీ ఇన్చార్జిలు మరియు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహం తనిఖీ -- పరిశుభ్రత, పచ్చదనంపై కఠిన ఆదేశాలు

### విద్యార్థినుల ఆరోగ్యం, శుభ్రమైన వాతావరణం కోసం అధికారుల ప్రత్యేక దృష్టి

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సామాజిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని మండల అభివృద్ధి అధికారిణి వెంకటరత్నమ్మ అధికారులు సాసా కార్యక్రమంలో భాగంగా సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ హాస్టల్‌లోని సౌకర్యాలు, పరిశుభ్రత, విద్యార్థినుల జీవన విధానంపై సమగ్రంగా పరిశీలించారు.హాస్టల్ ప్రాంగణం, గదులు, వంటగది, త్రాగునీటి సదుపాయాలు వంటి అంశాలను పరిశీలించిన అధికారులు పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రత,




శుభ్రమైన పరిసరాలు అత్యవసరమని తెలిపారు.అలాగే హాస్టల్ పరిసరాల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం తప్పనిసరి చేయాలని సూచించారు. విద్యార్థినుల్లో పర్యావరణంపై చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ సిబ్బంది విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం, సురక్షిత వసతి కల్పించడంతో పాటు, ప్రతిరోజూ శుభ్రత పనులు నిర్వహించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు

# కూతురిని చంపిన కేసులో నిందితురాలు తల్లి అరెస్టు

ప్రజాభూమి ప్రతినిధి: సత్యవేడు
తిరుపతి జిల్లా సత్యవేడు పోలీస్ స్టేషన్లో నమోదైన కూతురుని చంపిన కేసులో నిందితురాలు తల్లి హేమావతి(28) ని స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. శనివారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ మురళి నాయుడు అధ్యక్షతన నిందితురాలు హేమావతిని మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా తల్లి స్వయాన నవశిశువును చంపిన కేసుకు సంబంధించిన వివరాలను సీఐ మురళి నాయుడు వెల్లడించారు. నరసరాజు అగ్రహారం పంచాయతీ పరిధిలోని పద్మప్రియ ఇంటి సముదాయంలో మొదటి అంతస్తులు వెంకటేష్, హేమావతి దంపతుల కుటుంబం నివసిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆరు నెలల క్రితమే తమిళనాడు, గుమ్మడి పూండి తాలూకా చిన్నబొమ్మాజీ గుంట గ్రామం నుంచి బతుకుతెరువు కోసం ఇక్కడికి వచ్చి చేరారు.నిందితురాలు హేమావతి భర్త వెంకటేశు సమీపంలోని సిమెంటు ఇటుకల తయారీ కేంద్రంలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో పద్మప్రియ గృహ సముదాయంలోకి వచ్చిన ఒక నెల కంత ఆడబిడ్డ జోవిక జన్మించింది. అయితే కూతురు జన్మించిన తర్వాత తల్లి హేమావతి ప్రవర్తనలో మార్పు వచ్చింది.అధికమైన కోపం పని ఒత్తిడి పెరిగిపోవడం,తరచూ కూతురు ఏడవడం వంటివి చోటు చేసుకోవడంతో భర్త వెంకటేశు ఏది చెప్పిన ఇంట్లో ఉన్న పాత్రలను పగలగొడుతూ వచ్చింది.పైగా కూతురు జోవిక జన్మించిన మొదలు ఏడుస్తూనే ఉండడంతో తల్లి విరక్తి చెందడంతోపాటు ఎందుకు పుట్టించుకున్నామా అంటూ బాధపడుతూ వచ్చింది.దీనిపై మానసిక శాంతి లోపించడంతో తల్లి కోపిష్టిగా మారిపోయింది.ఎలాగైనా కూతుర్ని వదిలించుకోవాలని మనసులో డిసైడ్ అయిపోయింది. కూతురుని ఎక్కడైనా వదిలేసి వచ్చేయ్ అంటూ



పలుసార్లు భర్తకు చెప్పిన వినిపించుకోలేదు. పక్కనున్న కుటుంబాల సైతం హేమావతి ప్రవర్తనను గమనించి మందలించి వెళ్లేవారు.ఈ నేపథ్యంలోనే కోపోద్రిక్తులైన తల్లి హేమావతి 2026 మార్చి 26వ తేదీన ఉదయం ఏడు గంటల సమయంలో భర్త వెంకటేశు పనికి కూడా వెళ్లిపోవడంతో కూతురు ఏడుస్తూ ఉండడంతో కోపం విపరీతంగా పెరగడంతో ఇంట్లోనే బెడ్ పై పడుకున్న కూతురు జ్యోవిక ముక్కు, నోరు అదిమిపెట్టి మూసి ఉంచడంతో చంపేసింది. దీనిపై భర్త వెంకటేష్ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి కేసు నమోదు చేయడం జరిగింది. కేసు విచారణను సీఐ మురళి నాయుడు చేపట్టారు. గ్రామ పెద్దలు కొందరు హేమావతిని పోలీస్ స్టేషన్ కు పిలుచుకొని రావడంతో మార్చి 27వ తేదీన రాత్రి 8 గంటల సమయంలో నిందితురాలను అరెస్టు చేశారు. తమిళనాడు తిరువల్లూరు జిల్లా నెమలిచేరి గ్రామానికి చెందిన హేమావతితో 7 సంవత్సరాల క్రితం వెంకటేష్ కు వివాహం జరిగింది.కొంతకాలం అమ్మ ఇంట్లోనే వీరు నివసించిన తర్వాత భర్త వెంకటేశు స్వగ్రామమైన చిన్నబొమ్మజిగుంట గ్రామానికి తరలి వెళ్లి కాపురం పెట్టారు.తదుపరి ఎన్ ఆర్ అగ్రహారం గ్రామంలోకి వచ్చి చేరారు. కూతురిని చంపేస్తే మన శాంతితో ఉండవచ్చు నన్న ఒక ఏకైకకారణంతోనే ఉద్దేశపూర్వకంగా కూతురిని తల్లి చంపేసినట్టు విచారణలో తేలిందని ఈ సందర్భంగా సిఐ మురళి నాయుడు స్పష్టం చేశారు. అరెస్టు చేసిన నిందితురాలు హేమావతిని కోర్టులో హాజరుపరచుగా రిమాండ్ విధించినట్టు ఆయన చెప్పారు.ఈ సమావేశంలో స్థానిక ఎస్సైలు సాయినాథ్ చౌదరి,లావణ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేద్దాం

### నాయుడుపేటలో టిడ్కో గృహాల ప్రారంభోత్సవం -కొండేపాటి గంగాప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి :నాయుడుపేట
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పేదవానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగాప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ నెల 30న నాయుడుపేట మండలం బిరదవాడలో నిర్వహించనున్న టిడ్కో గృహాల ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. ఈ నేపథ్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గానికి చెందిన అన్ని మండలాల అధ్యక్షులు, కార్యకర్తలతో శనివారం నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. నెలవల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొండేపాటి గంగాప్రసాద్ హాజరై పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొండేపాటి గంగాప్రసాద్ మాట్లాడుతూ, టిడ్కో గృహాల ప్రారంభోత్సవం రాష్ట్ర స్థాయి ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, ముఖ్యమంత్రి మన ప్రాంతానికి రావడం గర్వకారణమని తెలిపారు. ఈ సభను ఘనంగా నిర్వహించి ప్రభుత్వ సంకల్పాన్ని ప్రజల్లో మరింత బలంగా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఇదే సమావేశంలో ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా పార్టీకి సేవలందిస్తున్న కొండేపాటి గంగాప్రసాద్ చట్టసభలోకి అడుగుపెట్టాలనే నాయకులు, అభిమానుల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. దీనికి స్పందించిన కొండేపాటి గంగాప్రసాద్, తెలుగుదేశం పార్టీపై తనకు అపారమైన అభిమానం ఉందని, పార్టీకి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని, అయితే ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.



# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు కట్టుదిట్టమైన బందోబస్తు -- ప్రశాంతంగా పరీక్షల నిర్వహణ

### సీఐ తిమ్మయ్య, ఎస్ఐ హరిప్రసాద్ పర్యవేక్షణలో పకడ్బందీ చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి -బుచ్చి నాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య పోలీసు శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ప్రత్యక్ష పర్యవేక్షణలో పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ఆకతాయిల సంచారం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనవసరంగా గుంపులు గుమికూడకుండా పోలీసులు గస్తీ నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూస్తున్నారు.విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా పరీక్షలు రాసేలా పోలీసు సిబ్బంది సహకారం అందిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక మార్గదర్శకాలు అమలు చేయడంతో పాటు, పరీక్ష సమయాల్లో కేంద్రాల వద్ద నిశ్శబ్ద వాతావరణం నెలకొల్పుతున్నారు.ఈ సందర్భంగా సీఐ తిమ్మయ్య, ఎస్ఐ హరిప్రసాద్ మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామనిఆకతాయిలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# పుట్టపర్తి నారాయణాచార్యులు బహు భాషా కోవిదుడు -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
పుట్టపర్తి నారాయణాచార్యులు బహు భాషా కోవిదుడు అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి నారాయణాచార్యులు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ1914, మార్చి 28, న అనంతపురంజిల్లా అనంతపురం మండలంలోని చియ్యేడు గ్రామంలో జన్మించారు. అతను తండ్రి శ్రీనివాసాచార్యులు, తల్లి కొండమ్మ గొప్ప సంస్కృత ఆంధ్ర పండితులు.అసలు వారి ఇంటి పేరు తిరుమల వారు. శ్రీకృష్ణదేవరాయల రాజగురువు తిరుమల తాతాచార్యుల వంశం వారిది. తాతాచార్యులు గొప్ప శాస్త్ర పండితుడు. అతను గురించి కొందరు అల్పబుద్ధుల వల్ల హాస్యకథలు పుట్టాయి. ఆ తర్వాత వారి వంశీయులు చిత్రావతీ తీరంలో పుట్టపర్తిలో ఉండడం వల్ల ఇంటిపేరు పుట్టపర్తి అయింది.నారాయణాచార్యులు చిన్న వయసులోనే భారతం, భాగవతం, పురాణాలతో పాటు సంగీతం కూడా నేర్చుకున్నారు. అతను తిరుపతి సంస్కృత కళాశాలలో సంస్కృతం నేర్చుకున్నారు. కపిలస్థానం కృష్ణమాచార్యులు, డి.టి. తాతాచార్యులు లాంటి గొప్ప సంస్కృత పండితుల వద్ద వ్యాకరణం, ఛందస్సు, తదితరాలు నేర్చుకున్నారు. పెనుగొండలో రంజకం మహాలక్ష్మమ్మ దగ్గర భరత నాట్యం నేర్చుకున్నారు. సంగీతం, సాహిత్యం, నాట్యం అతనులో త్రివేణీ సంగమంలా మిళితమయ్యాయి. శ్రీ వెంకటేశ్వర, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయాలు అతనుకు డి.లిట్. ప్రదానం చేశాయి. అతను కడప లోని రామకృష్ణా హైస్కూల్లో టీచర్ గా పనిచేసి 1990 సెప్టెంబర్ 1న స్వర్గస్థులయ్యారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన శిష్యుడు ఎడ్ల బాలకృష్ణారెడ్డి, టూరిజం అధికారి నరేంద్ర కుమార్, గౌరీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సామ్యూల్ అరవింద్


ప్రజాభూమి ప్రతినిధి: సత్యవేడు
పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని శనివారం సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్ మాట్లాడుతూ స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిశుభ్రత పై అవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఎన్ఎస్ఎస్ పిఓ ఓ.హరి ప్రసాద్ మాట్లాడుతూ యువత పరిశుభ్రమైన సమాజ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాలను పరిశుభ్రపరచి సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తొలగించారు.అనంతరం నా చెత్త -నా బాధ్యత అన్న నినాదాలతో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హన్న,ఎం.హరిప్రసాద్, రవిశంకర్,వెంకటేశులు,ఈశ్వరయ్య పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.




# కనమనంబేడు పాఠశాలపై ఎంఈఓ తనిఖీ -- ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానంపై దృష్టి

### విద్యార్థుల వర్క్‌బుక్స్ పరిశీలన, అభ్యాస స్థాయిపై సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలోని కనమనంబేడు ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎ. మునిసుబ్రహ్మణ్యం సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల అభ్యాస స్థాయిని సమగ్రంగా పరిశీలించారు.విద్యార్థుల వర్క్‌బుక్స్‌ను పరిశీలించిన ఎంఈఓ, వారి రాతపని పాఠ్యాంశాలపై అవగాహనను అంచనా వేశారు ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాజ్ఞానం కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించి విద్యార్థులు చురుకుగా పాల్గొనడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు పాఠాలను సులభంగా అర్థం చేసుకునే విధంగా బోధన పద్ధతులు అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా చదవడం రాయడం గణిత నైపుణ్యాలను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పరిశుభ్రత హాజరు శాతం బోధనా విధానాలపై కూడా ఆయన పలు సూచనలు చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వ విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.



# పానగల్ -- ఊరందూరు ఆర్చ్ సమీపంలో నివసిస్తున్న గుణభూషణమ్మ ఇంటి సమస్యపై వినుత కోటా స్వయంగా వెళ్లి పరిశీలించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



గత 70 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న వారి ఇల్లు దెబ్బతినడంతో మరమ్మతులు చేసుకుని రేకుల షెడ్ ఏర్పాటు చేసుకోవడానికి మునిసిపల్ కమిషనర్ గారిని పలుమార్లు సంప్రదించి అనుమతి కోసం దరఖాస్తు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి అప్రూవల్ ఇవ్వలేదని, అదేవిధంగా కార్యాలయంలో అవమానకరంగా ప్రవర్తిస్తూ బయటకు పంపించారని గుణభూషనమ్మ గారు వాపోయారు. అంతేకాకుండా, ఇల్లు కూల్చివేస్తామని బెదిరింపులు కూడా చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన శ్రీమతి వినుత కోటా గారు, చట్టపరమైన అనుమతులు లేకుండా ఎవరూ



బలవంతంగా ఇల్లు కూల్చే అధికారం లేదని స్పష్టం చేశారు. మునిసిపల్ సిబ్బంది 'అప్రూవల్ ఇవ్వవద్దు' అనే ఆదేశాలు ఉన్నాయని చెప్పడం అనుమానాస్పదమని ఆమె పేర్కొన్నారు. గుణభూషనమ్మ మనవడు కావలి శివకుమార్ జనసేన పార్టీకి చెందినవాడని, రాజకీయ కారణాలతో కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వారి తరాల ఆస్తికి సంబంధించిన అన్ని పత్రాలు సమర్పించినప్పటికీ అనుమతి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి మునిసిపల్ కమిషనర్‌పై ఇలాంటి ప్రజా ఇబ్బందులు, అవినీతి ఆరోపణలు తరచూ వస్తున్నాయని పేర్కొంటూ, మునిసిపల్ కమిషనర్ ప్రజల నుండి విచ్చలవిడిగా లంచాలు వసూలు చేస్తున్నాడని పదే పదే ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని తమ దృష్టికి ఇదివరకే పలు వినతులు వచ్చాయని ,ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లతో జనసేన మద్దతుదారులను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని హెచ్చరించారు. తక్షణమే గుణభూషనమ్మ కి అవసరమైన అప్రూవల్ ఇవ్వకపోతే, మునిసిపల్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి ఈ అంశంపై ప్రశ్నించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు - నారాయణవనం ఎస్సై శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

నారాయణవనం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో వాహనాలు నడిపే వారి మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నారాయణవనం ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల భద్రతను కాపాడడం లక్ష్యంగా డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి నెలకు సంబంధించి మొత్తం10 డ్రింక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, ఈ కేసులకు సంబంధించిన జరిమానా మొత్తం లక్ష రూపాయలు కోర్టు నందు జమ చేయడం జరిగిందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రజలను కోరుతున్నామని, నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని మీప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని కోరారు.

# ధ్వజారోహణంతో వైభవంగా చంద్రగిరి శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం..!

ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:



చంద్రగిరిశ్రీకోదండరామస్వామివారి ఆలయంలో శనివారం ఉదయం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 8 నుండి 8.45 గంటల మధ్య ధ్వజారోహణం ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల రామనామస్మరణ మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కంకణభట్టార్ శ్రీనివాసభట్టార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దినేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కడూరు పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం

## రైతులకు రుణాలు సౌకర్యాల విస్తరణపై దృష్టి

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం



కడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) 2025--26 సంవత్సరానికి సంబంధించిన సర్వసభ్య సమావేశం సీఈఓ సంపత్ ఆధ్వర్యంలో, చైర్మన్ నందకిశోర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో డైరెక్టర్లు రవి, రమేష్ పాల్గొని పలు ముఖ్య అంశాలపై చర్చించారు.సంఘం ద్వారా రైతులకు విస్తృత స్థాయిలో ఆర్థిక సహాయం అందించబడినట్లు చైర్మన్ తెలిపారు. షార్ట్ టర్మ్ లోన్ (ఎస్టిఒ) కింద ఎకరానికి రూ.3 లక్షల చొప్పున 19 మందికి రూ.64.15 లక్షలు మంజూరు చేయగా, నాబార్డు పథకం ద్వారా 20 మందికి ఎకరాకు రూ.80 వేల చొప్పున రూ.15.50 లక్షలు అందించారు.పర్సనల్ గోల్డ్ లోన్ కింద 599 మందికి రూ.5.93 కోట్లకు పైగా రుణాలు ఇవ్వగా, వ్యవసాయ గోల్డ్ లోన్ ద్వారా 51 మంది రైతులకు రూ.77 లక్షలకు పైగా సహాయం అందించారు. అదేవిధంగా, యూరియా సరఫరాలో భాగంగా 760 మంది రైతులకు బస్తా రూ.270 చొప్పున మొత్తం 4050 బస్తాలు పంపిణీ చేశారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు కార్యక్రమం కూడా విస్తృతంగా నిర్వహించబడింది. 1183 మంది రైతుల వద్ద నుండి 3,71,835 బస్తాల ద్వారా 1,48,734 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా, ఇందిరానగర్‌లో దాదాపు రూ.80 లక్షల వ్యయంతో 6000 చదరపు అడుగుల బహుళ ప్రయోజన గిడ్డంగి నిర్మాణం పూర్తి చేసామని, త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే పిఏసిఎస్ స్వంత భవనం నిర్మాణంపై డీసీసీబీ చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డిని సంప్రదించగా, స్థలం సేకరణ పూర్తయిన వెంటనే అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక తహసీల్దార్ సుధీర్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు.గతంలో సంతవేలూరు, కడూరు, బత్తలవల్లం, పాండూరు గ్రామాలలో ఉన్న పిఏసిఎస్ ఆస్తులపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చైర్మన్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రైతులు దశరధన్, రమేష్ రెడ్డి, వెట్టి సుబ్రహ్మణ్యం,మురళి నాయుడు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.కడూరు పిఏసిఎస్ కార్యకలాపాలలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రుణాల పంపిణీ, ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోలు వంటి అంశాల్లో సంఘం చురుకైన పాత్ర రైతుల అభివృద్ధికి దోహదం చేస్తోంది. భవిష్యత్తులో మౌలిక వసతుల పెంపు, స్వంత భవనం ఏర్పాటు వంటి చర్యలు సంఘాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి.

# నేడు విద్యుత్ మరమ్మతుల కారణంగా సరఫరా నిలిపివేత -- డిఇఇ వెంకట నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా వేంపల్లి మండలంలో నేడు ఆదివారం విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు డిఇఇ వెంకట నాగేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.132 కేవీ సబ్‌స్టేషన్‌లో అత్యవసర మెయింటెనెన్స్ పనులు చేపడుతున్నందున ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు వేంపల్లి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# నిజాయితీ- నిబద్ధత కలిగిన పోలీస్ అధికారి సిఐ శ్రీరామ్

## అర్బన్ సీఐ శ్రీరామ్ ను కలిసిన ముస్లిం సోదరులు

ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల అర్బన్ సీఐ శ్రీరామ్ ను పోలీస్ స్టేషన్ లో శనివారం పులివెందుల ముస్లిం నాయకులు నూరుల్లా, రసూల్, జామియా మసీద్ ముత్తవల్లీ ఖాదర్ బాషా, షబ్బీర్, షఫీ, మస్తాన్, బాబావలి, ముహమ్మద్,నూరూ, తదితర ముస్లిం సోదరులు మర్యాదపూర్వకంగా కలిసి దుశాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధత కలిగిన పోలీస్ అధికారిగా పేరుగాంచిన సి ఐ శ్రీరామ్,అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తూ, అవినీతి అక్రమా లను అరికట్టాలని,నిజాయితీగా పనిచేసే అధికారు లపై బదిలీల వేటు పడటం సహజమేనని వారన్నారు. సి ఐ శ్రీరామ్ పులివెందులలో ఉన్నంతకాలం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని వారు కోరారు . ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ మాట్లా డుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు కాంబోజి మల్లీ తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరులో ఘనంగా "వైయస్సార్ టి యు సి" ఆవిర్భావ దినోత్సవం






ప్రజా భూమి ప్రతినిధి: నెల్లూరు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్సార్ టీయూసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పి.జయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 14 వ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు, శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి , ట్రేడ్ యూనియన్ నాయకులు, వైఎస్ఆర్ సీపీ ముఖ్య నాయకులు , కార్యకర్తలతో కలిసి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రివర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి .- మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన నేతలు- వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు- చంద్రబాబు, లోకేశ్‌లకు దమ్ముంటే ఉద్యోగాల జాబితా ప్రకటించాలని డిమాండ్ చేసిన కాకాణి - రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను, కార్మికులను దారుణంగా వంచిస్తుందని మండిపడిన కాకాణి- కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు మొండిచేయి చూపించి, మోసం చేస్తుందని ఎద్దేవా చేసిన కాకాణి - కాకాణి స్ట్రోలింగ్ పాయింట్స్ - ఎన్నికల ముందు మెగా డీఎస్సీపై మొదటి సంతకం అని చెప్పిన చంద్రబాబు, అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సంతకం చేసి, చాలా రోజుల పాటు వాయిదా వేయడం, చంద్రబాబు మొదటి సంతకానికి విలువ లేకుండా పోవడమే - నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం చెబుతున్నవన్నీ 'కాకి లెక్కలే'- "చంద్రబాబు, లోకేశ్‌లకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఏ సచివాలయ పరిధిలో, ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో జాబితాను ధైర్యంగా ప్రకటించగలరా - గ్రామ, వార్డు సచివాలయాల వారీగా వివరాలు బయటపెట్టే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా?" - రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం, వాస్తవానికి పరిశ్రమల పేరుతో ప్రభుత్వ భూములను కారుచౌకగా (99 పైసలకే) తమ అనుయాయులు కట్టబెడుతూ దోపిడీకి ప్రయత్నిస్తుంది. - "మేము పరిశ్రమలకు వ్యతిరేకం కాదు, కానీ పరిశ్రమల పేరిట మీరు చేస్తున్న దోపిడీకి, ప్రచార ఆర్భాటాలకు మాత్రమే వ్యతిరేకం"- కార్మికులకు ఎప్పుడూ అండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉంటుంది, - గత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కార్మికుల భద్రతకు, సంక్షేమానికి పెద్దపీట వేశారు - కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే స్పందించి అండగా నిలిచే సంప్రదాయం జగన్ గారిది, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కార్మికుల భద్రత గాలిలో కలిసిపోయింది - ఎన్నికలకు ముందు ఒక మాట చెప్పి, అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలతో పాటు కార్మిక వర్గాన్ని కూడా చంద్రబాబు మోసం చేశాడు - "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అని గతంలో నినదించిన చంద్రబాబు, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కార్మికుల పట్ల అగౌరవంగా మాట్లాడుతున్నాడు. - రాష్ట్రంలోని యూనిట్లు ఒక్కొక్కటిగా మూతపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, కార్మికుల భద్రత గాలిలో కలిసిపోతుంది.- వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఉండేది ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే స్పందించి, సమీక్షలు నిర్వహించి, బాధితులకు అండగా నిలిచేవారు - ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సమీక్షలు గానీ, కార్మికుల భద్రత పట్ల శ్రద్ధ గానీ లేదు - రాష్ట్రంలో జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా, ప్రభుత్వం నాటకాలు ఆడుతోంది - కంపెనీల వారీగా ఎక్కడెక్కడ ఎంతమందికి ఉద్యోగాలిచ్చారో జాబితా బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం - అధికారంలో ఉన్నా లేకపోయినా, కార్మికుల పక్షాన నిలబడతాం ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా ఉపేక్షించం, అండగా నిలుస్తాం-వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్మికుల కోరికల సాధన కోసం, వారి కష్టాలు తీర్చడం కోసం ముందు ఉంటామని నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. దొంగతనాలను అరికట్టాలి: చంద్రగిరి సీఐ సురేష్ కుమార్..!

- పోలీసులకు ప్రజల సహకారం లేకపోతే దొంగలకు అవకాశం... ప్రజలకు పోలీసులు హెచ్చరిక
- ఎండాకాలంలో అప్రమత్తం కావాలి... పిల్లల భద్రతపై తల్లిదండ్రులకు సూచనలు
- బయట పడుకునే అలవాటు పెరిగితే దొంగతనాలు పెరుగుతాయి...
- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వండి...
- ఎల్ హెచ్ ఎం ఎస్ యాప్ వినియోగించండి... ఖాళీ ఇళ్లపై ప్రత్యేక నిఘా..
- రైతులకు అలర్ట్... ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలపై జాగ్రత్తలు..
- సైబర్ మోసాలకు బలికావద్దు... 'డిజిటల్ అరెస్ట్' పేరుతో మోసాలు పెరుగుతున్నాయి..
- ఉచిత డబ్బుల మాయలో పడొద్దు... హనీ ట్రాప్, ఆన్‌లైన్ లోన్లపై హెచ్చరిక..
- రాత్రి గస్తీ ముమ్మరం... అత్యవసరానికి పోలీస్ నంబర్: 9440796760



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుఆదేశాల మేరకు శనివారం ఆయన స్థానిక ప్రజలకు పలు కీలక సూచనలు, సలహాలు అందించారు. వేసవి సెలవుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు సహకరించి దొంగతనాలను అరికట్టాలని చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ తెలిపారు.పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త..! పరీక్షల అనంతరం విద్యార్థులు సెలవుల్లో ఉన్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. సరదా కోసం పిల్లలు ఒంటరిగా ఈతకు వెళ్లడం, బైకులపై తిరగడం వంటివి ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. పిల్లలను ఎండలో బయటకు పంపకుండా, తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే ఈత నేర్పించడం, క్రీడలు, చదువు వంటి సృజనాత్మక పనుల్లో నిమగ్నం చేయాలని కోరారు. ఇళ్ల వద్ద భద్రత ముఖ్యం చంద్రగిరి మండల పరిసరాల్లో దొంగల ముఠాలు సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని సీఐ వెల్లడించారు. వేసవిలో ఇంటి బయట పడుకునే వారు జాగ్రత్తగా ఉండాలని, రాత్రి వేళల్లో తలుపులు గట్టిగా బిగించుకోవాలని సూచించారు. నగలు, నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవాలి. ఎల్.హెచ్.ఎం.ఎస్ యాప్: ఊర్లకు లేదా టూర్లకు వెళ్లే వారు ఎల్ హెచ్ ఎం ఎస్ (లాక్డ్ హౌస్ మోనిటర్ రింగ్ సిస్టం) యాప్‌ను తప్పనిసరిగా వినియోగించుకోవాలి. పొరుగువారికి సమాచారం అందించడం ద్వారా చోరీలను అరికట్టవచ్చు.

రైతులకు సూచనలు.. ట్రాన్స్‌ఫార్మర్ల రక్షణ..! వేసవిలో వ్యవసాయ పంపుసెట్ల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు పెరిగే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. ఇప్పటికే ఎస్పీ ఆదేశాల మేరకు గస్తీ బలగాలను పెంచామని, రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేశామని ఆయన తెలిపారు.

సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త..!

ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ ద్వారా జరిగే సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సీఐ హెచ్చరించారు. సీబీఐ, పోలీస్ అధికారులమంటూ ఫోన్ చేసి "డిజిటల్ అరెస్ట్" చేస్తున్నామని భయపెట్టే వారిని నమ్మవద్దు. అటువంటి వ్యవస్థ చట్టంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. అధిక లాభాలు, ఆన్‌లైన్ లోన్లు, హనీ ట్రాప్‌ల వలలో పడకూడదని, ఉచితంగా ఎవరూ డబ్బులు ఇవ్వరనే విషయాన్ని గుర్తించాలని కోరారు.ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే చంద్రగిరి పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్: 091 9440796760 కు, ఎస్సైలు మురళి మోహన్, రవి ప్రకాశ్ రెడ్డి, అరుణాచలం లను సంప్రదించాలని సీఐ కోరారు. ప్రజల సహకారం ఉంటేనే ఆస్తి, ప్రాణ నష్టాలను సమర్థవంతంగా నివారించగలమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో చంద్రగిరి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# మాకు ఈ గ్యాస్ కష్టాలు తీరేదెన్నడు?

- తెల్లవారుజామున రెండు గంటల నుండి క్యూలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది
- పులివెందులలో గ్యాస్ కోసం నిరసనకు దిగిన వినియోగదారులు
- సీఐ శ్రీరామ్ నచ్చ చెప్పడంతో సద్దుమణిగిన సమస్య



ప్రజాభూమి,పులివెందుల

మాకు ఈ గ్యాస్ కష్టాలు ఎప్పుడు తీరుతాయని, తెల్లవారుజామున రెండు గంటల నుండి గ్యాస్ గోదాం కాడ వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది అని, మేం బుక్ చేసుకున్న సిలిండర్లకు ఓటీపీ నెంబర్లు వచ్చినా కూడా హరిప్రియ గ్యాస్ ఏజెన్సీ వారు గ్యాస్ ఇవ్వకుండా వినియోగదారులను ఇబ్బందులు పెడుతున్నారని వారు వాపోతున్నారు. శనివారం తెల్లవారుజామున రెండు గంటల నుండి గోదాం కాడ గ్యాస్ కోసం వేచి ఉంటే ఒక లారీ గ్యాస్ లింగాలకు పంపించాలని గ్యాస్ ఏజెన్సీ వారు ప్రయత్నించగా, వినియోగ దారులు గ్యాస్ ఏజెన్సీ వారిపై ఆగ్రహం వ్యక్తం చేసి నిరసనకు దిగారు. 20 రోజుల నుండి ఓటీపీలు వచ్చినా కూడా గ్యాస్ మాకు ఇవ్వకుండా వేరే వాళ్ళకి ఏ విధంగా ఇస్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదాం కాడ వినియోగదారులు వందల సంఖ్యలో గుమ్మిగుడి నిరసనకు దిగి రోడ్డుపై వెళ్తున్న బస్సులను నిలబెట్టి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ శ్రీరామ్ కడప రోడ్డులోని హరిప్రియ గ్యాస్ గోదాం వద్దకు చేరుకొని వినియోగదారులకు నచ్చజెప్పి వారిని శాంత పరిచారు. లింగాలకు వెళ్తున్న గ్యాస్ లారీని వెళ్లకుండా ఇక్కడే వినియోగదారులకు గ్యాస్ కంపెనీ చేయాలని ఆయన సూచించారు. ఇంత వినియోగదారులు ఆందోళనను విరమించుకున్నారు. గ్యాస్ ఏజెన్సీ వారు కసురుకుంటున్నారు. గ్యాస్ కోసం తెల్లవారుజాము నుండి క్యూలో నిలబడితే గ్యాస్ ఏజెన్సీలో పనిచేసేవారు కసురుకుంటున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ మీ ఇంటికి వద్దకే వస్తుంది అని గ్యాస్ బుక్కులు విసిరి వేస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మేము గ్యాస్ బుక్ చేస్తే మాకు ఓటీపీ నెంబర్లు వచ్చినా కూడా ఎందుకు మాకు గ్యాస్ ఇవ్వకుండా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆపోతున్నారు. రెవెన్యూ అధికారులు ఇంత జరుగుతున్నా కూడా అక్కడికి రాకపోవడం గుద్దురంగా ఉందని, వారు అక్కడికి రాకపోవడానికి గల కారణం ఏమి అని వారు ప్రశ్నిస్తున్నారు. దగ్గర ఉండి సిలిండర్లను పంపిణీ చేయించాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్యాస్ను తొందరగా అందాల చూడాలని వారు కోరుతున్నారు.

# పాలవాయి గ్రామంలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"

**- : కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**- : ప్రజలు తమ ఇళ్లలోనే చెత్తను వేరు చేసి ఇవ్వడం అలవాటు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్**

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం




కళ్యాణదుర్గం మండలంలోని పాలవాయి గ్రామంలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించగా, ఇందులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జడ్పి సిఈఓ జి.శివ శంకర్, డిపిఓ టి.నాగరాజ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధికారులు గ్రామ ప్రజలతో కలిసి గ్రామ పంచాయతీ ఆఫీస్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ చలివేంద్రంను ప్రారంభించారు. ఇందులోభాగంగా గ్రామ పంచాయతీ నుంచి సభా స్థలం వరకు ర్యాలీగా వెళ్ళి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థులు తమ ఇళ్లలోనే చెత్తను తడి -- పొడి వేరు చేసి ఇవ్వడం అలవాటు చేసుకునేలా ప్రోత్సహించడమే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లాలోని ప్రజలకి త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా సంబంధిత సమస్యలు ఎదురైన పక్షంలో గ్రామ మరియు మండల స్థాయిలో సమస్య పరిష్కారం కాని పక్షములో, ప్రజలు నేరుగా ఫోన్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సంప్రదించగలరని, జిల్లా పంచాయతీ అధికారి వారి కార్యాలయ సిబ్బంది బి.మదన్ మోహన్ ఫోన్ నంబర్ 9550480972 కు ప్రజలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సంప్రదించాలన్నారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేసి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రథం సందర్శించి వాటి ఉపయోగాలు, వాటిని వాడుకోవాల్సిన విధి విధానాలను ప్రజలకి తెలియచేశారు. అలాగే ప్రజలు అందరూ ప్రతి ఇంటిముందు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉత్పత్తి అయ్యే ముఖ్యంగా పొడి వ్యర్థాలను సేకరించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన స్వచ్ఛ రథం ద్వారా పొడి చెత్తను సేకరిస్తూ వాటికి బదులుగా తగిన నగదుకు నిత్యావసర సరుకులు అందచేశారు. వర్లి గ్రామ పంచాయతీలో స్వామిత్వ సర్వే పరిశీలన అలాగే జిల్లాలో స్వామిత్వ సర్వేకు సంబంధించి కళ్యాణదుర్గం మండలంలోని వర్లి గ్రామ పంచాయతీలో స్వామిత్వ సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్వామిత్వ సర్వే ఎలా జరుగుతుందో ప్రజలకి వివరించి, స్వామిత్వ సర్వే సక్రమంగా కొనసాగాలని జిల్లాలోని అందరు పంచాయతీ కార్యదర్శులును, జిల్లాలోని అందరూ మండల సర్వేయర్స్ ను మరియు గ్రామ సర్వేయర్స్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు, పంచాయతీ కార్యదర్శి అలివేలమ్మ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన -ప్రభుత్వాసుపత్రి తనిఖీ

## -చలివేంద్రం ప్రారంభం -అన్నా క్యాంటీన్ లో భోజనం పరిశీలన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



జిల్లా కలెక్టర్, హిందూపురం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి ఏ.శ్యాం ప్రసాద్ శనివారం హిందూపురం పట్టణంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను పరిశీలించి సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాస్థాయి హోదా కలిగిన ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన కలెక్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఓపి విభాగం, ఐపి వార్డులను సందర్శించి రోగులతో నేరుగా మాట్లాడారు. మందుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం, వార్డులు శుభ్రంగా ఉండాలని, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించి, విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని సూచించారు. స్కానింగ్, ల్యాబ్ పరీక్షలు సకాలంలో నిర్వహించి నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ఎటువంటి లోపాలు ఉండకూడదని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో ఆసుపత్రి డిసిహెచ్ఎస్ అధికారి మధుసూధన్, సూపరింటెండెంట్, వైద్యులు ఉన్నారు. అంతకు ముందు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున,శతహశీల్దార్ జి. వెంకటేష్, డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమరేంద్ర, గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పట్టణంలోని చిన్న మార్కెట్ ఆవరణలోని అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి స్వయంగా ఆహారాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. క్యాంటీన్ పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీటి సదుపాయంలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి భోజనం సిద్ధం చేయాలని, మెనూ ప్రకారం పంపిణీ జరగాలని సూచించారు.

## బడుగు పిల్లల అక్షర సూర్యుడు 'మామిడిపూడి నాగార్జున'

**-ఘనంగా నివాళులర్పించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



బడుగు పిల్లల అక్షర సూర్యుడు మామిడిపూడి నాగార్జున అంటూ వక్తులు పేర్కొన్నారు. శనివారం మామిడిపూడి నాగార్జున వర్ధంతి సందర్భంగా హిందూపురం రూరల్ మండల పరిధిలోని గోళ్ళాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, స్వర్గీయ మామిడిపూడి నాగార్జున బాలకార్మిక నిర్మూలన కోసం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. బడి ఈడు పిల్లలు ఉండాల్సింది బడిలోనే పనిలో కాదంటూ పాఠశాలలలో మొదటి తరం పిల్లలను పెద్దఎత్తున బడిలో చేర్చిన ఘనత నాగార్జునదేనని పేర్కొన్నారు. సాక్షరతా ఉద్యమంలో ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేసి ప్రజలను చైతన్యపర్చారని తెలిపారు. చిత్తూరు, గుంటూరు జిల్లాల కలెక్టర్ గా పనిచేసి పేదల ఆప్తుడుగా పేరుతెచ్చుకున్నారని కొనియాడారు. ఆయన సేవలు, ఆదర్శం భావితరాలు గుర్తించుకొని కొనసాగించాలని పిలుపునిచ్చారు. బడి వయస్సు గల ప్రతి బిడ్డను పాఠశాలలో చేర్పించడం ఒక బాధ్యతగా తీసుకోవాలని, అదే మామిడిపూడి నాగార్జున కు మనం ఇచ్చే నివాళిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.రాజ శేఖర్ రెడ్డి, పాఠశాల ఉపా ధ్యాయులు గంగాధర్, సిద్ధలింగప్ప, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ శ్రీరామ్ ను కలిసిన చేనేత నాయకులు

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరామ్ ను శనివారం జిల్లా చేనేత అధ్యక్షుడు బండారు సూర్యనా రాయణ, చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య, చేనేత నాయకులు ఆయనను మర్యాదపూర్వ కంగా కలసి దుశ్శాలవాలతో,పూలహారాలతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ పొద్దుటూరులో మీరు ప్రజలకు కొద్దిరోజులు అందించిన సేవలే మరవలేకున్నామ న్నారు. మీలాంటి అధికారి ప్రొద్దుటూరు నుండి ట్రాన్స్ఫర్ పై వెళ్లడం ప్రజల జీర్ణించుకోలేక ఉన్నారన్నారు. పులివెందులలో మీలాంటి అధికారి కచ్చితంగా ఉండాలని వారన్నారు. మీరు ప్రజలకు ఇంకా మంచి సేవలు అందించాలని వారు కోరారు.

## పులివెందుల పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత

**తడి చెత్త,పొడి చెత్త,హానికర చెత్త పై అవగాహన**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత అని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ మునికుమార్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యా లయం సమీపంలో జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్స్ పై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ హాజరై తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త పై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరుచేసి ఇవ్వాలని అలాగే భవిష్యత్తులో తడిచెత్తను పొడిచెత్తను కలిపి హోమ్ కంపోస్టింగ్ (సేంద్రియ ఎరువులు) తయారు చేస్తుంకుంటే భవిష్యత్తులో చెత్త అనేది సమస్య అవ్వదని, మన పులివెందుల జీరో వేస్ట్ నగరం గా మారే అవకాశం ఉంతుందని తెలియజేశారు. అనంతరం మెప్మా సీ. ఓ నాగలక్ష్మి మాట్లాడుతూ చెత్త పేరుకుపోయినట్టు అయితే అనారోగ్యాలకు గురి అయ్యే ప్రమాదం ఉంటుందనీ,కాబట్టి ప్రతి ఒక్కరు చెత్తను హోమ్ కంపోస్టింగ్ చేసుకోవాలని తెలియజేశారు. హోం కంపోస్టింగ్ ఎలా చేయాలి దానిపైన నాగలక్ష్మి వివరంగా సిబ్బందికి, ప్రజలకు, సానిటరీ వర్కర్స్, దుకాణదారులకు అక్కడికక్కడే చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలు, యానిమేటర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తడి,పొడి చెత్త వేరు చేయడం ద్వారా అదనపు ఆదాయం :**పులివెందులలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో శనివారం విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించిఅవగాహన సదస్సు కార్యక్రమాన్ని మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసే బుట్టలను ఇవ్వడం జరుగుతుందన్నారు. తడి,పొడి చెత్తను వేరు చేసి విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రతి సంస్థను వ్యర్థ రహితంగా మార్చడమే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యమని ఆయన తెలిపారు.

## సీఐ శ్రీరాములు కలిసిన టిడిపి నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో సీఐ శ్రీరామ్ ను మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు సూదన్ రెడ్డి, తూగుట్ల రాజశేఖర్ రెడ్డి, ఎన్ మహమ్మద్ రఫీ, సత్తార్, షాజహాన్, చిన్న, అక్రమ్, మహేష్, రాజా, శ్యామ్ , లు శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి దుష్యాల్వాతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఆకతాయి అల్లర్లు ఎక్కువ అయ్యాయని, రాత్రి వేళ ఎక్కువగా పట్టణంలో తిరుగుతున్నారని వారిని అరికట్టాలని ఆయన దృష్టికి తీసుకువె ళ్లారు. ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ పట్టణంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే మ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# పాఠశాలకు 50,000 వితరణగా అందజేసిన భూమిరెడ్డి ఉమాదేవి

## ఘనంగా 54వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లె రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి సతీమణి భూమి రెడ్డి ఉమాదేవి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాల పూర్వ విద్యార్థి కావడం నాకు చాలా సంతోషంగా ఉందని సభ యందు తెలియజేశారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆమె యొక్క అనుభవాలను రెండు మాటలలో పిల్లలకు తెలియజేశారు. పిల్లలు కష్టపడి చదివి తల్లిదండ్రు ల పేరు నిలబెట్టే విధంగా ఎదగాలని తెలియజే శారు. ఉపాధ్యాయ సంక్షేమ అభివృద్ధి కొరకు వారి వంతు సహాయాన్ని 50,000 రూపాయలు విరాళం పాఠశాల సమితి, కార్యదర్శి కి అందజేశారు. ఈ సందర్భంగాఎశాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి,సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి కి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియ జేశారు.

# పేకాటస్థావరం పై ఆకస్మిక మెరుపు దాడులు

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తాటతీస్తా

## -సీఐ సీతారాం రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

ఎస్పి విశ్వనాథ్ ఆదేశాలతో, డి.ఎస్.పి మురళి సూచనలతో లింగాల మండలం పెద్దకుడాల గ్రామంలోని అరటి తోటలో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లపై సీఐ సీతారాం రెడ్డి సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఆరు మందిని అదుపులోకి వారి వద్ద ఉన్న 25 వేల రూపాయల పైగా నగదును స్వాధీనం చేసుకున్న ట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా గానిపేకాట నిర్వహిస్తే తాట తీస్తానని హెచ్చరించా రు.ఎక్కడైనా పేకాట , గుండాట, కోడి పందాలు, నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వాటిపై ఉక్కు పాదంతో అణిచి వేస్తామని సీఐ హెచ్చరించారు.

# పార్వతీపురంలో 'శ్రీ మహాలక్ష్మి డయాగ్నస్టిక్స్' ప్రారంభం

ప్రజాభూమి, సిద్ధవటం: రాజంపేట



నియోజకవర్గం సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురంలో 'శ్రీ మహాలక్ష్మి డయాగ్నస్టిక్స్'ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఏపీ నూర్ భాషా దూదేకుల కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిర్వాహకులు అవ్వారు శ్రీహరి సేవా దృక్పథంతో ముందుకు సాగి, ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. అభివృద్ధి చెందుతున్న మాధవరం గ్రామంలోని ఇటువంటి వైద్య సౌకర్యాలను చుట్టుపక్కల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ మండల అధ్యక్షుడు పెగడ హరి ప్రసాద్, జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, జనసేన నాయకుడు పేరూరి కొండయ్య, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంగా ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తూగుట్ల మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందల పట్టణంలోని సీయోనుపురంలో నివాసం ఉంటున్న గంగా ప్రసాద్ కుటుంబ సభ్యుల కు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధు సూదన్ రెడ్డి శనివారం గంగా ప్రసాద్ భార్య మమతకు 20వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ గత మూడు రోజుల కిందట శిల్పారామం వద్ద రోడ్డు ప్రమాదంలో గంగా ప్రసాద్ చనిపోవడం జరిగిందని, గంగా ప్రసాద్ కూలి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని నా దృష్టికి కొంత మంది తీసుకురావడంతో, వారి నివాసం వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చా రు. ఈ కార్యక్రమంలో బాలుడు ,అక్రము ఫయాజ్, శ్యామ్, రామాంజనేయులు,షఫీ ,నాగరాజు, రియాజ పాల్గొన్నారు.

# వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దు

## -ప్రతి ఒక్కరికి గ్యాస్ ను అందజేస్తాం -రీజినల్ మేనేజర్

ప్రజాభూమి,పులివెందుల



నియోజకవర్గంలోని గ్యాస్ వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే గ్యాస్ అందజేస్తామని హెచ్.పీ గ్యాస్ రీజినల్ మేనేజర్ పంకజ్ కుమార్ అన్నారు. శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సభా భవనంలో గ్యాస్ ఏజెన్సీల యజమానులతో, డెలివరీ బాయ్స్ తో తాసిల్దార్ నజీర్ అహ్మద్, ఎంఫోర్స్మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ ల అధ్యక్షతన సమా వేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాలుగు జిల్లాల హెచ్.పీ గ్యాస్ రీజినల్ మేనేజర్ పంకజ్ కుమార్, సీఐ శ్రీ రామ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రివిజనల్ మేనేజర్ మాట్లాడుతూ వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్కరి ఇంటి వద్దకు గ్యాస్ ను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు గ్యాస్ కార్యాలయం వద్ద గాని, గ్యాస్ గోదాముల వద్ద గాని ఎవరూ వెళ్ళ వద్దన్నారు. గ్యాస్ ఎంత కావలసిన దిగుమతి అవుతుందన్నారు. గ్యాస్ పై వస్తున్న అపోహలను ఎవరు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పియూసీ-1 విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ

**- విద్యార్థుల్లో ఏకత్వ భావన పెంపొందించడంలో యూనిఫామ్‌ల పాత్ర కీలకం**

**- డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**

ప్రజాభూమి, వేంపల్లె



ఇడుపులపాయ ఆర్జీయూకేటీ--ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో పియూసీ-1 విద్యార్థులకు శనివారం యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ ఎ.వి.ఎస్.ఎస్. కుమారస్వామి గుప్తా చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ యూనిఫామ్‌లు విద్యార్థుల్లో సమానత్వం, ఏకత్వ భావనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సమాన భావనతో విద్యలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డాక్టర్ రవి కుమార్, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డా.వెంకటేశ్, డీన్ అకాడమిక్స్ రమేష్ కైలాస్, ఎస్టాబ్లిష్మెంట్ కోఆర్డినేటర్లు డా.సుధాకర్ రెడ్డి, డా.బిన్నీ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా మున్సిపల్ రాజకీయ కమిటీ ఏర్పాటు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ వైకాపా రాజకీయ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ఫయాజ్ భాష నేతృత్వంలో శనివారం పార్టీ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులతో ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయ కమిటీని ఏర్పాటు చేసేందుకు పార్టీ నాయకులు తీర్మానించారు. హిందూపురం మున్సిపాలిటీకి సంబంధించి వైఎస్ఆర్సీపి రాజకీయ కార్య నిర్వహణ కమిటీ సభ్యులుగా పనిచేసేందుకు స్వచ్ఛందంగా 20 మంది వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ముందుకు రాగా ఆయా నాయకులతో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా వెంకట రెడ్డి, రామ్మూర్తి, అమానుల్లా, మహేష్ గౌడ్, భాష, మారుతి రెడ్డి, ప్రశాంత్, ఆసిఫ్, ఖలీల్, సాదిక్, దాదు, శివ, నాగరాజు, శివశంకర్ రెడ్డి, రామచంద్ర, శంకరయ్య, రహమత్, షాజియా, షబ్బీర్, రోషన్ అలీ, హిందూపురం టౌన్ ఏ బ్లాక్ కన్వీనర్ మన్సూర్, టౌన్ బీ బ్లాక్ కన్వీనర్ శ్రీరాములు పట్టణ రాజకీయ కమిటీ క్రియాశీలక సభ్యులుగా వ్యవహరించనున్నట్లు పరిశీలకులు ఫయాజ్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, టౌన్ కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, టౌన్, మండల వివిధ అనుబంధ విభాగాల నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల అభివృద్ధితోనే దేశ సమగ్రాభివృద్ధి.

## పాడి రైతుల అభివృద్ధికి విజ్ఞాన యాత్ర.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

పాడి రైతుల అభివృద్ధి, ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న పాడి రైతుల విజ్ఞాన యాత్ర బస్సును రామచంద్రపురంలో శనివారం ప్రారంభించారు. కూటమి పార్టీ వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఆత్మ ఏడి బి నాగ కుమార్, పశుసంవర్ధక శాఖ ఏడి ఓ రామకృష్ణలు జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ విజ్ఞాన యాత్ర ద్వారా రైతులకు ఆధునిక పాడి పశు సంరక్షణ, పాల ఉత్పత్తి పెంపు పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వెంకట రామన్నగూడెం పశు రీసెర్చ్ సెంటర్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి రైతులను సాంకేతికంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఈ విజ్ఞాన యాత్రను నిర్వహించినట్టు తెలిపారు.

ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పాడి రైతుల విజ్ఞాన యాత్ర ద్వారా పాల ఉత్పత్తి పెంపు, పశు సంరక్షణలో నూతన పద్ధతులపై రైతులకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని అన్నారు. పాడి- పశుసంరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, దేశానికి అన్నం పెట్టే రైతులు ఆర్థికంగా బలపడితేనే దేశం సమృద్ధిగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గం నుంచి మొత్తం 41 మంది రైతులను ఈ విజ్ఞాన యాత్రకు పంపుతున్నట్లు తెలిపారు. గంగవరం మండలం నుంచి 20 మంది, రామచంద్రపురం మండలం నుంచి 21 మంది రైతులు పశు వైద్యాధికారులతో కలిసి విజ్ఞన యాత్రకు వెళ్లారన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కె గంగవరం మండల పశు వైద్యాధికారిని భావన జ్యోతి, పేకేరు పశు వైద్యాధికారి సురేష్ బాబు, వెల్ల పశు వైద్యాధికారి అనిల్ విల్సన్, సిబ్బంది, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, మేడిశెట్టి సూర్య నారాయణ, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వెంట్రు సుధీర్ ను సన్మానించిన గుత్తుల సాయి, పల్లం రాజు



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ పరిధిలో తెలుగు దేశం పార్టీకి అన్ని విధాలుగా పార్టీ కార్యక్రమాల రూపకల్పనలో సహాయ సహకారాలు అందిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంట్రు సుధీర్ ని జిల్లా టిడిపి అధ్యక్షులు గుత్తుల సాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు మరియు జిల్లా టిడిపి కమిటీ సభ్యులు దుశ్శలువాతో సన్మానించినారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడెమిక్ ఆడిట్ విజయవంతం

### ఆడిట్ అకాడమిక్ నాణ్యత పెంపొందించేందుకు దోహదం.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. సి. హెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడెమిక్ ఆడిట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆడిట్ కార్యక్రమం ద్వారా బోధన, అభ్యాసం, విద్యార్థుల ప్రగతి, ఫలితాలు, అధ్యాపకుల పనితీరు , విభాగ అభివృద్ధి అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి పి. ఆర్. ప్రభుత్వ కళాశాల కాకినాడకు చెందిన రసాయనశాస్త్ర విభాగం ఉపన్యాసకులు డా. సి. హెచ్. ప్రవీణ్ ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల తుని కంప్యూటర్ సైన్స్ విభాగం ఉపన్యాసకులు రస్మి రంజన్ ఖానాసామా ఆడిటర్లుగా విచ్చేసి, కళాశాల పనితీరును పరిశీలించారు.



ఆడిట్ సందర్భంగా విభాగంలో అమలు చేస్తున్న బోధనా విధానాలు, విద్యార్థుల అకాడెమిక్ ఫలితాలు, ప్రాజెక్టులు, సెమినార్లు, సహపాఠ్య కార్యక్రమాలు , డిజిటల్ లెర్నింగ్ వనరులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విభాగ అభివృద్ధికి అవసరమైన సూచనలు సైతం చేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. రామకృష్ణ , ఐ క్యు ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ వై. పద్మజ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అకాడెమిక్ నాణ్యతను మరింత పెంపొందించేందుకు ఈ ఆడిట్ ఎంతో ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ రామకృష్ణ పేర్కొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన వాడపల్లి వెంకన్న కల్యాణోత్సవాలు

### మొదటి రోజు ధ్వజారోహణం - భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపే**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలి రోజైన శనివారం అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించడంతో వేడుకలకు శుభారంభం లభించింది. ఉత్సవాల సందర్భంగా ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చారు. శనివారం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉండగా, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం కల్పించారు. భక్తులకు మజ్జిగ, మంచినీరు వంటి సేవలు అందుబాటులో ఉంచారు.

**సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం**

కళ్యాణోత్సవాల నేపథ్యంలో ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. పుష్పాల అలంకరణలు ఆలయానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చాయి. లొల్ల వంతెన నుండి ఆలయం వరకు ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల వరుసలు, స్వాగత ద్వారాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వివిధ దేవతామూర్తుల విద్యుత్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**భక్తులకు విస్తృత సౌకర్యాలు**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నారు. భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

**ఏడు రోజుల ఉత్సవాల విశేషాలు**

ఉత్సవాల భాగంగా ఆదివారం ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించనుండగా, మధ్యాహ్నం 3 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం జరగనుంది. తదుపరి రోజుల్లో పొన్నవాహనం, మహదాశీర్వచనం, సదస్యం, తెప్పోత్సవం, మహా పూర్ణాహుతి, చక్రస్నానం, పుష్పోత్సవం వంటి విశిష్ట కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడతాయి.

**చారిత్రక ప్రాధాన్యత గల రథోత్సవం**



ఈ ప్రాంత రథోత్సవానికి ప్రత్యేక చారిత్రక ప్రాముఖ్యత ఉంది. 1931లో రథోత్సవ సమయంలో రథంపై ఉంచిన గాంధీజీ చిత్రపటం, త్రివర్ణ పతాకాన్ని బ్రిటిష్ పాలకులు తొలగించడంతో దేశభక్తులు ప్రతిఘటించి ప్రాణాలు కోల్పోయిన ఘటన ఈ ఉత్సవానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం రథోత్సవంలో ఆ అమరవీరులకు నివాళులు అర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. వారి స్మారకార్థం నిర్మించిన స్థూపాన్ని ప్రస్తుతం ప్రత్యేకంగా అభివృద్ధి చేసి సెల్ఫీ పాయింట్‌గా రూపొందించారు.


**ప్రత్యేక అతిథుల రాక**

ఉత్సవాల్లో భాగంగా ప్రముఖులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రత్యేక దినాల్లో పాల్గొననున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఆలయ అధికారులు, పాలకవర్గం చేపట్టారు. మొత్తంగా, వాడపల్లి వెంకన్న దివ్య కళ్యాణ మహోత్సవాలు భక్తి, వైభవం, చారిత్రక ప్రాధాన్యత కలగలిపిన ఆధ్యాత్మిక వేడుకగా ప్రారంభమై భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ప్రతి భక్తుడికి సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు.

## అమలాపురంలో వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

అమలాపురం కోనసీమ పెళ్లిళ్ల వెంకన్నగా పేరుగాంచిన అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా అరసకులు కళ్యానకర్తలు మధ్య సాగింది. ఈ వేడుక శనివారం ఉదయం 9.48 గంటలకు వైభవంగా నిర్వహించారు. కోనసీమ వ్యాప్తంగా తరలివచ్చిన భక్తులు స్వామి వారి కల్యాణాన్ని ఆద్యంతం తిలకించి తరించారు. ఆలయ ప్రాంగణం ఉదయం నుంచే గోవింద నామస్మరణతో మార్మోగింది. దేవస్థానం ఏర్పాట్లు చేసిన ఎల్‌ఈడి తెరలపై కల్యాణ తంతును తిలకించారు. ఆలయ సిద్ధాంతి సుదర్శన మురళికృష్ణచార్యుల పర్యవేక్షణలో, అర్చక బృందం శాస్త్రోక్తంగా ఈ



వివాహ వేడుకను నిర్వహించారు. గొల్లగూడెంకు చెందిన ఓమ్ వెంకటేశ్వర జనరల్ మర్చంట్స్ అధినేతలు రేపాక సత్యనారాయణమూర్తి, నాగ పెద్దింట్లమ్మ దంపతులు ప్రధాన కళ్యాణ కర్తలుగా వ్యవహరించి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణోత్సవానికి ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేక పల్లకీలో ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చారు. మంగళ వాయిద్యాల హోరు, భక్తుల 'గోవింద' నామస్మరణలతో అమలాపురం పట్టణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఈ మహోత్సవానికి దాతలు పెద్ద ఎత్తున సహకారం అందించారు. నల్లావీధికి చెందిన దివంగత నల్లా బాబ్జి - అమ్మాజి దంపతులు, రావులపాలెం మన్యం మెడికల్ ఌ జనరల్ స్టోర్స్ ప్రొప్రైటర్ మన్యం ప్రదీప్‌తో పాటు మరొక భక్తుడు స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. భక్తులకు స్వీటు ప్రసాదాన్ని తిక్కిరెడ్డి కృష్ణారావు, సన్స్ వారు అందజేయగా, త్రాగునీటి సౌకర్యాన్ని స్వర్ణ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ , సూర్య కన్స్ట్రక్షన్స్ వారు కల్పించారు. రాజరాజేశ్వరి కళ్యాణ మండపం వద్ద భారీ ఎత్తున అన్నప్రసాదం వితరణ జరిగింది ఈ కార్యక్రమానికి బండిగుప్పాపు పాండురంగా రావు పూర్తిస్థాయిలో బియ్యాన్ని అందించగా, గణపతి కూరగాయల వర్తక సంఘంవారు కూరగాయలను సమర్పించారు. సూర్యకుమారి ఏజెన్సీస్ వారు పాలు పెరుగు, తాడికోనకు చెందిన సాధనాల గోవిందరాజు - సత్యనాగమణి దంపతుల సహకారంతో పాటు, బావిశెట్టి నాగబాబు 6000 భోజనం ప్లేట్లను సమకూర్చారు. వేలాది మంది భక్తులు ఈ దివ్య కళ్యాణాన్ని వీక్షించి, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఏప్రిల్ 3 వరకు సాగే ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## ప్రజల పక్షాన ప్రజా భూమి నిలవాలి జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ

**ప్రజాభూమి ప్రతినిధి-కృష్ణాజిల్లా మచిలీపట్నం**

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలోనూ, అధికారులను, నాయకులను చైతన్యపరచడంలోనూ ప్రజా భూమి దినపత్రిక ముందుండాలని కృష్ణా జిల్లా మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు డిసిఎంఎస్ ( డీసీఎంఎస్) చైర్మన్ బండి రామకృష్ణ ఆకాంక్షించారు. శనివారం మచిలీపట్నంలో ప్రజాప్రతినిధి అనంత సురేష్, బండి రామకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రజా భూమి దినపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పత్రిక



ప్రతినిధితో రామకృష్ణ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సమస్యలపై పోరాటం సామాన్యుల సమస్యలను పరిష్కరించే దిశగా పత్రికలు దిక్సూచిలా ఉండాలని, ఆ దిశగా




ప్రజా భూమి తన పోరాట పటిమను చాటాలని బండి రామకృష్ణ పిలుపునిచ్చారు. చైతన్యం తీసుకురావాలి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, అటు అధికారులు, ఇటు రాజకీయ నాయకులు ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసేలా పత్రికా రంగం చైతన్యపరచాలని ఆయన కోరారు. ప్రజా సమస్యలే ఎజెండాగా పత్రిక ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం, ప్రముఖ జనసేన నాయకులు కొట్టే వెంకటరావు కి కూడా అనంత సురేష్ ప్రజా భూమి పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొట్టే వెంకట్రావు మాట్లాడుతూ.. పత్రికలు ఎప్పుడూ ప్రజలకు ఉపయోగపడే విధంగా, నిష్పక్షపాతంగా ఉండాలని, ప్రజా భూమి పత్రిక ఆ దిశగా రాణించాలని కోరారు.

## బిజెపి ప్రశిక్షణ మహా అభియాన్ తరగతులు



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్ళపూడి మండల బిజెపి కార్యవర్గం ఆధ్వ ర్యంలో పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ పేరుతో రెండు రోజుల పాటు కార్యకర్తలకు శిక్షణా తరగతు లను శనివారం, ఆదివారం రెండు రోజులు పాటు రావిపాటి కళ్యాణ మండపంలో ప్రారంబించామని మండల బిజెపి అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ తెలిపారు. మొదటి రోజు బిజెపి షోషల్ మీడియా ఇంచార్జ్ కృష్ణ మోహన కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అదక్షురాలు అనసూయమ్మ , బిజేపీ మండల కార్యవర్గ, కార్యకర్తలు పాల్గొన్నారు.


## చింతలపూడి ఎత్తిపోతల పథకం భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి మండలం తుపాకులగూడెం గ్రామానికి చెందిన మన్యాల సర్వారాయుడు, చైనా గంగరాజుల పంట భూములు చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ పరిధిలోకి వచ్చినా, అప్పటి నుండి, వీరికి నష్ట పరిహారం అందలేదు. గత ప్రభుత్వం లో కూడా ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఈ విషయాన్ని రాగోలపల్లి సొసైటీ చైర్మన్ అనపర్తి ప్రసాద్ ద్వారా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకురావడంతో, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకున్నారు. ఫలితంగా మన్యాల సర్వారాయుడుకు రూ.35 లక్షలు, మన్యాల చినగంగరాజుకు రూ.36 లక్షల పరిహారం అందింది. ఈ నష్ట పరిహారం అందుకున్న సందర్భం గా కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు మద్దిపట్ల శివరామ కృష్ణ, కంఠమణి రామకృష్ణ, అనపర్తి ప్రసాద్, పొట్రూ మురళి, సుంకర సత్తిబాబు, జొన్నా బాలకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర--ఆరోగ్య కేంద్రం కార్యక్రమం నిర్వహణ




**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాలలో శనివారం డాక్టర్ జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర--ఆరోగ్య కేంద్రం (స్వర్ణాంధ్ర)" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, రోగులకు శుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ తెలిపారు. పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరమవుతాయని, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇది అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, పేషెంట్లు, ఆశా వర్కర్లు పాల్గొని స్వచ్ఛతపై అవగాహన పెంపొందించారు. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి "పరిశుభ్రతను కాపాడుతాం, ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాం" అనే ప్రతిజ్ఞ చేశారు.

## ఆర్డీఓ భాగ్యవతిని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యావేత్త లయన్ జి.వి. రావు.

**ప్రజా భూమి ప్రతినిధి - రామచంద్రపురం**



రామచంద్రపురం రెవిన్యూ డివిజన్ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డిఓ పి.భాగ్యవతిని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయిన్ జి. వి.రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు, రావు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేసారు. తమ విద్యాసంస్థలలో అధిక శాతం బాలికలు,యువతులు విద్యను అభ్యసిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా రావు ఆర్డీవోకి వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో స్పందిస్తూ..గ్రామీణ ప్రాంతాలలో విద్యా వ్యాప్తికి,ప్రత్యేకించి బాలిక విద్యను ప్రోత్సహిస్తున్న జి.వి.రావు అభినందనీయులని పేర్కొన్నారు.

## విధులకు గైహాజరైతే షోకాజ్ నోటీసులు : కలెక్టర్ షణ్మోహన్ ఆదేశం

**ప్రజా భూమి ప్రతినిధి -కాజులూరు.**



కాజులూరు మండలంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సుడిగాలి పర్యటనలో విధుల్లో లేని వారికి సోకాస్ నోటీసు ఇవ్వాలంటూ ఎంపీడీవో జే రాంబాబుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో మండల కేంద్రమైన కాజులూరులో సచివాలయం పరిధిలో పనిచేస్తున్న మహిళా పోలీస్ సంతకం హాజరు పట్టిలో లేకపోవడంతో కలెక్టర్ గమనించి విధులకు గైర్హాజరు అయిన వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఎంపీడీవో రాంబాబుకి ఆదేశాలు జారీ చేశారు. అయితే దీంతో విషయం తెలుసుకున్న ఎంపీడీవో రాంబాబు వెంటనే మహిళా పోలుసు లీవ్ లో ఉన్నట్లుగా కలెక్టర్ షణ్మోహన్ దృష్టికి తీసుకువెళ్లారు. అయితే అటెన్స్ రిజిస్టర్లో మహిళా పోలీసు లీవ్ లో ఉన్నట్లు మెన్షన్ చేయకపోవడంతో సమస్య తలెత్తింది. అయితే వాస్తవానికి ఇక్కడ మహిళా పోలీస్ కి లీవు మంజూరు చేసింది తానేనని ఎంపీడీవో జె.రాంబాబు పేర్కొన్నారు.


## పర్యావరణాన్ని కాపాడుకుందాం- ప్లాస్టిక్‌ను నివారిద్దాం




ప్రజాభూమి ప్రతినిధి-శ్రీకాకుళం

జిల్లాలోని ఆమదాలవలస పట్టణంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఎంవి ఆర్ (గ్రూప్స్,చిన్న తరహా పరిశ్రమ ల కు అనుసంధానం గా ఉన్న అరుణోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు మణిరాజ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. రవి ని కలిసి, ప్లాస్టిక్ సంచుల వల్ల పర్యావరణానికి కలుగుతున్న తీవ్ర హానిపై వివరించి, వాటిని పూర్తిగా నిషేధించాలనీ విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం మనం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉన్నామని, దేవుడు సృష్టించిన ప్రకృతిని మనం స్వార్థపూరితంగా నాశనం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల మూగజీవులు, చెట్లు, పర్యావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింటోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ డి. రవి స్పందిస్తూ, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ప్లాస్టిక్‌కు బదులుగా గుడ్డ సంచులను ప్రోత్సహించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు మరియు వ్యాపారస్తులకు అవగాహన కల్పించడం అత్యవసరమని చెప్పారు.ప్రభుత్వం ఇప్పటికే ప్లాస్టిక్ నిషేధంపై కఠిన నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ, ప్రత్యామ్నాయాల కొరత వల్ల వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అందుకే ప్రజలలో అవగాహన పెంచి, గుడ్డ సంచుల వినియోగాన్ని పెంపొందించాలని సూచించారు. మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధానికి సంపూర్ణ సహకారం అందిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా శాంట్రో ఇన్స్పెక్టర్ బాలకృష్ణ కి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు అప్పలరాజు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## శీలా నగర్‌లో దివ్య దర్శనం సూర్యకిరణాలతో స్వామివారి మహిమ వెలుగొందిన అపూర్వ క్షణం





ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం

నగరంలోని అక్కిరెడ్డిపాలెం - శీలా నగర్ ప్రాంగణంలో ఉన్న గాదీ శ్రీ తిరుమల బాలాజీ దివ్య క్షేత్రం లో భక్తి పరవశం నిండిన దృశ్యాలు శనివారం దర్శనమిచ్చాయి. ఉదయం వేళ స్వామివారిపై నేరుగా పడిన సూర్యకిరణాలు ఆలయాన్ని ఆధ్యాత్మిక కాంతితో నింపాయి.భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ క్షేత్రంలో, స్వామివారిని అలంకరించిన పుష్పాలంకరణలు, దీపాల కాంతి మధ్య సూర్యరశ్మి తాకడంతో దివ్య దర్శనం మరింత మహిమాన్వితంగా మారింది. ఈ అపూర్వ దృశ్యం చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు, మధ్యాహ్నం అన్న సమారాధనతో కొనసాగి, సాయంత్రం విశేష పూజలతో భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి గీతాలతో మారుమోగింది.ఈ క్షేత్రంలో జరుగుతున్న కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించడమే కాకుండా, సమాజంలో ఐక్యతను కూడా పెంపొందిస్తున్నాయి. సూర్యకిరణాల తాకిడితో స్వామివారి దివ్య రూపం దర్శనమివ్వడం భక్తుల్లో అపారమైన భక్తి భావాన్ని నింపింది.

# పసికందు కడుపులోకి సేఫ్టీ పిన్

**-11 రోజుల తర్వాత సురక్షితం**



ప్రజాభూమి ప్రతినిధి-హిందూపురం టౌన్

మూడునెలల పసికందు పొరపాటున సేఫ్టీ పిన్ మింగిన ఘటన చోటు చేసుకుంది. హిందూపురం వైద్య నిపుణుల పర్యవేక్షణలో 11 రోజుల పాటు జాగ్రత్తగా గమనించడంతో చివరికి చిన్నారి మలం ద్వారా సేఫ్టీ పిన్ బయటపడగా తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలోని వైద్య విధాన పరిషత్ జిల్లా ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కేశవులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 18న మూడునెలల బిడ్డ సేఫ్టీ పిన్ మింగేసిందని తల్లిదండ్రులు ఎక్స్‌రే ఫోటోతో కలిసి తమ వద్దకు తీసుకొచ్చారు. వారి మూడు సంవత్సరాల పాప చేతిలో ఉన్న సేఫ్టీ పిన్‌తో చిన్నారి పక్కన ఆడుకుంటుండగా, అనుకోకుండా అది చిన్నారి నోట్లో పడింది. గమనించేలోపే బిడ్డ మింగేసింది. ఎక్స్‌రే పరిశీలించిన వైద్యులు, సేఫ్టీ పిన్ క్లోజ్‌లో ఉండటంతో పెద్ద ప్రమాదం లేదని, ఆందోళన చెందవద్దని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. తల్లిపాలు ఇస్తూ సాధారణంగా ఉండాలని, 7-10 రోజుల్లో మలంతో బయటకు వచ్చే అవకాశముందని సూచించారు. ఎలాంటి మందులు స్వయంగా వాడవద్దని హెచ్చరించారు. వైద్యుల పర్యవేక్షణలో చిన్నారి ఆరోగ్యాన్ని రోజూ గమనించారు. సాధారణంగా మానవ జీర్ణాశయం పొడవు 7-9 మీటర్లు ఉండగా, శిశువులలో అది సుమారు 4 మీటర్ల వరకు ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పిన్ బయటకు రావడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు. చివరకు 11వ రోజు శనివారం చిన్నారి మలం ద్వారా సేఫ్టీ పిన్ బయటపడింది. జీర్ణాశయంలో సుమారు 4 మీటర్ల ప్రయాణం పూర్తి చేసి సురక్షితంగా బయటకు రావడం వైద్యులకు ఆసక్తికరంగా అనిపించింది. ఈ సందర్భంగా డా. కేశవులు మాట్లాడుతూ, పసికందుల దగ్గర పెద్ద పిల్లలు ఆడుకునేటప్పుడు, తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. 11 రోజుల విరామం తర్వాత సేఫ్టీ పిన్ బయటకు రావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బెట్టింగ్ మాఫియాను నియంత్రించండి.

**భారతీయ జనతా పార్టీ శిశీగనమల నియోజకవర్గం ఎక్స్ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి.**



ప్రజాభూమి ప్రతినిధి-పుట్లూరు.

పుట్లూరు మండల కేంద్రంలో భారతీయ జనతా కో కన్వీనర్ కుంద శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నియోజక వర్గంలో కానీ,మన జిల్లాలో కానీ, మన రాష్ట్రములో కానీ,మన దేశములో కానీ ఈ బెట్టింగ్ మాఫీయా ఎక్కువగా ఉందనీ ఈ బెట్టింగ్ యాప్ వల్ల ప్రజల ఆర్థిక,మానసిక, సామాజిక జీవితాలపై ప్రభావితం చూపిస్తాయనీ కావున ప్రతి జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు ముగ్గురు సమన్వయం చేసుకొని ఈ బెట్టింగ్ మాఫీయాను నియత్రించాలని శనివారం నుండి ఐపీఎల్ మ్యాచలు ప్రారంభం అవుతున్నాయి కనుక , ఈ బెట్టింగ్ ఆడే యువతను, వారు వాడుతున్న ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా వారిని కనిపెట్టి వారికి తగిన చర్యలు తీసుకోవాలని, ఈ బెట్టింగ్ యాప్ లను రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ అనుమతితో ఎస్పీ నేతృత్వంలో ఏజెంట్లు, డిజిటల్ వాలెట్ ఆపరేటర్ల పై దాడులు నిర్వహించాలని జిల్లా స్థాయిలో శాశ్వతంగా సెల్ ఏర్పాటు చేయాలి.

బెట్టింగ్ యాప్ కేవలం వ్యక్తిగత నష్టం మాత్రమే కాదు, సైబర్ నేరాలు, మనీ లాండరింగ్, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి వాటికి కూడా ఫండింగ్ చేస్తున్నాయి.కావున ఈ విషయంపై భారత దేశములో ఉన్న ప్రతి జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు సమన్వయంగా పోరాడాలని భారతీయ జనతా పార్టీ నాయకులుగా విన్నవించడం జరిగినది .ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు మధుసూదన్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,ఉత్తమ రెడ్డి,అది రెడ్డి,హరి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగిరెడ్డి మృతి కార్మికులకు తీరని లోటు

**-కార్మిక సంఘాల నాయకులు**



ప్రజాభూమి ప్రతినిధి-హిందూపురం టౌన్

ప్రముఖ సామాజిక సేవకులు గంగిరెడ్డి మృతి కార్మిక లోకానికి తీరని లోటని వక్తలు విచారం వ్యక్తం చేశారు. శనివారం తూమకుంట పారిశ్రామిక వాడలో చైతన్య గంగిరెడ్డి సంస్మరణ సభను తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్మిక నాయకులు గంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓపిడిఆర్ శ్రీనివాసులు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, చైతన్య గంగిరెడ్డి చాలా చురుకుగా ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. రైతుల తరఫున జలసాధన సమితి ఆధ్వర్యంలో హంద్రీనీవా ద్వారా అన్ని చెరువులు నింపాలని, సాగు, తాగు నీరు అందించాలని పోరాడిన నాయకులలో ప్రముఖులుగా చెప్పారు. కార్మికులకు మద్దతుగా కూడా ప్రభుత్వ అధికారులను ప్రశ్నించే వారని, సమస్యల పరిష్కారానికి ముందుండేవారని ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్, జన విజ్ఞాన వేదిక రాజశేఖర్ రెడ్డి, సిపిఐ వినోద్ కుమార్, ఏఐటియుసి నాయకులు సిద్ధగిరి సురేష్, కార్మిక నాయకులు తిప్పేస్వామి, దేవరాజు, బాబు, ఆనంద్, మారుతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం.. మన ఊరి బడిని కాపాడుకుందాం

**- యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెరుకూరు శ్రీనివాసులు**

ప్రజాభూమి ప్రతినిధి-వేంపల్లె

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం.. మన ఊరి బడిని కాపాడుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెరుకూరు శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక చింతలమడుగుపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సంబంధిత కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. దీనికి అణుగుణంగా యూటిఎఫ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, తల్లికి వందనం తదితర పథకాలను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం కింద నాణ్యమైన భోజన సౌకర్యం కల్పించినట్లు వివరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, విద్యా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నేతలు సుదర్శన్, ఫజ్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద మృతి.. శవాన్ని వెలికితీసి రీ పోస్ట్‌మార్టం



ప్రజాభూమి ప్రతినిధి-ముదిగుబ్బ

ముదిగుబ్బ మండలం అడవి బ్రాహ్మణపల్లి తాండాకు చెందిన మెగావత్ దశరథ్ నాయక్ (50) అనుమానాస్పద మృతి కేసులో అధికారులు శనివారం రీ పోస్ట్‌మార్టం నిర్వహించారు. 2025 ఆగస్టు 25న దశరథ్ నాయక్ మృతి చెందగా, కుటుంబ సభ్యులు అనారోగ్యంతో చనిపోయినట్లు భావించి అంత్యక్రియలు నిర్వహించారు.అయితే ఆయన రెండో భార్య లక్ష్మీదేవిబాయి భర్త మరణంపై అనుమానం వ్యక్తం చేస్తూ మార్చి 27న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ముదిగుబ్బ సీఐ జి.శివరాముడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో శనివారం తహశీల్దార్ ఉమా మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శవాన్ని వెలికితీసి పంచనామా నిర్వహించారు. అనంతరం కదిరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు డా. అన్వేష్ అక్కడికక్కడే రీ పోస్ట్‌మార్టం నిర్వహించారు.మరణానికి గల కారణాలు పోస్ట్‌మార్టం నివేదిక అనంతరం వెలుగులోకి రానున్నట్లు ముదిగుబ్బ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ శివరాముడు తెలిపారు.

## మాజీ మంత్రి సాకే శైలజనాథ్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు.



ప్రజాభూమి ప్రతినిధి-పుట్లూరు.

శింగణమల నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్ పుట్టిన రోజు సందర్భంగా వైయస్సార్ సీపీ మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయము నందు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సాకే శైలజనాథ్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం పుట్లూరు మండల కేంద్రం నుండి నాయకులు కార్యకర్తలతో కలిసి అనంతపురంలోని తన నివాసం కి చేరుకొని సైల్జానాథకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడుగుపల్లి నాగేశ్వర్ రెడ్డి భీమేశ్వర్ రెడ్డి, సురేష్ రెడ్డి, చదువుల రామాంజనేయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సానుకూల రీతిలో పరిష్కరించండి

- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులకు ఛైరపర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆదేశాలు
- గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి, ఏజెన్సీలో వైద్య సేవల విస్తరణకు చర్యలు తీసుకోవాలని సూచన
- తాగునీరు, రోడ్లు, విద్యుత్, వైద్య పరమైన సేవలను త్వరగా అందించాలని విన్నవించిన సభ్యులు
- హాజరైన ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, గవర, కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్లు, మూడు జిల్లాల కలెక్టర్లు

ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్టణం

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, నిర్ణీత సమయంలో నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపించి ప్రజలకు భరోసా కల్పించాలని జిల్లా పరిషత్ ఛైరపర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. అన్నివర్గాల వారికి ప్రభుత్వ సేవలను పారదర్శక రీతిలో అందేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో మౌలిక వసతులను మరింత విస్తరించాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. శనివారం విశాఖపట్టణం జడ్పీ మీటింగు హాలులో ఆమె అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, విశాఖపట్టణం, అల్లూరి, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, దినేష్ కుమార్, విజయ కృష్ణన్ హాజరయ్యారు. సమావేశంలో భాగంగా జడ్పీ సీఈవో నారాయణ మూర్తి అజెండా అంశాలను వివరించారు. గతంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను సభ ముందు ఉంచారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ వివిధ ప్రజా సమస్యలపై మాట్లాడారు. వేసవి రీత్యా ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేయాలని, వైద్య సేవలను మరింత విస్తరించాలని, వైద్యులను, సిబ్బందిని తగినంత మందిని అందుబాటులో ఉంచాలని, విద్యుత్ కోత సమస్యలు లేకుండా చూడాలని విన్నవించారు. వీటిపై ఆయా విభాగాల అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఛైర్పర్సన్ సుభద్ర పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఏజెన్సీ ప్రాంత జడ్పీటీసీలు, ఎంపీపీలు చేసిన విజ్ఞప్తి మేరకు కేజీహెచ్ లో మాదిరిగానే నర్సీపట్టణంలో కూడా ఎస్టీ సెల్ పెట్టాలని, సరిపడా అంబులెన్సులను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. పాడేరు నుంచి రిఫరెన్స్ కేసులను కేజీహెచ్ కు తీసుకొచ్చేందుకు అంబులెన్సుల ఏర్పాటు విషయంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మృత దేహాల తరలింపునకు సంబంధించి తగినన్ని మహా ప్రస్థానం వాహనాలను సమకూర్చాలని, గిరిజన ప్రాంత వాసులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలని ఆమె ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఇంకా విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలు ఉంటే గుర్తించి నివేదించాలని, తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న పైప్ లైన్ల పనుల కారణంగా తవ్వేసిన రోడ్లను త్వరితగతిన వేయాలని ఆదేశించారు. రోడ్లకు మధ్యలో ఉండే విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చాలన్నారు. రోలుగుంట, అనంతగిరి, మాడుగుల, జీకే వీధి మండలాల పరిధిలోని విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయి పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత విభాగ అధికారులను ఆదేశించారు. పద్మనాభం మండలంలో డ్రెయిన్ నిర్మాణం, సబ్ స్టేషన్ ఏర్పాటు విషయంలో అధికారులు చొరవ తీసుకొని పరిష్కరించాలన్నారు. గుల్లేపల్లి వద్ద కల్వర్ట్ నిర్మాణం చేపట్టి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. కింతలి-జాలంపల్లి రోడ్ల పరిస్థితిని అధ్యయనం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో రోడ్లలో ఏర్పడిన గుంతలను పూడ్చాలన్నారు. ఉపాధి హామీ పథకం అమల్లో పారదర్శకత పాటించాలని, సోషల్ ఆడిట్ ప్రక్రియలను పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు. సభ్యులు లేవనెత్తిన అంశాలను సీరియస్ గా తీసుకొని వీలైనంత త్వరగా నాణ్యమైన రీతిలో పరిష్కార చర్యలు తీసుకోవాలని ఛైర్పర్సన్ అధికారులను ఆదేశించారు.





**మహా ప్రస్థానం సేవలను విస్తరిస్తాం... : విశాఖపట్టణం జిల్లా కలెక్టర్**

గిరిజన ప్రాంత సభ్యుల విజ్ఞప్తి మేరకు మహా ప్రస్థానం సేవలను విస్తరిస్తామని విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హామీ ఇచ్చారు. కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన వారిని తరలించే విషయంలో సమస్యలు వస్తున్నాయని సభ్యులు విజ్ఞప్తి చేయగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. రిఫరల్ కేసులను త్వరితగతిన యాక్సెప్ట్ చేసి వేగవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. విశాఖ డిపో నుంచి వేచలం, తిమిరాం ప్రాంతం వరకు బస్సులు కావాలని సభ్యులు విజ్ఞప్తి చేయగా ఫీజబిలిటీని బట్టి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పద్మనాభం మండల పరిధిలో సబ్ స్టేషన్ ఏర్పాటు, డ్రెయిన్ నిర్మాణం విషయంలో తగిన సహకారం అందిస్తామని, వేగవంతమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**గిరిజనుల సౌకర్యార్థం 15 అంబులెన్సులను కొనుగోలు చేస్తున్నాం : అల్లూరి కలెక్టర్**

గిరిజన ప్రాంత ప్రజల సౌకర్యార్థం కేంద్ర సంస్థ నిధులతో కొత్తగా 15 అంబులెన్స్ లను కొనుగోలు చేసేందుకు ప్రతిపాదించామని, వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేశ్ కుమార్ పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అంబులెన్సుల కొరత ఉందని, చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రాంత సభ్యులు ప్రస్తావించగా కలెక్టర్ స్పందించారు. కేంద్ర సంస్థ నుంచి సుమారు కోటిన్నర వరకు ఆర్థిక సాయం అందుతుందని వాటితో కొత్తవి కొనటంతో పాటు, పాత వాటికి మరమ్మతులు చేయిద్దామని పేర్కొన్నారు. పాడేరు నుంచి కేజీహెచ్ కు రిఫరల్ కేసుల తరలింపు, మృతదేహాల తరలింపులో ఉన్న సమస్యలను అధిగమిస్తామన్నారు.

**గిరిజనుల నుంచి విద్యుత్ బిల్లుల వసూళ్లు ఆపాలి : ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి**

గిరిజనులకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఉన్నప్పటికీ బిల్లులు ఇవ్వటం సరికాదని, ఆ ప్రక్రియను సరిదిద్దాలని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. రోలుగుంట మడలం అర్ల పంచాయతీ పరిధిలోని కొత్తలోసింగి, లోసింగి, పెదగరువు, పీత్రిగెడ్డ, నీళ్లబంద గ్రామాల్లో గిరిజనులకు విద్యుత్ బిల్లులు ఇచ్చారంటూ ఆమె ప్రస్తావించారు. పునఃపరిశీలన చేసి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కోరారు.ఏకొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్ మాట్లాడుతూ బాలికా సంరక్షణ పథకం కింద రావాల్సిన రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని, లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర మాట్లాడుతూ అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో సేవలను మరింత విస్తరించాలని, ఆదివారం కూడా వైద్యులను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. మూడు జిల్లాల అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.